
ఆంధ్ర సచిత్ర వార పత్రిక
3-6-83
150 పైసలు



క్రొత్త ఎక్కువ శక్తివంతమైన సూపర్ 777 డిటర్జెంట్ బార్

నాణ్యతను గురించిన పొగడ్తలు కేవలం పొగడ్తలే కావనీ, నిజమని నిరూపించే హామీ కూడా ఇస్తుంది.

ఇప్పుడు క్రొత్త సూపర్ 777 డిటర్జెంట్ బార్‌తో నాకు లభిస్తుంది అన్నిటికంటే ఎక్కువ తెలుపు. దీని డిటర్జెంట్ ఫార్ములా మునుపు కంటే ఎక్కువ మేలైనది. అందుకే ఇది మునుపు కంటే ఎక్కువ నురుగ ఇస్తుంది, ఎక్కువ బట్టలు ఉతుకుతుంది, ఎక్కువ మన్నిక వస్తుంది. అంచేతే ఇది ఇతర అన్ని డిటర్జెంట్ బారులు మరియు సబ్బుల కంటే ఉత్తమమైనది!

వాడి చూడండి...మీరూ విస్తుపోయి చూస్తారు, మరి-మరి దీన్నే కొంటారు.

Shilpi DM 2/83 Tel.

దేశ విఖ్యాతిగాంచిన విమల్ చీరల్లో సరిక్రొత్త శ్రేణికై
విచ్చేయండి నేడే మంగళ్ దీప్‌కి.



VIMAL®
A RELIANCE PRODUCT

మంగళ్‌దీప్

కోఠి, హైదరాబాద్, ఫోన్ : 45786

ఆంధ్రప్రదేశ్‌లో అన్నిటికన్నా పెద్దదైన విమల్ షోరూం

® is the registered trademark of Reliance Textile Industries Ltd.

Mudra/RTI/1066 TEL



BC 5641



న్యూఢిల్లీ లేఖ

న్యూఢిల్లీ లేఖ అద్భుతంగా ఉంది. డా. జయదుబాషిగారికి నా అభినందనలు తెలియ జేయండి.

కె. చంద్రమౌళి (చక్కరాళ్ళ)

* * *

13–5–83లో డా. జయదుబాషిగారు రచించిన 'న్యూఢిల్లీ లేఖ'లో 'ఎప్పుడూ వీరులు..' అనే శీర్షిక చాలా బావుంది. వీరన్నట్లు గుండె మీద చెయ్యేసుకుని 'ఎప్పుడూ వీరులు వీరుకారు అనగలమా? ఏమో...?'

యల్. శంకర్ (చెర్లభూత్కూర్)

సీరియల్స్

"జీవన్మృతులు" "అందానికి అవతలి వైపు" సీరియల్స్ ఎంతో థ్రిల్‌ను కల్గిస్తున్నాయి.

జె. దుర్గారావు (విజయవాడ)

కనువిప్పు

"అధికారదర్పం" పాత్రల పోషణ బాగుంది. ముగింపును ముగింపు అనటంకంటే కనువిప్పు అంటే బాగుంటుందేమో.

చెట్లపల్లి జ్ఞానేశ్వర్ (సిద్దిపేట)

కథలు

6–5–83 నాడు నటి అమితారాయ్ ముఖచిత్రంతో వెలువడిన మా(మీ) ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని కథలన్నీ ఇంట్రస్టింగ్‌గా ఉన్నాయి.

ముఖ్యంగా "మారుజాతి మొక్క, సృష్టి కర్త" చాలా చక్కని రచనలు.

కూర్మాచలం సురేందర్ (శక్కర్‌నగర్)

* * *

13–5–1983 వార పత్రికలో మీరు ప్రచురించిన మూడు కథలు బాగున్నాయి. ఆఫీసరు మెప్పుకోసం దిగజారిపోయే 'రాజు' వంటి ఉద్యోగులకు 'అధికారదర్పం' కథలో సాగర్ మాటలు చురకల్లాంటివి. తప్పు చెయ్యకుండానే దొరికిన శ్యామలారావు, తప్పు చేసినా దొరకని భార్గవ వీరి భావాలు ఒకే పరిస్థితిలో ఏవిధంగా ఉంటాయో 'మచ్చ'కథలో చెప్పబడింది. 'బామ్మ గారి అమెరికా ప్రయాణం' కథ సరదాగా ఉంది.

శ్రీమతి పరాగిత్ (రాయచోటి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 3–6–'83
రుధిరోద్గారి నామ సం. వైశాఖ బ. సప్తమి
సంపుటము 75 సంచిక 40
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు.	1-50
ఆరు మాసాల చందా	రు.	42-90
పోస్టులో ఏడాది చందా	రు.	85-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం· విజయవాడ-520 003·

విషయానుక్రమణిక

ముఖచిత్రం :


నటి – నర్తకి సిల్క్‌స్మిత
(ఫొటో : పి. రవిచందర్)

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

లోకంపోకడ ✱ డామెన్



అధికోత్పత్తికి ప్రోత్సాహం అవసరమా ?!

"నేను 16సం॥ క్రిందట మిమ్మల్ని కలసినపుడు ఇవే ప్రశ్నలు వేసాను. మీరు ఇవే జవాబులు ఇచ్చారు" అని పారిస్ దినపత్రిక 'లెమాండె' విలేఖరి ఇటీవల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలసినపుడు ఆమెతో అన్నాడు.

పాకిస్తాన్‌లోని పేదరికం, ఆహారం, కేంద్ర రాష్ట్రాల సంబంధాలని గురించి 1967లో ఆ విలేఖరి ఆమెని అడిగారు. పాకిస్తాన్‌తో అప్పుడు మన సంబంధాలు ఎంత జటిలంగా ఉన్నాయో ఇప్పుడూ అలాగే ఉన్నాయి. జనరల్ జియా లోలోపల ద్వేషంతోఉన్నా పైకిమాత్రం తనేదో చాలా మంచివాడయినట్లు కుర్రచేష్టలతో ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నాడు. అక్కడ జనం 1967 కన్న ఇంకా ఎక్కువ పేదరికంలో మ్రగ్గుతున్నారు. మనం ఆహారం అప్పుడూ దిగుమతి చేసుకున్నాం,ఇప్పుడూ చేసుకుంటున్నాం. శ్రీమతి ఇందిరాగాంధీకి తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలతోఉన్న సంబంధాలు పాకిస్తాన్‌తో మనకిఉన్న సంబంధాలకన్నా అధ్వాన్నంగా ఉన్నాయి. మనకు సమస్యలయితే తలకుమించి ఉన్నాయి. కాని వాటిని పరిష్కరించుకొనాలనే శ్రద్ధ పాలక పక్షానికి ఎంతమాత్రం లేదని 'లెమాండే' దిన పత్రిక విలేఖరి అన్నాడు.

ఇతర సమస్యల విషయానికొస్తే అవి అసలు ఎందుకు, ఎలాపుట్టాయన్న కారణం తెలుసుకొని అక్కడ మార్పుతెస్తే తప్ప అవి పరిష్కారంకావు. ఆహార సమస్య — పేదరికం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. మనం ఎక్కువ ఉత్పత్తి చేయడంలేదు కనుక మనం పేదవాళ్లం. మనం పేదవాళ్లం కనుక ఎక్కువ ఉత్పత్తి చేయలేము. ఉత్పాదన లేక పోవడానికి, ఉత్పత్తి అభివృద్ధి చెందకపోవడానికి కారణం అత్యధిక సంఖ్యాకులైన వ్యవసాయ దారులు దేశంలో భూమిని చిన్న చిన్న ముక్కలుగా చేసి సాగు చేయడమే. దేశంలో మనిషికి భూమికి మధ్యగల సంబంధంలో మార్పు తెచ్చే ఒక సూత్రానికి ఇంకా మనం రాలేకపోతున్నాం. చాలా పారిశ్రామిక దేశాలు ఈ పద్ధతిని అనుసరించాయి. ఉదాహరణకు జపాన్‌ని తీసుకోండి. జపాన్‌లో ఒక కార్మిక కుటుంబం రాబడికన్న రైతు కుటుంబం రాబడి ఎక్కువ. అక్కడ పరిశ్రమలు ఎంత అభివృద్ధి చెందినా బొగ్గు, ఇనుము మొదలయిన వన్నీ ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటు న్నారు. అయితే వాళ్లు బియ్యం, తదితర ఆహారధాన్యాలకుసంబంధించినంతవరకూ స్వయం సమృద్ధి సాధించారు.

ప్రతి పరిశ్రమా స్వయం సిద్ధంగా పని చేయాలి కాని ఎప్పుడూ ఎవరో ఒకరు వెనుక ఉండి నడిపించాలనే మనస్తత్వం ఉండకూడదు. భారతదేశంలో ఏపని జరగాలన్నా ఏవో తీగలు కదపాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. పని పెద్దదైతే ఇంకా కొన్ని తీగలు ఎక్కువ కదపాలి. వంద టెలిఫోన్లు ఉన్న ఒక వూళ్ళో ఎప్పుడూ ఓ పది పరికరాలు పాడైపోయిన స్థితిలో ఉంటాయి. అందువల్ల అక్కడ ఓ పది తీగలు కలపాల్సి ఉంటుంది. అంతవరకూ ఫర్వాలేదు. కానీ ఒక లక్ష కనెక్షన్లు ఉన్నప్పుడు 10 వేలు లేదా కనీసం 5 వేల తీగలని కలపాల్సివుంటుంది. అది దాదాపు అసంభవం అనే చెప్పాల్సివుంటుంది. ఇలా కాకుండా టెలిఫోన్‌లు సక్రమంగా పని చెయ్యాలంటే మొదట యంత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు సరైన స్థితిలో ఉండాలి. రెండవది నిర్వహణ లోపాలు లేకుండా వుండాలి. ఏ మేనేజ రయినా, ఉద్యోగి అయినా తన అధీనంలో ఉన్న పరికరాలు పనిచేసే స్థితిలో లేవని తెల్పడానికి సిగ్గుపడే స్థితిలో ఉండకూడదు. భారతదేశంలో తన అధీనంలోని టెలిఫోను సౌకర్యంలోని లోపాలని గురించి సిగ్గుపడే మేనేజరు ఒక్కడైనా ఉంటే చూపించండి. అప్పుడు నేను మీకు ఒక కథా నాయకుడిని చూపిస్తాను.

భారతదేశంలో దాదాపు ప్రతి వ్యక్తి తన ఉద్యోగం తను చేస్తున్నప్పటికీ తనేదో గొప్ప సేవ చేస్తున్నట్లనుకుంటాడు. ఎంతోమంది కార్మికులు తాము మేనేజ్‌మెంటుకి సేవచేస్తున్నా మనే భావంతో ఉంటారు. పని చేయాలని వాళ్ళని మీరు కోరినట్లయితే వారికి మీరు అదనంగా కొంత చెల్లించాలి. ఏ చెత్త ఉత్పత్తి చేసినప్పటికీ, చాల మంది పారిశ్రామికవేత్తలు, తాము ఉత్పత్తి చేయడం వల్ల దేశానికి సేవ చేస్తున్నామని అనుకుంటారు. కాని వాళ్ళని నాణ్యమైన వాటిని ఉత్పత్తి చేయమంటే ప్రభుత్వం వారికి ప్రోత్సాహక పథకం ఒకటి



డా. జయదుబాషి

చూపించాలి. ప్రోత్సాహక పథకం అన్నది అలవాటు అయిపోయింది. అన్ని చర్చల్లోనూ ఇది మీరు వింటున్నారు. పన్నులు ఎంతో ఎక్కువ, నిబంధనలు అనేకం, డబ్బు ఇబ్బంది, వేతనాలు చాల ఎక్కువ, అందుకని తమకు ప్రోత్సాహక పథకాలు చూపిస్తే తప్ప తామేమి చెయ్యలేమని ఎఫ్.ఐ.సి.సి.ఐ. వార్షిక సమావేశంలో పారిశ్రామికవేత్తలు ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీకి చెప్పారు. స్వరాజ్‌పాల్ లాంటి వారు ఎవరో ఒకరు వచ్చి తమ కంపెనీలని తీసుకుంటామని బెదిరించినపుడు అదే ప్రణబ్ ముఖర్జీ దగ్గరకు రక్షణ కల్పించమని వాళ్ళు పరిగెత్తారు ! అదే పారిశ్రామికవేత్తలు విదేశంలో ఉన్న స్వదేశీయులకి ప్రోత్సాహం ఇమ్మని ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. సంస్థల యాజమాన్యం కన్న ఉత్తమమైన ప్రోత్సాహం వేరే ఏముంటుంది ? భారతదేశంలోని పరిశ్రమలని ఒక ఊపు ఊపడానికి స్వరాజ్‌పాల్ లాంటి చెడ్డ వ్యక్తి తగడని మాత్రం చెప్పవచ్చు.

పని చెయ్యడానికి దేశంలో తనుకి ప్రోత్సాహం అవసరమని భావించినట్లయితే దేశం అభివృద్ధి చెందదు. డబ్బు, ఇతర సౌకర్యాలు మాత్రమే ప్రోత్సాహం అని అనుకున్నట్లయితే అది పని చెయ్యడానికి మనిషిని ప్రేరేపిస్తుంది — అయితే రాజకీయవేత్తలకి ఇలాంటి ప్రోత్సాహాలు ఎందుకు అవసరమో నాకు తెలియటంలేదు. కేవలం శ్రీమతి ఇందిరాగాంధీకి కావాల్సిన ప్రోత్సాహం ఏమంటే ప్రభుత్వంలో పార్టీ యంత్రాంగం ద్వారా ఉన్నత పదవికి ఆమె కొడుకుని తీసుకు రావడంకోసం ఆమె రాజకీయాల్లో కొనసాగడం అన్నమాట! పాలక పక్షంలోని ఇతర రాజకీయ వాదులకు కావాల్సింది సంపద, అధికారం, అవకాశం కానీ ప్రజాసేవ కాదు. బ్రిటన్‌కి తన కొడుకుని ప్రధానిని చెయ్యాలన్న ఎత్తుగడలో శ్రీమతి థాచర్ లేదు. విమానాలు నడిపే రాజీవ్ గాంధీ లాగానే థాచర్ కుమారుడు రేసు కార్ల సరదా ఉన్నవాడు. మన రాజకీయ వాదులు తమకు ప్రోత్సాహకాలు అవసరం లేదనుకుంటే మనం అనేక సమస్యల్ని పరిష్కరించుకోగలం. ఒక ఉద్యోగి తాను చేయగలిగింది ఆసక్తితో మనస్ఫూర్తిగా చేయ్యాలి. ఎందుకంటె అది అతని విధి కాబట్టి. ఒక పారిశ్రామిక వేత్తకి ఉత్పత్తి చేయాల్సిన బాధ్యత ఉంది కనుక అతను ఉత్పత్తి చెయ్యాలి. ఒక జపాను కార్మికుడు సామాన్యంగా సమ్మె చేయడు. ఒకవేళ చేసినట్లయితే రెండింతలు కష్టపడిపని చేస్తాడు. పని చెయ్యడానికి ప్రోత్సాహకాలు అవసరమయితే ఆ సమాజం పురిట్లోనే సంధి కొట్టి పోతుంది !

ఆంధ్రసచిత్రవారపత్రిక 3—6—83

పెరిగే పిల్లలకి కావాలి కాంప్లాన్



కేవలం కాంప్లాన్® లోనే వాళ్ళకు ప్రతి రోజూ అవసరమయ్యే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి

పెరిగే పిల్లల పోషణకి, ప్రత్యేకంగా కొన్ని ఆహార పదార్థాలు అవసరమవుతాయి. ఎందుకంటే సామాన్యంగా వారి పెరుగుదల 15, 16 ఏళ్ళొచ్చేసరికి రమారమి పూర్తవుతుంది గనక.

అందుకే, మీ పిల్లలకు అవసరం కాంప్లాన్—యిప్పుడే. కాంప్లాన్‌లో ప్రోటీన్లు (20%) వుండటమేగాకుండా, పిల్లలకు లభించగల అత్యుత్తమమైన ప్రోటీన్లు (పాల ప్రోటీన్లు) ఉన్నాయి మరి. పెరిగే వయస్సులో వారికి అవసరమయ్యే 22 యింకా యితర కీలక ఆహార పదార్థాలున్నాయి కూడాను. గుర్తుంచుకోండి, కాంప్లాన్, డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే ఆరోగ్యబద్ధమైన ఆహారం.

కాంప్లాన్ రుచికరమైన చాక్లెట్, ఏలక్కాయ-కుంకుమపువ్వు, స్ట్రాబెరీ సువాసనలలో దొరుకుతుంది—ప్లెయిన్ (సాదా)గా కూడా.

కాంప్లాన్®

–సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం

ఉచితం!

32 పేజీల పుస్తకం

"కుటుంబానికంతటికీ శరీర పోషణకు సలహాలు"

50 పైసల స్టాంపును జతపరిచి వీరికి రాయండి :

పోస్ట్ బ్యాగ్ నం. 19119 (కాంప్.) G-94

బొంబాయి—400 025

GLC/6-2314-TL (R)

నిజమైన డాక్టరు



ముద్దంశెట్టి హనుమంతరావు

ఎముకల గూడులావున్న బక్కపల్చని శరీరం...

సంస్కార రహితంగా వున్న చింపిరి జుత్తు...

మాసిన గడ్డం...

లోతుకుపోయిన కళ్ళు...

ఇదీ, దైన్యానికి ప్రతిరూపంగా అగుపిస్తోన్న రామయ్య అవతారం. అతడు రిక్షా తొక్కుతూ బ్రతుకు నీడ్చుకొస్తోన్న శ్రామికుడు.

ఆతృతతో, కంగారుతో, డాక్టరు దగ్గరికి వచ్చాడు, రామయ్య. మాసికలువేసి, బాగా మాసి వున్న అతడి దుస్తులు చూస్తూ వుంటే, అతడు సాగిస్తోన్న జీవితం ఎంత దుర్భరంగా వుందో, యిట్టే అర్థమైపోతుంది.

రామయ్య వెంట, అతడి భార్య రాములమ్మ, చంకని చంటిపిల్లాడు, వున్నారు. రామయ్య భార్యగా ఆమెను ఊహించుకుంటే చాలు— కళ్ళకు కట్టినట్టుగానే అగుపిస్తుంది. ఆమె కళ్ళల్లో ఆవేదన, ఆతృత, కంగారు స్పష్టంగా చంటాడి మీదే వుంటోంది.

"దండాలు బాబయ్యా!" వినయంగా చేతులు జోడించాడు రామయ్య.

డాక్టర్ వేణు, రామయ్యకేసి చూచాడు. రామయ్య వెంటవున్న రాములమ్మకేసి, ఆమె చంకనున్న చంటిపిల్లవాడికేసి అతని దృష్టి మళ్ళింది. చంటాడికి వొంట్లో బాగుండలేదని యిట్టే గ్రహించేశాడు. అక్కడింకా నలుగురైదుగురు పేషెంట్లు వున్నా, రామయ్య దంపతుల ఆరాటం, ఆందోళన, యితణ్ణి కదిలించి వేసింది.

"ఏమయ్యిందోయ్ ?" ప్రశ్నించాడు, డాక్టర్ వేణు, రామయ్యను.

"బాబయ్యా, చంటాడికి నాలుగురోజుల్నుంచీ జొరం. ఎన్నో మందులు వాడినాం బాబయ్యా, తగ్గనేదు. తవరి దగ్గిరికి పొమ్మని శానామంది సెప్పినారు. రిక్షా తొక్కుకుని బతుకుతున్నోణ్ణి. రోజంతా కష్టపడి సంపాదించి, తవరి దగ్గరి కొచ్చినాను బాబయ్యా! తవరు దయతల్చి దేవుడిమల్లె మా సంటోడ్ని ఆదుకోవాల బాబూ: ఈడొక్కడే మా ఇంటిదీపం..." దీనాతి దీనంగా చెప్పుకుపోయాడు, రామయ్య.

రాములమ్మ, తన ఆవేదనని వ్యక్తం చేస్తున్నట్టుగ చీర చెంగుతో కళ్ళొత్తుకుంటోంది.

"ఇలా తీసుకురా:" అంటూ చంటాణ్ణి టేబిలుమీద పడుకోబెట్టి, పరీక్ష చేశాడు, డాక్టర్ వేణు. జ్వర తీవ్రత బాగా వుంది. సరైన మందులు పడలేదని గ్రహించాడు.

"ఎట్లా వుంది బాబయ్యా?" ఆతృతగా అడిగాడు, రామయ్య.

"సరైన మందులు పడలేదు. మరేం కంగారు పడకులే. మందులిస్తాను... తగ్గిపోతుంది. తీసుకు రావడం ఆలస్యం చేశారు గాబట్టి, కొద్దిగా టైము తీసుకుంటుందంతే!" అంటూ తన బేగ్‌లోంచి నాలుగు మాత్రలు తీసి అందించాడు రామయ్యకి.

"సగం ముక్క ప్రతీ రెండు గంటలకోసారి వేస్తూ వుండు." అని చెబుతూ, మరో కాగితం తీసి ప్రిస్క్రిప్షన్ రాసిచ్చి "ఇందులో రాసిన మందు, మందులషాపులో తీసుకుని, రోజుకి మూడుసార్లు చిన్న చెంచాతో యివ్వాలి." అన్నాడు, డాక్టర్ వేణు.

"అలాగే బాబయ్యా!" అంటూ తృప్తిగా జేబులోంచి అయిదురూపాయల నోటు తీసి, కృతజ్ఞతా పూర్వకంగా డాక్టరుకి అందించాడు.

డాక్టరు వేణు, ఆ అయిదు రూపాయిల్ని మామూలుగానే జేబులో వేసుకున్నాడు.

"రేపు సాయంత్రం మళ్ళీరావోయ్. అప్పటికి తగ్గిపోతుందిలే" అన్నాడు వేణు.

అతని మాటలు, రామయ్యకీ, రాములమ్మకీ, యెంతో వూరట కలిగించాయి. కొందరు డాక్టర్లు వూరికే కేకలు వేస్తారు. రోగుల్లో అంతులేని భయాందోళనల్ని కలిగిస్తారు. అది వారి వారి మనస్తత్వాలబట్టి వుంటుంది. డాక్టర్ వేణు మాత్రం కేవలం తన చల్లని మాటలతోనే, వుపశమనాన్ని కలిగిస్తాడని ప్రతీతి.

"తమరు రాసిచ్చిన యీ మందు యే మాత్రం ఖరీదు వుంటుంది బాబయ్యా?" ప్రశ్నించాడు, రామయ్య.

తాను రాసిచ్చిన సిరప్ కనీసం అయిదు రూపాయలయినా అవుతుందని, డాక్టర్ వేణుకి తెలుసు. తన దగ్గర ఆ సిరప్ వుంటే, యిచ్చేవాడే! కాని, లేదు.

"అయిదు రూపాయిల చిల్లరవుతుందోయ్. తప్పని సరిగ యిదివ్వాలి." అన్నాడు వేణు, రామయ్యకేసి చూస్తూ.

రామయ్య మొహంలో కళలేదు. తన కొడుక్కి నయమవుతుందని కొన్ని సెకెండ్ల క్రితం అతనిలో యేర్పడ్డ తృప్తి కూడా మటుమాయ మయ్యింది. అతని మొహం చూస్తుంటే, వేణుకి అనిపించిందేమిటంటే, అతడి దగ్గర ఆ సిరప్ కొనడానికి అవసరమయ్యే పైకం లేదేమోనని.

"అలాగే బాబయ్యా, తప్పకుండా కొంటాను... కొంటాను" అన్న రామయ్య స్వరంలో కంపన ధ్వనించింది.

డాక్టర్ వేణు హృదయం, ద్రవించిపోయింది. మానవతా దృష్ట్యా, అతనిలో నూతన చైతన్యం చోటు చేసుకుంది. ఆ మందు కొనడానికి రామయ్య యింకెంత శ్రమించాలో? అసలు, యిటువంటి జనాభా, దేశంలో యింకెంత మంది వున్నారో యెవరికి తెలుసు? ... ఇలా ఆలోచించేసరికి, డాక్టర్ వేణుకి మతి పోయినట్లయ్యింది.

రామయ్య అప్పటికే వెనక్కి తిరిగి వెళ్లబోతు న్నాడు.

"చూడవోయ్ ..." అంటూ రామయ్యని వెనక్కి పిల్చాడు డాక్టర్ వేణు.

రామయ్య వెనక్కి తిరిగాడు.

"ఏంటి బాబయ్యా?" అన్నాడు. ఎక్కడో నూతిలోంచి మాట్లాడుతున్నట్టుగా వుందా గొంతు.

డాక్టర్ వేణు, జేబులోంచి పదిరూపాయలు తీశాడు. "ఈ డబ్బు నీ దగ్గరుంచవోయ్...మందు లకి చాలకపోతే యీ డబ్బు ఖర్చుపెట్టు..."అన్నాడు వేణు, పదిరూపాయలనోటు అలా పట్టుకుంటూనే.

రామయ్య విస్తుపోయాడు. ఆ డబ్బు తీసుకో డానికి మనస్కరించ లేదతనికి.

"వద్దు బాబయ్యా! నానేదో తంటాలు పడతాను." కంగారుగా అన్నాడు రామయ్య.

"ఫరవాలేదు లేవోయ్. మొదట నీ అవసరం తీరనీ; మీ చంటాడికి ఆరోగ్యం కుదుటబడనీ. ఇటువంటి పదులు, నేను యెన్నో సంపాదిస్తున్నాను. కాని, నువ్వు వున్నపాటున ఆర్జించలేవు. అబ్బాయికి, యీ మందు చాలా అవసరం ప్రస్తుతానికి. అంతగా నా డబ్బు నీకు అవసరం లేదనుకుంటే, నీ దగ్గ రున్నపుడు యిచ్చేద్దువుగానీ" అంటూ రామయ్య చేతిలో ఆ పదిరూపాయల నోటు పెట్టాడు డాక్టర్ వేణు.

రామయ్య, స్థాణువుగా వుండిపోయాడు. అతని కళ్లలో ఆనందభాష్పాలు మెరిశాయి. రాములమ్మ మొహంలో వెయ్యిదీపాల కాంతి పుంజుకుంది.

"మీరు డాక్టరు కాదు బాబయ్యా! దేవుడు... మా లాంటోళ్ళ పాలిట దేవుడు. తమరి రుణం వుంచేసుకోను బాబయ్యా! తీర్చుకుంటాను. వెళ్ళొస్తా బాబయ్యా!" రెండు చేతులూ జోడించి, కృతజ్ఞతా పూర్వకంగా అన్నాడు, రామయ్య.

"రేపు రావోయ్ ..."

"అట్లాగే బాబయ్యా!" వుత్సాహంగా నడిచాడు, రామయ్య. అతని వెంట రాములమ్మ నడిచింది.

అక్కడున్న యితర రోగులు, వాళ్ళతోపాటు వచ్చినవాళ్ళు, డాక్టర్ వేణు ఔదార్యం చూసి, ముక్కుమీద వేలేసుకున్నారు. ఇటువంటి సంఘటన వాళ్ళందరికీ కొత్తమరి!

మానవతా దృష్టితో, మానవసేవే పరమావధిగా పెట్టుకోవల్సిన డాక్టర్లలో యే కొద్ది మంది డాక్టర్లయినా, డాక్టర్ వేణు లాంటి మనస్తత్వం కలిగివుంటే, దేశంలోని నిరుపేదలకు యెంత ఆసరాగా వున్ను ... అనుకున్నారు వాళ్ళంతా. వాళ్ళ దృష్టిలో, డాక్టర్ వేణు నూరుపైసల రికార్సయిన డాక్టరు! ★



నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.

"క్యాంపులు" :– ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6–30 గం. వరకు. ప్రతినెల 1 మరియు 16 తేదీలలో 'రాజమండ్రి' హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్,

సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, *గుడివాడ*-521301 ★ ఫోన్స్ : 522 & 540.

ఇదిమీకు చాలాఉపయోగం

మీకు 'వ్యవహారదర్శిని' అనేతెలుగుపుస్తకం చాలాఉపయోగం. అందులో ఆస్తికొన్నా అమ్మినా తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాపార, పరిశ్రమలకెలాంటి లైసెన్సులు తీసుకోవాలి, అన్నిమతాల వివాహ, విడాకుల నిబంధనలు స్త్రీపురుషుల ఆస్తిహక్కులు, పెద్దవారితో ప్రమాదంరాబోతే పోలీసురక్షణకు ఎవరికెలావ్రాయాలి, ఇండ్లస్థలాలకెలా ధరఖాస్తు పంపాలి, లాడ్జింగుల్లో వ్యభిచారనిరోధరూల్సు, వాటినుంచి రక్షణవివరాలు, మీరుతెలుసుకోదగిన అనేక చట్టాలవివరాలు, నోట్లు, దస్తావేజులు, ఒప్పందాలు, పిటీషన్లు, ఫిర్యాదులు ఉత్తరాలు ఎలావ్రాయాలి, వాటివివిధ నమూనాలు అందున్నాయి. సుమారు 300 పేజీలపుస్తకం. ధర రూ॥12. వి.పి.పోష్టుఖర్చు రూ॥3. అదనం. దేశసేవ ప్రచురణలు, నెం.2, ఇందిరానగరు, వెంగలరావునగరు టాంకుసమీపాన హైదరాబాదు-500890కు, మీఉపయోగానికి వ్యవహారధర్శిని పుస్తకం ఒకటి వి.పి. పోష్టుద్వారా మీకు పంపించమని నేడే ఉత్తరంవ్రాయండి



మేధావుల వలస సమంజసమా?

[వరంగల్ రీజియనల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల డిబేటింగ్ క్లబ్ ఈ అంశంపై నిర్వహించిన చర్చలో కొంతమంది విద్యార్థులు వ్యక్తంచేసిన అభిప్రాయాల్ని ఇక్కడ వేస్తున్నాము — సం]

అంశాన్ని గురించి ...

శాస్త్ర సాంకేతిక రంగాలలో మనదేశం ఎంతో వెనుకబడి ఉంది :— ఆర్థిక సాంఘిక, రాజకీయ కారణముల వలన, అటువంటి స్థితిలో మనదేశం నుంచి అనేకమంది మేధావులు ఇతర దేశాలకు వలస పోతున్నారు. దానిపై మా కాలేజి (రీజియనల్ ఇంజనీరింగ్ కాలేజి, వరంగల్) కి చెందిన విద్యార్థులు (రేపో మాపో మేధావులు) ఏ విధమైన అభిప్రాయాన్ని కలిగి ఉన్నారో; పత్రికాముఖంగా తెలుగు పాఠకలోకానికి ప్రభుత్వానికి తెలియ చేయాలనే తలంపు కలిగింది. దానికి ఉత్సాహంతో ప్రోత్సహించిన "ఆంధ్ర పత్రిక వారపత్రిక" వారికి నా కృతజ్ఞతలు.

ఇక ఇంజనీరుపై సుమారు 75 వేల రూపాయలు, అదే ఒక డాక్టరుకైతే సుమారు ఒక లక్ష పాతిక వేల రూపాయలు, ప్రభుత్వం వెచ్చిస్తూంటే: ఈ శాస్త్రజ్ఞులు, డాక్టర్లు, ఇంజనీర్లు — పరాయి దేశాభివృద్ధికి పాటు పడటం ఎంతవరకు సమంజసము ? ఈ దేశంలో అవకాశాలు తక్కువా? పరిశోధనకు అవకాశాలు లోపించినవా ? లేక పాశ్చాత్య నాగరికతా వ్యామోహంతో ఈ మేధావులు వలస పోతున్నారా ? వలస పోతున్న మేధావుల జవాబు ఏమిటి ? నూటికి 70 శాతం పైగా ప్రజలు దారిద్ర్యంతో అలమటిస్తూంటే ఏ దేశ ప్రజల చెమటోడ్పుతో విద్య నందుకున్నారో, ఆ ప్రజల వృద్ధికి పాటు పడవలసిన నైతిక బాధ్యత వారికి లేదా ?

మా డిబేటింగ్ క్లబ్ నిర్వహించిన వ్యాస రచనలో, మా కాలేజి సోదరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వాటిని కూడా పరిశీలించి, ఈ సమస్యపై ఆలోచించ వలసిందిగా; పరిచయ కర్తగా పాఠక లోకానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

— ఎం. పారధి,

ఫైనల్ ఇయర్ బి. టెక్ (సివిల్)

మన కనీస ధర్మం

కరువు కష్టాలొచ్చి, కడుపు నిండనప్పుడే కదా పోయేది వలస అయితే మేధావులకు పూట గడవటం లేదనా పోతున్నారు వలస ? వారు ఇక్కడుండి తమ తెలివిని పెంపొందించుకొనేందుకూ, దాని ద్వారా ఏదైనా దేశానికి పనికొచ్చేదిగా, అభివృద్ధి చెందించేదిగా, పురోభివృద్ధి సాధించేందుకూ ఏమైనా అవకాశాలున్నాయా ఇక్కడ ? అసలు వారికి ప్రోత్సాహం ఉందా ఇక్కడ ? అవేమీ లేవు కాబట్టే వారు మనకు దక్కటంలేదు. అందుకే వారిని దక్కించుకోవాలన్న తృష్ణ, ఏ మాత్రం మనకున్నా, ఆ భారం మన నెత్తిన వేసుకుని; వారికి కావలసిన పరిస్థితులు, అవకాశాలు, ప్రోత్సాహం కలుగజేయడం, ఈ భారతదేశ పౌరులుగా మన కనీస ధర్మం ! - **జడ్. రమేష్**, 2/4 సివిల్.

అసమంజసం

ఈ నాడే కాదు చాలా కాలం నుండి మన దేశపు మేధా శక్తి ఇతర దేశాలకు అమ్ముడు పోయి ఆయా దేశాలకు సహాయ పడుతూంది. వాటి అభివృద్ధికి తోడ్పడుతూంది. దేశ పౌరులుగా తమ దేశం కోసం, దేశ ప్రజల కోసం తమ మేధాశక్తిని ఉపయోగించి వారి పురోగమనానికి పూనుకోవలసిన ఈ మేధావులు వలస పోవడం అసమంజసం అనడంలో నిజం లేకపోలేదు. ఒకవేళ తన బ్రతుకు తెరువు కోసమో, లేక తన విజ్ఞాన సంపత్తును పెంపొందించు కోవడం కోసమో అని వలస వెళ్లినచో అది తమ్ము తాము కించ పర్చుకోవడమే అవుతుంది అంత విజ్ఞాన సంపన్నుడైన మేధావి తన దేశంలో బ్రతకలేక పోవడం అవివేకం అంతేకాదు తమ మేధస్సు తమ బ్రతుకు తెరువు కోసమే కాకుండా సమస్త ప్రజానీక ఉపయోగార్థం అని అనుకున్నపుడు ఆ అనుకూలతను తమ స్వదేశ ప్రజల కోసం అన్వయింప చేయడం తన బాధ్యత అని మర్చి ఈ మేధావులు వలస పోవడం అసమంజసం

ప్రపంచ దేశాలలో పోటీపడే విజ్ఞానాన్ని అభివృద్ధి చేయకం అవసరం లేదని నే ననను కాని తమ ప్రథమ కర్తవ్యం, తమ దేశ ప్రజల జీవనోపాధిని కల్పించే విధంగా తమ దేశ సంపదను ఉపయోగింప జేస్తూ తమ దేశోద్ధారణకై పాటు పడడం

— **అమృత్, ఎస్.**

ఎమ్. టెక్ I (ఎమ్/సి టూల్స్)

ఎం. పారధి

అభిరుచులు : సినిమా పాటలు వినడం, సాహిత్యాభిమానం. కలంపట్టడం. ప్రస్తుతం మా కాలేజి డిబేటింగ్ క్లబ్‌కు సహ కార్యదర్శిగా పని చేస్తున్నాను.

ఆచార్య ఆత్రేయ, ముళ్లపూడి రచనలు చాలా ఇష్టం




జడ్. రమేష్

సినిమాలు ఎక్కువగా చూడటము, ఆటలు ఆడటము వంటివి నాకున్న అలవాట్లు. ఈ మధ్యనే కవితలు వ్రాయటం మొదలెట్టాను. ఇది నా మొదటి చిన్న వ్యాసం



అమృత్. ఎస్.

కవితలు అంటే నాకు చాలా ఇష్టం చాలా వ్రాశాను గాని దాచుకున్నాను, ప్రాణాన్ని పెంచి పెట్టటం ఇష్టంలేక, కాని ఇతరులతో పంచుకోవాలనే ఉద్దేశ్యంతో కొన్నింటిని బయలు పర్చుట కవితలు, గేయాలు, పాటలు వ్రాయడం వినడం ప్రీతి



దేశాభిమానం ఉందా ?

'మేధావుల వలస సమంజసమేనా ?' అన్నది ఖచ్చితంగా జవాబివ్వదగిన ప్రశ్నకాదు. ఎందుకంటె దీని జవాబు ఒకదేశ కాలపరిస్థితుల మీద ఆధారపడి ఉంటుంది. ఒక దేశపు పరిస్థితి ఇంకో దేశపు దానికంటె భిన్నంగా ఉండచ్చు. ఈ ప్రశ్నకి సంబంధించినంతవరకు మూడురకాల పరిస్థితులుంటాయి, అవి దేశాల ఆర్థిక పరిస్థితుల కనుగుణంగా ఉంటాయి; ఆర్థికంగా వెనక, మధ్య, ముందున్న దేశాలు.

ఆర్థికంగా వెనకబడిన (ఉదా: ఆఫ్రికా) దేశాల విషయంలో మేధావుల వలస మెచ్చుకోదగినదే. కాని వాళ్ళు తమ చదువు పూర్తయిన తర్వాత తమ దేశానికెళ్ళి దేశాభ్యుదయానికి కృషి చేయాలి. ఈ విషయం నిజ జీవితంలో అసాధ్యంగా కనిపించినా, ప్రభుత్వం, మేధావులు దృఢ నిశ్చయంతో ఉంటే ఇదేమంత అసాధ్యమయినది కాదు, కావలసిందల్లా ఒక్కటే కృత నిశ్చయం. కాని దుర్భర పరిస్థితుల్నుంచి మంచి సుఖాల కలవాటుపడిన విధంగా మంచి సుఖాల నుండి దుర్భర పరిస్థితుల కలవాటు పడటం కష్టం, కాని వారికి దేశాభిమానం లేకపోతే ఎవరేం చేయలేరు.

మన మేధావులు అమెరికా లాంటి దేశాల కెళ్ళటం అనవసరం. మన దేశంలోనే కొంచెం కష్టపడితే వాళ్ళు కోరుకునే సుఖాలు (ఆఫ్‌కోర్సు, సాంకేతిక పరంగా) లభిస్తాయి కాని మనకి ''ఏం ఆ దేశంలో సుఖాలున్నప్పుడు ఈ దేశంలో ఎందుకు కష్టపడాలి ?'' అనిపిస్తుంది. అందరూ అలానే అనుకొంటే దేశం గతేంకాను ? జై హింద్!

'శ్రీను' (ఎ. శ్రీనివాసరావు) 1/4 బి.టెక్

స్వార్థమే అవుతుంది!

తన జీవితంలో ఎంతో విలువైన కాలాన్ని వెచ్చించి శ్రద్ధగా చదివి. .ఎంతో నేర్చుకొని... మరెన్నెన్నో తెలుసుకొన్న ఒక మేధావి ... నిశ్చింతగా నిద్రపోయే స్థితిలోలేడు ఈనాడు మన దేశంలో ... ఎందుకంటే తన మేధాశక్తి నుపయోగించే మార్గం లేదు; తగిన సౌకర్యం లేదు ... ఒకవేళ అలాంటి సౌకర్యాలు ఏమన్నా ఉంటే అవి అభివృద్ధి నిరోధకుల చేతుల్లో ఉన్నాయి. ఏదన్నా చెయ్యాలంటే స్వాతంత్ర్యం లేదు

''అలాంటి పరిస్థితుల్లో ఎక్కడ తను సుఖంగా బ్రతక గలుగుతాడో ... ఎక్కడ తన మేధాశక్తికి సరిపడే సౌకర్యాలు లభ్యమవుతాయో ... ఎక్కడ తను స్వతంత్రుడుగా తన మేధస్సును సమాజాభివృద్ధికి వినియోగించ గలుగుతాడో ... అక్కడికి వలస వెళ్లిపోవడం సమంజసం కాదా ?'' అనే ప్రశ్నను నేటి మేధావి మన ముందుంచు తున్నాడు.

తను మేధావిగా తయారవ్వడానికి కారణమైన తన దేశ ప్రజలు వెచ్చించిన శ్రమను మరచిపోయి. వారు తన కోసం పడిన శ్రమకు ఫలితం ముట్ట జెప్పాలనే మాట మరచిపోయి .. తనకోసం .. తన కుటుంబం కోసం ... తన స్వార్థాన్ని చూసుకొని డబ్బు సంపాదించడం కోసం వలస వెళ్లిపోతున్న నేటి చాలామంది మేధావులకు ఇది సమంజసమెలా గనిపిస్తుందో ?

తను పడే శ్రమకు తగిన ఫలితం లభించక పోవటానికి కారణమేమిటో ఆలోచించి, ... మన దేశంలో ఒక మేధావికి తగినస్థానం ఇవ్వలేని ఈ వ్యవస్థను మార్చడానికి తన మేధాశక్తి నుపయోగించి .. నిస్వార్థంగా ... తన వారి కోసం తన దేశ ప్రజలకోసం పోరాడటం సమంజసం ..

— కె. ఎస్ నారాయణ

మెటలర్జికల్ డివిషన్ బి టెక్ (ఫయినల్)

సమంజసం కాదు

'ఈ మేధావుల వలస సమంజసమేనా ?' అంటే ... సమంజసమని కాని, అసమంజసమని కాని ఒక్క మాటలో చెప్పలేము. నిశితంగా పరిశీలించి కాని నిర్ణయించలేము

మనదేశంలో ఎందరో ప్రతిభావంతులైన మేధావులున్నారు. అయితే మనదేశం, (ప్రభుత్వం) ఆర్థిక వనరులు లేకనో, మరే ఇతర ఇబ్బందులోనో, మన భారతీయ మేధావుల (ప్రతిభ)ను గుర్తించక, చివరికి జీవనోపాధిని సహితం కల్పించలేని స్థితిలో వుంటే ఈ మేధావులు ఇబ్బందుల్లో వుంటే వలస వెళ్లక ఏంచేస్తారు ? తమకు కావల్సిన ఆహారం కోసం పశు పక్ష్యాదులు సహితం వలస వెళ్తాయని తెలుసు. మరి విజ్ఞాని అయిన మనిషి—? మేధావి అలాగే ఇబ్బందుల్లో వుంటాడా ? తమా వెళ్తాడు.

కాని; అభివృద్ధి దశలోవున్న మనదేశం, ఒక్కో విజ్ఞాని మేధావి కావడానికి లక్షలు ఖర్చుచేసి చదివిస్తున్నపుడు, మనదేశ శ్రమఫలితం అంతా వేరే దేశాలకు ధారపోయడం భావ్యం కాదు. అలాగని ఇక్కడే వుండమని నిరుద్యోగంతో ఇబ్బంది పెట్టడం కూడా భావ్యం కాదు,


మనదేశం, మేధావులకు ఉద్యోగావకాశాలు, పరిశోధనావకాశాలు కల్పించినపుడు వలస వెళ్లడం సమంజసం కాదని, మేధావి వర్గానికి చెందిన నేనూ భావిస్తాను.

— ఎస్. సంజీవ్ (5/5 బి. టెక్, సివిల్)

(పై వారం మరికొన్ని అభిప్రాయాలు)

ఎ. శ్రీనివాసరావు

చెస్ ఆడటం, క్రికెట్ నా హాబీలు. యండమూరి నా అభిమాన రచయిత. మంచి రచనలు చదవాలంటే ఉత్సాహం, ఆనందం నాకు.




కె. ఎస్. నారాయణ

సమాజాభ్యుదయానికి పనికివచ్చే ఏ కథనైనా చదవాలనే కోరిక, తపన. సమస్త సమాజ నిర్మాణానికి కారకులైన శ్రామిక జనంతో కలసి వారి జీవన స్థితిగతుల్ని నా కలంతో పాఠకుల దగ్గరకు చేర్చాలనేది నా జీవితాశయం.



ఎస్. సంజీవ్

ఏప్రిల్ 1983 లో గ్రాడ్యుయేట్ సివిలింజనీర్ని. గత ఏడాది కాకతీయ విశ్వవిద్యాలయ ఉత్తమ వ్యక్తిగా ఎంపికయ్యాను. నా రచనలు .... కొన్ని ఆకాశవాణి ద్వారా ప్రసారమయినాయి. మరికొన్ని పత్రికలలో ప్రచురింపబడ్డాయి చలమంటే ఇష్టం.





(గత సంచిక తరువాయి)

జైనాచార్యునిది రహస్య జీవనం. ఆంధ్ర మహా సామ్రాజ్య ప్రభువులకు అతని కార్య కలాపాలు బాగా విశదమే! కాని మనిషి దొరక లేదు. ఎందరో చారులు అతడికోసం వెదుకు తున్నారు. దొరకలేదు. జైనాచార్యుడు రామప్ప గుడి ముఖ మండపంమీద ఆశీనుడై ఉన్నాడు. ఆయన ఆత్మరక్షణకోసం కొన్ని పద్ధతులు అవలంబించేవాడు. ఒక చిన్న ఆంజనేయస్వామి గుడిని అప్పటికప్పుడు ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేయటానికి వీలుగా తయారు చేయించాడు. దానిని ఆలయంలా అడవిలో ఏర్పాటు చేసుకుని స్వామి ఆకృతి క్రింద నేల మాళిగలు కట్టించుకుని అందులో నివశించేవాడు. అందువలన ఆయన ఉనికి ప్రభుత్వానికి తెలియ కుండా కాపాడుకోవటం సాధ్యపడింది.

ఆయన రహస్య జీవితం ప్రారంభమయి యిప్పటికి ముప్ఫై అయిదు సంవత్సరా లయింది. అప్పటినుండీ అంటే గణపతి దేవుని నుండీ రుద్రాంబ పరిపాలనలో రెండు దశాబ్దాలు గడిచినా ఆయన ఎవరికీ చిక్కకుండా తన రహస్య కార్యకలాపాలను జయప్రదంగా నిర్వహించగలుగు తున్నాడు.

జైనాచార్యుడు గొప్ప పండితుడు. తాత్త్వికుడు. నాస్తికదర్శనాలలో నిష్ణాతుడు. పాషండులకు అతడే గురువు. ఆ ఆలయ ముఖ మంటపంలో పండిన పొడవైన గడ్డంతో వ్రేలాడుతున్న శిరోజాలతో పైమీది పట్టంచు శాలువతో ధగధగలాడుతున్న పసిమి వర్ణంతో ఆయన ముమ్మూర్తులా జైనతీర్థంకరుని వలె ఉన్నాడు.

అక్కడకు రావటం క్రొత్త. ఆయన అను చరులు నేలమాళిగలో ఏవో పనులు చూచు కుంటున్నారు. ఆంజనేయస్వామిని పట్టుకుని త్రిప్పితే నేలమాళిగలో దిగటానికి మెట్లు కనిపిస్తాయి. కాని ఒక సన్యాసి వేషంలో స్వామి దగ్గర ధ్యానం చేసుకుంటున్న ముద్రతో ఒకరు ఎప్పుడూ కాపలా ఉంటారు. ఎవరైన అన్యులు స్వామిని తాకటానికి యత్నిస్తే అలా చేయటం అరిష్టదాయకమంటూ హెచ్చరిస్తారు. కాదు కూడదని మూర్ఖించేస్తే కాషాయాంబరాల్లో దాచిన కత్తిలాగి అతని తల కత్తిరించేస్తారు. అదీ వారి రక్షణపద్ధతి. కనుక జైనస్వామికి తనను గురించి ఎవరికయినా తెలుస్తుందన్న భయంలేదు.

జరిగిన కథ — 5: రుద్రాంబ, గణపతిదేవుల పరిపాలనా కాలంలో వెంకన్నదొర దగ్గర తన ఇద్దరి బిడ్డలతో వెట్టిచాకిరీ చేస్తుంటాడు హరిజనుడు నారాయణ. అతను కృష్ణస్వామి భక్తుడు. ఏకవీర కృష్ణస్వామి ఆశ్రమంలో పెరిగి పెద్దదవుతుంది. శ్రీదేవుడనే శిల్పి శ్రీ వెంకటేశ్వరుని మూర్తిని చెక్కుతాడు. ఏకవీర స్వామిని ఆరాధిస్తుంది. ఆమె శ్రీదేవుడిని ఒక చిన్న స్వామి రూపును చెక్కివ్వమని కోరుతుంది. మొగలిచర్లలో జైనాచార్యుని సభలు జరుగుతాయని తెలిసి కృష్ణస్వామి వ్యాకుల పడుతాడు. గూఢచారి త్రిపురాంతకుడు ఒక లేఖను కృష్ణస్వామికి అందచేయగా ఆయన దానిని చదివి భూస్థాపితం చేసి, మూడు తాళపత్రాలలో ఏదో వ్రాసి మహామంత్రికి ఓరుగల్లు పంపించారు. వెంకన్నదొర తన కొడుకు బిజ్జలుని పిలిచి ఏకవీరను ప్రేమించమని చెపుతాడు. బిజ్జలుడు ఏకవీరతో తన ప్రేమను తెలుపగా అతని అమాయకతకు జాలిపడి శ్రీదేవుడు చెక్కిచ్చిన చిన్నస్వామి రూపును బిజ్జలునికిస్తుంది. అది చూచి శ్రీదేవుడు బాధపడతాడు. కృష్ణస్వామి పంపిన చారులు తాళపత్రాలను శివదేవయ్య కందించగా శివదేవయ్య పశుపతి మహాదేవులకు, కృష్ణస్వామికి లేఖలు వ్రాయించి త్రిపురాంతకుని ద్వారా పంపిస్తాడు. పశుపతి మహాదేవులు లేఖనందుకుని కృష్ణస్వామి దగ్గరకు పోతారు. కృష్ణస్వామి తనకు లొంగి వచ్చేలా ఉండాలంటే ఏకవీరను తను కోడలుగా స్వీకరించేందుకు యిష్టం ఉన్నట్లుగా నటించాలనుకుంటాడు వెంకన్నదొర. ఏకవీర వెంకన్నదొర ఇంటికి వచ్చి ఆశ్రమానికి తిరిగి వెళుతూ ఏకవీరదేవి ఆలయంలో తను కృష్ణస్వామికి దొరికిన వృత్తాంతం అర్చకస్వామి ద్వారా తెలుసుకుంటుంది. ఆశ్రమానికి పద్మగంధి వస్తుంది, ఆమె విచారవదనం చూసి మంచి మాటలతో ఓదారుస్తుంది ఏకవీర. శ్రీదేవుడు ఏకవీర దగ్గరకు వస్తాడు.

ఆయన అనుచరులు యుద్ధంలో ఆరితేరి వాళ్ళు. అవసరమైతే జటవర్మ సుందర పాండ్యుడూ, రాచకొండ దేవరకొండ ప్రభువుల అదనంగా సైన్యాలు పంపుతారు. జైనాచార్యుడూ తానూ యించుమించు ఒక మహాసామ్రాజ్యానికి ఏలికలా ప్రవర్తిస్తాడు. అతని బలం అంతటిది.

ఆయన మరికొంతసేపటికి ఎలుపలకు వస్తారనగా ముందుగా చారులు నేలమాళిగలోంచి వెలుపలకు వస్తారు. ఆయన కూర్చునే ప్రదేశానికిగాని, వ్యాహ్యాళివెళ్లే ప్రదేశానికిగాని తగిన రక్షణవలయం ఏర్పాటుచేస్తారు. ఇదంతా వారికి నిత్యకృత్యంగా అలవాటయింది. అందువల్ల రామప్పగుడిలో ఉన్న జైనస్వామి నిశ్చింతగా ప్రశాంత ముద్రతో ఉన్నారుగాని ఆయన మనసు అల్లకల్లోలంగా ఉంది. గతంలోకి వెళ్ళి చూస్తోంది.

అప్పటికి తాను రహస్య జీవితం ప్రారంభించి ఒకటిన్నర దశాబ్దం అయిఉంటుంది. ఇంతకు ఇరవై సంవత్సరాల పూర్వపుమాట. తాను యిలాగే సంచార జీవనం చేస్తూ రామప్ప గుడి ప్రాంతంలోనే వ్యాహ్యాళి నడిచే వాడు. అప్పట్లో ఇక్కడ చిన్న గ్రామం ఉండేది. కాని జానపదులు చాల అమాయకులు. అందు వల్ల తాను నిశ్చింతగానే ఉండగలిగేడు.

రామప్పగుడిలో ఎవరో సామంతులో, సేనా పతులో విశేష పూజలు చేయిస్తున్నారు. ప్రతి పొద్దూ విశేషపూజలలో షోడశోపచార పూజలు జరిగేవి. షోడశోపచార పూజలంటే నృత్యమూ ఉండేది. తాను ఆ నృత్యాన్ని అనేకమార్లు చూచేడు. సహజంగా వైరాగ్యంతో నిండివుండే మనసు రాగరంజితమయింది.

ఆ నృత్యంచేసే పడుచు ఎవరని తెలుసు కుందుకు ప్రయత్నాలు ప్రారంభించేడు. ఆమె నడిచే మెరుపుతీగ! దిగివచ్చిన వనదేవత!!

ఆ రోజు ఆకాశం మేఘావృతమై ఉంది. తాను ఆలయమంటపంలో ఉన్నాడు. చీకటి పడింది.

రామప్పగుడిలో స్వామికి నృత్యగీతాలు సమ ర్పించేందుకు నల్లరాయిలో అందంగా మలచిన వేదికఉంది. ఆ వేదికమీద నిలచి ఆ మెరుపుతీగ స్వామికి నృత్యోపచారం సమర్పిస్తోంది. జైనస్వామి

కన్నార్పక చూడసాగేడు, యీ హిందువులకింత పిచ్చియేమిటి? యీమె అందాన్ని స్వామికి కైంకర్యం చేస్తోంది. ఆ రాతిబొమ్మ యీ అందచందాలను ఏమిచేసుకుంటుంది. మనిషికి చలనం ఉన్నది. చైతన్యం ఉన్నది. కాని రామప్పగుడిలో మూలవిరాట్టుగా పిలువబడుతున్న రాయికి యివన్నీ ఉన్నాయా! అని ఆలోచించసాగేడు.


నృత్యం పూర్తి అయింది. అందరూ వెళ్లిపోయారు. ఆ అందాలరాసి దక్షిణ ముఖమంటపం మీద కూర్చుని కాలిగజ్జలు విప్పతోంది. జైన్యాచార్యుడు ఆమెకేసి తదేకంగా చూడగాసాగేడు. చూడగా చూడగా ఆయన మనసు లయతప్పింది.

ఆకాశంలోంచి కారుమేఘం జలజలమని చినుకులు రాల్చింది.

తన కౌగిలిలో కరిగిపోతున్న ఆమెను "నీ పేరేమి" ప్రశ్నించాడు ఆచార్యుడు.

"పద్మగంధి" అన్నది ఆ మయూరి, నాట్య తార అయిన మెరుపు తీగ.

"ఎంత సొబగు ...?" అన్నాడు జైనాచార్యుడు. ఆ పేరు వినగానే ఆమె అక్కలవాడలో పుట్టి పెరిగిన పడుచు అని ఆయన గ్రహించేడు. కాని; అప్పుడా విషయం ఆయన అంతగా పట్టించుకోలేదు. సృష్టిలోని సౌందర్యమంతా తన



సరిక్రొత్త యవ్వనమునకు సంప్రదించండి




భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్ట్ డా॥ రాయ్ (GOVT REGd
30 సంవత్సరముల అనుభవముతో, వ్యక్తిగత గుప్తరోగములకు, అసమానమైన, శాస్త్రీయమైన చికిత్స చేయుదురు. జీవితములో ఆరోగ్యమునకు, యవ్వనమునకు ఆధునిక విద్యుత్ పరికరములతో ఉత్తమ చికిత్స చేయుదురు.

Dr. RAI
(SEX SPECIALIST)

సమయం: ఉదయం: 8-00 గం॥లనుండి 1-00 గం॥ వరకు
సాయంత్రం: 1-00 గం॥లనుండి 9-30 గం॥ వరకు
* ఆదివారం సెలవు లేదు *

రాయ్ మెడికల్ హాల్
సెయింట్ మేరీస్ రోడ్_మనోహర్ టాకీస్ ఎదురుగా
సికింద్రాబాద్ .... PHONE: 76795



అంతా నీవల్లనే. నువ్వు మాత్రం దర్జాగా 'రాగమాలిగ' చీరెలు కట్టుకున్నావట. నీ ముద్దుల కూతురు ఊరుకుంటుందా. తనకుకూడా 'రాగమాలిగ' పరికిణీ కొనిపెట్టాలట. లేకపోతే ఇలాగే ఉండబోతుందట.

రాగమాలిగ పట్టు చీరలు,
సుగన్ ఆర్కేడ్,
పానగల్ పార్కు వద్ద నాగేశ్వరరావు రోడ్, టి. నగర్,
మద్రాసు—600017.
[ఆదివారం షాపు తెరిచే వుంటుంది.]

తిరుచరణాలు

బాహువుల్లో ఇమిడి పోయిందన్న పరవశంలో పడిపోయేడు.

"పద్మగంధీ...!" పరవశంగా పిలిచేడాయన.

"ఊ !"

"నీవు సృష్టిలోని అందాని కంతా ప్రతినిధిలా ఉన్నావు."

"ఆడదాని అందానికి వెనుక ఉండేది రక్తమాంసాలేగా స్వామీ."

"మనసు లేదా !"

"అది పరాధీనం. నేను వేశ్యను!!"

"వేశ్యలకు మనసివ్వటమంటూ ఉంటుందా? ఉండదుగా. మరి అది పరాధీనం ఎలా అయింది."

"ముందు నేను ఆడదాన్ని. ఆ తరువాత వేశ్యను."

"ఎవరైతే నేమి. నన్ను పరవశింపజేసేవు."

"పాపం చెయ్యటంలో ఇంత పారవశ్యం ఉన్నది. కనుక లాలసల మీద మనిషికి ఎనలేని ఆకర్షణ కలుగుతుంది."

"హిందువులు చెప్పే యీ శుష్కవేదాంతం నాకు నచ్చదు. నేనెవరో తెలియదు నీకు. అయినా నన్ను నీవు సమర్పించుకున్నావు. స్త్రీ అంటే ఏమిటో యిప్పుడు నాకు కొద్దిగా అర్థమయింది."

"ఆడదాని అంతర్యం ఏమిటో ఆడదానికే అర్థం కాదు. ఇంక మగవాళ్ళకు ఎలా తెలుస్తుంది."

"పోనీ నీవు చెప్పు."

"నేను దేవదాసిని."

"అంతకు ముందు ఆడదానిని అంటున్నావుగా."

"అందుకే స్వామికి నృత్యం సమర్పించాను. నా కన్నె మనసు మీకు సమర్పించాను."

"యీ రాతి బొమ్మ నీ నృత్యాన్ని స్వీకరించిందో లేదో కాని, నీవు మాత్రం నన్ను మైమరపించావు."

"ఈ రక్తమాంసాల ముద్ద మీకు అంత తన్మయత్వం కలిగించిందా ?"

"ఆ శుష్కవేదాంతమే వొద్దంటున్నాను."

"అది సత్యం కాదా స్వామీ."

జైనాచార్యుడు ఆలోచనలో పడిపోయాడు. తనను చూచి పరవశించిపోయి క్షణాలమీద శరీరాన్ని అర్పించిన యీ వేశ్య యిలా వేదాంతం మాట్లాడుతుందేమిటి ?

"పద్మగంధీ యీ వైరుధ్యాలేమిటి ?" అని ప్రశ్నించేడు ఆచార్యుడు.

"వైరుధ్యాల మధ్య సమన్వయమే హిందూ సాంప్రదాయం. వయసు మీకు అర్పించాను. అందుకని మనసుకు స్ఫురించిన నిజాన్ని దాచలేను."

"అయితే నేను శవాన్ని అభిలషించేనన్న మాట."

సంపూర్ణ పోషకాహారంలో అన్ని పోషక పదార్థాలు సరియైన పాళ్ళలో వుండాలి...



సిరిలాక్ సంపూర్ణ పోషకాహారాన్ని సిద్ధం చేస్తుంది— రుచికరమైన విధంగా.

మీ పాపకి నాలుగు నెలలు నిండి ఘన పదార్థాలు తీసుకోడానికి సిద్ధంగా వున్నప్పుడు, సిరిలాక్ గురించి మీ డాక్టర్‌ని సంప్రదించండి. మీ పాపకి సిరిలాక్ ఆహారంగా యిచ్చిన ప్రతి పర్యాయము సంపూర్ణ పోషకాహారం యిచ్చామనే నమ్మకం మీకు మరొకసారి కలుగుతుంది.

అనగా సిరిలాక్ యిచ్చిన ప్రతి పర్యాయము ఒక ఘన ఆహార పదార్థం నుంచి అవసరమైన అన్ని పోషకాలు. మాంసకృత్తులు, కాలరీలు, పాపకి లభిస్తున్నట్లే. అది యిస్తూ పోషక పదార్థాల లోపం తొలగించడానికి మరొకటి ఇవ్వవలసిన అవసరం లేదు.

గోధుమ పిండి, పూర్తి మీగడ పాలు, పంచదార రుచికరంగా కలిపి వుండడం చేత సిరిలాక్‌కి ఈ సంపూర్ణ పోషకత్వం, రుచి లభించాయి. శరీర నిర్మాణానికి మాంసకృత్తులు, శక్తికి పిండి పదార్థాలు, క్రొవ్వు పదార్థాలు, అన్ని విధాల పెరుగుదలకి అత్యంత అవసరమైన విటమిన్లు, ఖనిజాలు సిరిలాక్ అందచేస్తుంది.

మీ పాపకి సిరిలాక్ యివ్వండి—పాప బాగుగా, ఆరోగ్యంగా పెరగడానికి.



సిరిలాక్.

పాలు వుండనే వున్నాయి



సిరిలాక్ తయారు చెయడం ఎంతో సులభం. దీని ముందుగా మరగబెట్టిన, గోరువెచ్చని నీటికి చేర్చండి. కలపండి. వడ్డించండి.

SAA/FSL/C/2670 TEL

NESTLÉ.

''మనసులేని శరీరం శవంకాదు. ప్రాణం
శరీరమే శవ మౌతుంది.''

''ఎంత చక్కగా విశ్లేషించేవు.''

''నా స్వధర్మం నాకు నేర్పిన విద్య అది.''

''ఏమిటే నీ స్వధర్మం.''

''రక్తంతో ప్రవహించేది, మనసుతో
గేది. హృదయంతో పెనవేసేది.''

''అదే ! ఏమిటది అని అడుగుతున్నాను.''

''పారవశ్యం వల్ల మీరు మందబుద్ధు
య్యారు.''

''అవును. బోధపడింది. నీవు హిందూ
ర్మాన్ని గురించి మాట్లాడుతున్నావు కదూ !
ప్రస్తుతమైన ప్రసంగం. అయినా వినటానికి
ల బాగుంది. అదీ నీవు మాట్లాడుతున్నావు
మక.''

''మీ మనసుకు గాయమయిందా ?''

''కాదు. నీ శరీరానికే'' అంటూ మత్తుగా
ధురంగా చమత్కరించేడు జైనాచార్యుడు.
నందంతో సిగ్గుతో ఆయనను అల్లుకు
యింది పద్మగంధి. ఆకాశంలో తళుక్కున
రుపు. ఆపైన పెళీల్లున ఉరుము, మళ్లీ
ర్షం ఆరంభమయింది.

ఆరేయి అంతా అలానే గడిపేరు యిద్దరూ.
గా తెల్లవారేక చెదరిన ముంగురుల్ని సవరించు
ంటూ కన్నీరు పెట్టుకుంది పద్మగంధి.

తిరుచరణాలు

''యీ మధురమైన యామినికి ముగింపు
కన్నీరా ?'' అన్నాడు ఆచార్యుడు.

''ఏదో యవనిక దిగిపోతున్నది కదా.''

''భయమెందుకు మళ్లీ కనిపిస్తాలే.''

''కాని నేను కనిపించనేమో !''

''పాలంపేట వదలి వెళ్లిపోతున్నావా ?''

''స్వామికి సేవలు పూర్తి అయ్యాయి కదా
మరి వెళ్లిపోవద్దూ.''

జైనాచార్యుడు ఆ రసమయవాక్కులకు
అద్భుతంగా నవ్వేడు. నిజమే. ఆ రోజుతో
రామప్పగుడిలో అర్చనలు ముగిసేయి.

ఆ రాత్రితో పద్మగంధి వృత్తిధర్మం
తాలూకు తొలి అనుభవాలను సంపాదించుకుంది.

''నీవు ఎక్కడకు వెళ్లిపోతున్నావు.'' అడిగే
డాయన.

''మా స్వగ్రామానికే''

''అంటే ... ?''

''మొగిలిచర్ల.''

''నేను జ్ఞాపకం ఉంటానా ?''

''అర్థంలేని ప్రశ్న స్వామీ యిది. నేను
మిమ్ము మరచినా యీ శరీరం మరువదు. నేను
ప్రప్రథమంగా మీ వల్ల తల్లిని అవుతానేమో !''
తన మందబుద్ధికీ, వేగిరపాటుకూ చింతిల్లి తల
వొంచేడు జైనాచార్యుడు. ఆయనకు ప్రేమ
అంటే కొద్దిక్షణాల అనుబంధమూ, సుఖమూ
కాదని, తరతరాలుగా తగలుసాగే మధుర బంధ
మనీ తెలియవచ్చింది. ఆలోచనా రహితంగా
మనసును పారవేసుకున్నాడతను. దానికి
ఫలితం కొన్ని క్షణాలు మధురానుభూతి పొంది
మర్చిపోవటమే అనుకున్నాడు. అది యీ జన్మకే
కాక, మరొక తరానికి కూడ అనుబంధమై
నిలుస్తుందని ముందుగా ఆలోచించలేదు.

కొన్ని క్షణాల సుఖంలో ఎన్ని యుగాల
బంధమున్నది అని ఆలోచించి ఆశ్చర్యపడిపోయేడు.

''నీవు తల్లివి అవుతావు అని ఏముంది ?''
అన్నాడు బెట్టు సడలకుండా.

''కాకూడదని ఏముంది. అయ్యేందుకు
అవకాశం యిచ్చారు కనుక అనుమానించటం
తప్పనిసరి'' అన్నది పద్మగంధి.

''మరి తల్లివి అయితే ఏమిచేస్తావు''
అన్నాడు గత్యంతరంలేక.

''పెంచుకుంటాను.''

''మరి వృత్తి ధర్మాన్ని''

''వొదులుకుంటాను.''


''మరి జీవిక ?''

''కాయకష్టమే !''

జైనాచార్యునికి కొరడాతో ఛెళ్ళున చరచి
నట్లు అయింది. ఎంత దారుణం. స్త్రీ

ఆర్కే®

వారి మరిరెండు ఇన్స్టెంట్ మిక్సులు
పులిహోర * బిసిబేళె



ఆర్కే వారి జామూన్,
ఇడ్లీ, వడ, సాంబార్, రసం,
రవఇడ్లీ, జిలేబి, దోసె
ఇన్స్టెంట్ మిక్సులను
చవిచూశారు ఇంతవరకు.
ఇప్పుడు నోరూరించే
పులిహోర, బిసిబేళెలను
చేసి చూడండి క్షణంలో!

పంపిణీదార్లు :
కృష్ణా ఏజన్సీస్
288, ఎస్. బి. రోడ్,
విశ్వేశ్వరపురం
బెంగుళూరు - 560 004

ORKAY® THE FOOD TEMPTERS

మీ స్నానమునందు ఒక క్రొత్తదనము నిచ్చు

సబ్బు- **ప్రేమ్**

క్రొత్త

సుకుమారమైన మీ చర్మ సౌందర్యమునకు ప్రేమ్.
దీని పరిమళము స్వచ్ఛమైన నురగ మీ శరీరమును
ఆహ్లాదింపజేయును

మీ శరీరమునకు మృదుత్వమునిచ్చు సబ్బు-ప్రేమ్.

Imageads-M-1564



జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ

ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు.

భారతి

సాహిత్య మాసపత్రిక

తెనుగువారి సంస్కృతికి ప్రతిబింబం

విడి పత్రిక: రూ. 4/-

తిరుచరణాలు

హృదయం, స్త్రీ త్యాగం ఎంత అగాధమయినవో బోధపడింది. ఒక మగవాడు కొద్ది క్షణాలు సుఖపడితే స్త్రీ జీవితగమ్యమే ఆ క్షణంనుండీ మారిపోయింది. ఏమి ప్రకృతి యిది ? ?

"అలా వీలులేదు పద్మగంధీ ! నేను నీకు కావలసినంత డబ్బు యిస్తాను తీసుకువెళ్ళు. హాయిగా జీవించు."

"వెల కడుతున్నారా ?!"

"వెలయాలివి కనుక వెల కట్టడంలేదు. అవుసరానికి అడ్డుపడతానంటున్నాను."

"అవుసరమని నేను మిమ్ములను యాచించలేదే."

"నాకే అర్థమయింది."

"అలా అర్థం కావటంవల్లనే ఆడతనం అవమానించబడింది" అంటూ విచిత్రంగా నవ్వింది పద్మగంధి.

జైనాచార్యుని కళ్ళు కొంచెం కొంచెం తెరుచుకుంటున్నాయి.

"పద్మగంధీ ! నీవు ఆ బిడ్డను పెంచటానికి వీలులేదు."

"ఆడదాన్నే కాదు. ఇప్పుడు అమ్మ అనే పదాన్నికూడ అవమానిస్తున్నారు."

జైనాచార్యునికి గుండెలమీద సమ్మెటతో బాదినట్లు అయింది.

'పద్మగంధీ ! నామీద ఆనవేసి చెబుతున్నాను. నీవు ఆ శిశువును పెంచితే ఎప్పుడో ఒకప్పుడు నా పేరు బయటకు రాకపోదు. దయచేసి ఆ ప్రయత్నం మానుకో. లేకపోతే నేను ఇప్పుడే ఆత్మత్యాగం చేస్తాను. నాకు అలా అని మాట యివ్వు పద్మగంధీ !!" అంటూ విలపించసాగేడు.

తాను యిలా అక్రమంగా ప్రవర్తించేడన్న విషయం దేశమంతాపాకి ఉన్న తన అనుయాయులకు తెలిస్తే తన ఉద్యమానికి తిలోదకాలివ్వాల్సి వొస్తుందని ఆయన బాధ.

పద్మగంధి ఆయన చేతిలో చేయివేసి మరొక చేతితో కన్నీరు తుడుచుకుంటూ అన్నది "అలాగే స్వామి. నాకు శిశువు కలిగితే ఎవరికీ తెలియకుండా ఏకవీరాదేవికి సమర్పిస్తాను."

ఆ సంఘటన జరిగిపోయాక యిరవై సంవత్సరాలు ప్రవాస జీవితంలో ఎన్నో కఠినమయిన అనుభవాలను సంపాదించి,ఆంధ్ర మహా స్రామాజ్యానికి వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నడిపి ఎందరో అనుయాయుల్ని సంపాదించుకున్నాడాయన. ఈ వేళ మళ్ళీ అదే రామప్ప గుడిలో అదే ముఖమండపంమీద కూర్చోవటం విచిత్రంగా అనిపించింది ఆయనకు. వెళ్ళిపోవాలని ఉద్యుక్తుడు అవుతూవుండగా చీకటిలాంటి అడవిలోంచి ఒక అశ్వం దౌడు తీస్తూ కనిపించిందాయనకు.

పరిసరాల్లో రహస్యంగా పొంచి రక్షణ భారం వహిస్తున్న అనుయాయుల్ని కళ్ళతోనే హెచ్చరించి ఆయన కదలకుండా కూర్చుండి పోయేడు. ఆ యువకుడు అశ్వాన్ని వేగం తగ్గించి అడిగే వారందరికి తగు రీతిని సమాధానాలు చెప్పుకుంటూ వచ్చి జైనాచార్యుని ముందుకు వచ్చి చెంగున గుర్రంమీది నుంచి లాఘవంగా దూకేడు.

వొంగి నమస్కరించి లేచి నిలిచేడు. నిలువెత్తు మనిషి !

"ఓ ! నీవా ఆహవమల్లా! వెంకన్నదొరను కలిసేవా ?"

"అవున"ంటూ తలూపి వొచ్చి క్రింద మెట్టుమీద కూర్చున్నాడు ఆహవమల్లు. ఆంధ్ర సామ్రాజ్యానికి త్రిపురాంతకుడు ఎంతటి గొప్ప చారుడో విప్లవకారులైన జైనులకు అంతటి గొప్ప చారుడు ఆహవమల్లు ఒక్కడే! అందువల్ల జైనాచార్యుని దృష్టిలో అతనికి ప్రత్యేకమయిన గౌరవ ప్రతిపత్తులున్నాయి.

అక్కడి పరిస్థితులు ఏమిటి అన్నట్లు అతని ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూచేడు జైనాచార్యుడు.

"ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా అయినా పోరాటం తప్పదు. వైదికులు (వేదహితంగా జీవించేవారు) యజ్ఞం సంకల్పించారు. కృష్ణస్వామి యజ్ఞనకర్త. పరోక్షంగానే అయినా పోరు ఘోరంగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. శిల్పులను పంపమని వెంకన్నదొర కోరిక" అంటూ తాను తెలుసుకు వచ్చిన సంగతులు వివరించసాగేడు ఆహవమల్లు.

"అలాగా !" అంటూ సాలోచనగా తలూపి "శిల్పులెందుకట ?" అని ప్రశ్నించేడు జైనాచార్యుడు.

"కృష్ణస్వామి ఆశ్రమంలో శ్రీదేవుడని ఒక శిల్పి బసచేసేడు. యాగవేదిక నిర్మాణం అతనికి అప్పగించబడింది. అతడు వాఘరాతీరం దాకా వెళ్ళి వచ్చిన గొప్ప శిల్పి. అందుకు ప్రతిగా జైనసభలకు వేదిక నిర్మాణమూ, మహా ద్వారమూ నిర్మించాలని వెంకన్నదొర సంకల్పం. జనాకర్షణకు యిది అవుసరమ్ !" అంటూ విషయానికి తన సలహాను కూడా జోడించి చెప్పేడు ఆహవమల్లు.

జైనాచార్యునికి యిది యదార్థమే అనిపించింది.

"...... కాని సమయం చాలుతుందా" అంటూ తన సందేహాన్ని వెల్లడించేడాయన.

"అది మన చేతిలో వుంది. ఉండటానికి చాల సమయమే ఉన్నది" అన్నాడు ఆహవమల్లు.

"తథాస్తు" అంటూ లేచేరు జైనస్వామి.

9

ముత్యాలపల్లకి ముందుకుపోతోంది బోయీలు మోతబరువువల్ల కలిగే శ్రమను మరచేందుకు ఊతపదాలు అనుకుంటున్నారు పల్లకిలో ఉన్న వ్యక్తి మనసులో పరిపరివిధాలయిన ఆలోచనలు కలుగుతున్నాయి. ఆ ఆలోచ

నలవల్ల ఆమె ముఖంలో భీతి తాలూకు వివర్ణత కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. ఆమె సౌందర్య వతి. వయసురీత్యా ప్రౌఢ. కాని ఆమె కావాలనుకున్నప్పుడు ముగ్ధలా కనిపించగల చాకచక్యం కలది. జాణ.

ఆమె వెళ్లేపని చాల క్లిష్టమయినది. చారులుమాత్రమే చేయగల పని. అయినా సాహసంచేసి బయలుదేరింది. ముందు ఓరుగల్లు వెళ్ళాలి. ఆ తరువాతనే తానేమి చేయవలసిందీ నిర్ణయమౌతుంది. జైనాచార్యుని చహరా తీయాలి. అతడు ఎక్కువగా అడవులలో, కొండ గుహల్లో తలదాచుకుంటాడు. అనుచరులు అక్కడకు రాకపోకలు సాగిస్తూ వుంటారు. అతని చూపులు ఎల్లప్పుడు ప్రభుత్వం మీదనే ఉంటాయి. విప్లవం చెలరేగేలా చేయటానికి అవుసరమైన శక్తి సామర్థ్యాలను అతడూ సాధించేడు. అవకాశంకోసమే చూస్తున్నాడు.

ఆ పరిస్థితులు ఆరాతీసేందుకు అతని చారులు నగరంలో సంచరిస్తూ వుంటారు. వారిని కనుక్కొని వారిద్వారా అతని విలాసం సంపాదించాలి. ఓరుగల్లు సమీపిస్తున్నకొద్దీ ఆమె ఆలోచనలు ఆపి పరిసరాలను పరిశీలించటం ప్రారంభించింది.

ఓరుగల్లు ఇక అర్ధక్రోసుదూరంకూడలేదు.

ఆమె మేనా బోయీలను ఆగమని ఆజ్ఞాపించి మేనానుండి దిగింది. పరిసరాలకూ, ప్రకృతికీ తన అపురూపమైన లావణ్యంతో అక్కడ కాలుమోపిన ఆమె పద్మగంధి.

బోయీలకు పది కార్షాపణాలుయిచ్చి వారిని ఆమె అక్కడనుండే త్రిప్పి పంపివేసింది. దారికి యిరుప్రక్కలా జాగ్రత్తగా పరిశీలించుకుంటూ నడువసాగింది.

ఇక ఓరుగల్లు ఎంతోదూరం లేదనగా ఆమెకు దారిప్రక్కనే ఒక పొద కనుపించింది. అది నాగజెముడు చిల్లంగికంప పెనవేసుకుని ఎదిగిన పొద. లోపలకు వెళ్లటం చాల దుర్గమం. ఆమె అతి కష్టంమీద ఎలాగో దారి చేసుకుని లోపలకు వెళ్ళగలిగింది. అది ఎటు చూచినా పది అంగలదూరం విస్తరించివుంది. ఆమె దానిలోకి దారిచేసుకుని నాలుగు బారల లోపలకు వెళ్ళింది. ఇక అక్కడ ఒక మనిషి ఉన్నట్టు కనిపెట్టటం ఆ దారినపోయేవారికికాని, పొద ప్రక్కనే నిలబడి జాగ్రత్తగా పరిశీలించేవారికి గాని సాధ్యంకాదని ఆమె నిర్ణయించుకుంది.

అక్కడ కూర్చుని ఆమె తన వెంట తెచ్చుకున్న మూటలో నుండి బాగా మాసిన గుడ్డలు తీసి కట్టుకుంది. తన ముఖంమీద అలంకారాలన్నింటినీ తుడిచివేసి ఇంత మట్టీ, మసిబొగ్గూ కలిపి ముఖానికీ, చేతులకూ, వస్త్రాలకూ పులుముకుంది. తాను అంతకు ముందు ధరించిన విలువైన వస్త్రాలను మళ్ళీ మూటగా కట్టి, తనతో తెచ్చిన డబ్బులో కొంత తీసుకుని మిగిలింది ఆ మూటలో భద్రపరచింది. అప్పటికి ఆమె ఇహ లేచి వెలుపలకు రావటానికి ఉద్యుక్తురాలైంది.

ఆమె రెండడుగులు ముందుకు వేయగానే దారివెంట రెండు గుర్రాలు దౌడుతీస్తున్న చప్పుడు వినిపించింది. ఆమె ఊపిరి బిగబట్టి కదలకుండా వుండిపోయింది. ఆ గుర్రాలు రెండూ దాటిపోయాక తన వేషధారణని మరొకమారు పరిశీలించుకుని వెలుపలకి వచ్చింది. పొదలోపలకు వెళ్ళేందుకు తాను చేసినదారిని మళ్ళీ చిల్లంగి కంపతో మూసి బయలుదేరింది.

ఓరుగల్లు సువిశాలమయిన నగరం. ప్రధానమయిన వీధులలో అన్నిరకాల వస్తువులు విక్రయించేటందుకు ఎన్నో అంగళ్ళు ఉన్నాయి. అక్కడ జనసమ్మర్దం ఎక్కువ. మధ్యవీధిలోంచి రథాలూ, శకటాలూ, గుర్రపు రౌతులూ వెళ్ళుతున్నారు. ఇరు ప్రక్కల ఉన్న కాలిబాటలమీద ఉష్ణీషాలు రంగురంగులవి ధరించిన బాటసారులు వెళ్ళుతున్నారు. పురుషులూ, స్త్రీలూ యధేచ్ఛగా అరమరికలు లేకుండా ఎవరి పనుల మీద వారు పోతున్నారు.

అంగళ్ళలో బాగా సందడిగా ఉంది. కొన్ని కొన్ని అంగళ్ళలో పులితోళ్ళూ, లేడి, జింక చర్మాలూ, ఎలుగుబంట్ల చర్మాలు వ్రేలాడదీసి వున్నాయి. పులిగోళ్ళు అందంగా అమర్చి అలంకరణకు పెట్టి ఉంచారు. కొన్ని అంగళ్ళలో చిలుకలూ, పావురాలూ అమ్మకానికి ఉన్నాయి.

ఇవికాక పౌరుల నిత్యకృత్యాలకు అవుసరమయ్యే ఎన్నోవస్తువులు విక్రయించేశాలలున్నాయి.

చతుర్వర్ణాలవారికీ విచక్షణ చూపకుండా ఎవరి వీధులు వారికి ఉన్నాయి. అలా వుండటం వల్ల వృత్తి పనులకు బాగా సులువవుతుంది. వెలమదొరలు నివశించే వీధిలో కొన్ని యిళ్ళు బాగా పెద్దపెద్దవి ఉన్నాయి. కొన్ని యిళ్ళు ఖాళీగా వదలివేసి వున్నాయి. అవి బాటసారుల సౌకర్యార్ధం వెలమదొరలు కట్టించినవి. వాటిలో ఏ దిక్కూ మొక్కూ లేని అనాథలూ, తాత్కాలికంగా విశ్రాంతి తీసుకుని వెళ్ళే బాటసారులూ నివశిస్తారు.

ఒక పిచ్చగత్తెలా, దాదాపు ఉన్మాదినిలా ఉన్న పద్మగంధి ఆ ప్రదేశానికి వచ్చి ఒక అరుగు మీద చిరిగిన వస్త్రం ప్రక్కగా పరచి దానిమీద కూర్చుంది.

అది ఎత్తు అరుగుల ఇల్లు. ఆ ఇంట్లో ఎవరూ కాపురముంటున్న జాడలు లేవు. వెలమదొరలు ఆ యింటిని కేవలం బాటసారుల సౌకర్యార్థం వదిలివేశారు.

బాగా చీకటిపడింది.

పద్మగంధి తాను వచ్చినపని పూర్తిచేసుకోవటానికి అనువైన పథకాలను ఆలోచిస్తూ కూర్చుండిపోయింది. ఆ ఇంట్లోకి వచ్చిపోయే భిక్షకులనూ, బాటసారులనూ నిశితంగా పరిశీలిస్తూ కూర్చుంది. అప్పటివరకూ ఆమెకు ఎవరిమీదా ఎటువంటి అనుమానమూ కలగలేదు.

రెండవ ఝాము పూర్తికావచ్చింది. ఓరుగల్లు ప్రశాంత సుషుప్తిలో మునిగిపోయింది. పాంథశాలలో కూడ దాదాపు అందరూ నిద్రపోయారు. కీచురాళ్ళ ధ్వని తప్ప ఏ శబ్దమూ లేదు. అలా కొంతసేపు గడిచాక ఆ వీధి చివరలో ఏదో కలకలం వినిపించింది ఆమెకు. ఆ తరువాత కుక్కలు అరవటం వినిపించింది. దూరంగా అడుగుల చప్పుడు వినిపిస్తోంది. పద్మగంధి నిశ్శబ్దంగా ప్రక్కమీద ఒత్తిగిల్లి తాను చూడబోయే దృశ్యం కోసం కనులు విశాలం చేసి సిద్ధంగా ఉంది. అప్పుడు ఆ స్థితిలో ఆమెను



చూచినవారు ఆమెను భిక్షుకి అనుకోవచ్చు. లేక ఉన్మాదిని అనుకోవచ్చు.

కొంతసేపు ఆమె అలా నిరీక్షించాక ఆ అడుగుల చప్పుడు దగ్గర అయింది. ఒక సమున్నతకాయుడైన వ్యక్తి ఆ యింటి సమీపం లోకి వచ్చేడు. పరిసరాలను నిశితంగా పరిశీలించేడు. అరుగుమీదపడి ఉన్న ఆకారాన్ని గమనించేడు. కొంతసేపు ఆమెకేసి నిశితంగా చూచేక దగ్గరగా వొచ్చేడు. పద్మగంధి కదలకుండా పడుకుంది.

"ఎవరమ్మా నీవు" అడిగేడు. అతని కంఠం చాల గంభీరంగానూ, కఠినంగానూ ఉన్నది. పద్మగంధి పలకలేదు. ఇటునుండి అటుకేసి తిరిగి పడుకుంది.

"ఎవరు తల్లీ నీవు ?" మరింత సభ్యతగా దిగ్గరగా అడిగేడతడు. పద్మగంధి కళ్ళు తెరిచింది. వెర్రిగా అతడికేసి చూడటం ప్రారంభించింది.

ఆమె వైఖరిని నిశితంగా పరిశీలించి మళ్ళీ అన్నాడు.

"ఎవరు నువ్వు"

"నీలాగే పరదేశిని."

"ఏ వూరు ?"

"ఒక ఊరని ఏముంది ?"

తి రు చ ర ణా లు

"ఎక్కడకు వెళ్ళాలో"

"విధి ఎటు నడిపిస్తే అటు..."

"ఆడదానివి. అందునా ఒంటరి దానివి. ఎలా..."

"ఈ సృష్టిలోకి వొచ్చిన వారంతా ఒంటరిగానే వొచ్చారు. వెళ్ళేటప్పుడూ ఒంటరిగానే పోతారు. నీవు జాగ్రత్తగా పరిశీలించుకోగలిగితే బ్రతికినంతకాలమూ కూడ నీవు ఒంటరి వాడివనే తెలుసుకోగలుగుతావు. ఆడామగా తేడా ఏముంది ? అందరూ ఒంటరివారే ! ఎవరి దారి వారిది. నీ దారి నీవు చూచుకో."

"చాల గొప్ప విషయాలే చెప్పావులే ! తత్వశాస్త్రంలో పండితురాలివా ? లేకపోతే పిచ్చిదానివా ?"

పద్మగంధి పకపకా నవ్వింది.

"ఇంతకూ నా విషయం నీకెందుకు ? నువ్వెవరు ?"

"అయితే తెలిసింది. నువ్వు ఓరుగల్లుకు చాల క్రొత్త."

"ఎలా చెప్పగలుగుతున్నావు ?"

"నన్ను పట్టుకుని నువ్వెవరు అని అడిగావు కాబట్టి...?"

"ఓరుగల్లు వొచ్చిన వారందరికీ నువ్వు తెలుస్తావా ? అంత గొప్పవాడివా నువ్వు ?"

"ఓరుగల్లు వొచ్చిన వారందరికీ కాకపోయినా పాంథశాలల్లో పడివుండే వారందరికీ నా పేరు తెలుస్తుంది."

"మరి నాకింతవరకూ తెలియనేలేదు...?"

" తెలుసుకుంటావు " అంటూ అతడు చరచరా అడుగులు వేస్తూ పాంథశాలలోకి వెళ్ళేడు.

అతడు లోనికి వెళ్ళగానే పాంథశాలలో కలకలం బయలుదేరింది. ఒకర్ని ఒకరు పిలుచుకుంటూ హెచ్చరించు కుంటున్నారు. అతని మాటలు గంభీరంగా వినిపిస్తున్నాయి.

"త్వరగా కానివ్వండి. నేను వెళ్ళిపోవాలి."


"ఎవరూ ? ఎవరది" అంటూ తొందర పడుతున్నారెవరో.

"గోపాల దేవుడొచ్చేడు. త్వరగా యిచ్చి పంపండి" అన్నారెవరో.

"ఏమిటా ఇచ్చేది ?" వెటకారంగా ప్రశ్నించేరెవరో.

"అరవకు. అన్యాయమైపోతావు" మరో గొంతు హెచ్చరిక.

"ఎందుకట ?"మొదటి వ్యక్తి మరింత రెచ్చిపోయి అడిగేడు.



''గోపాలదేవుడికి పన్ను కాదని ఎవరు బ్రతికి బట్ట కట్టేరు ?''

''అతడి కెందుకట్టాలి పన్ను. అతడేమి యీ దేశానికి ఏలికా ?'' అంటూ సాగదీసాడు మొదటి వ్యక్తి.

అంతే. ఆ తరువాత ఏవో శబ్దాలు, కొట్టు కోవటం, ఏడుపులూ వినిపించాయి.

''ఎదురు మాట్లాడ దలుచుకున్నవాళ్ళు యింకెవరయినా ఉన్నారా?'' రొప్పుతూ అడిగేడు గోపాలదేవుడు.

పాంథశాల యావత్తూ నిశ్శబ్దమై పోయింది.

''ఆడదాని పరిపాలనను తలవొంచి అనాథల్లా బ్రతుకుతున్న మీకు పౌరుషమా? మారు మాట మాట్లాడితే ప్రాణాలేపోగలవు. తియ్యండి'' అంటూ ఉరిమేడు గోపాలదేవుడు.

ఆ భిక్షుకులూ, బాటసారులూ తలాకాస్త సమర్పించుకున్నారు. గోపాలదేవుడు కల్లుపాకల కేసి వెళ్లిపోయేడు.

ఇదంతా దూరంనుండి గమనిస్తున్న పద్మగంధికి మనసు వికలమయింది. బహుశా యిది జైనులపని అయివుండవచ్చు. సువిశాలమైన ఆంధ్ర మహాసామ్రాజ్యంలో ఒక సామాన్య దోపిడిదారుడిని అరికట్టే శక్తి రాణికి లేక పోయిందా ? అతడి వెనుక ఏదో పెద్ద శక్తులు వుండివుంటాయి. రాణినిగూర్చి ఇంత బహిరంగంగా వ్యాఖ్యానించి మాట్లాడగలిగాడంటే దాని వెనుక ఏదో కుట్ర ఉంది అని ఆలోచిస్తోంది.

''అమ్మా ! లోపల కావలసినంత జాగా ఉండగా అరుగులమీద ఉండిపోయేవెందుకు ?''

పద్మగంధి ఉలికిపడి కళ్ళెత్తి చూచింది. అతడు పొడగరి, ఆజానుబాహువు, విశాలమైన రొమ్ము, గుండ్రని బుజాలతో ''మగధీరుడే'' అనిపించేడు.

''నువ్వెవరు నాయనా ! మరొక పరాక్రమ శాలివా ?'' వ్యంగ్యంగా మాట విసిరింది పద్మగంధి.

''నేను పరాక్రమశాలిని అవునా ? కానా ? అనే విషయం సమయం వొచ్చినప్పుడుకదా తేలుతుంది. అయినా మరొక పరాక్రమశాలివా అని అడగటంలో మీ ఉద్దేశ్యం వేరే ఉండిఉంటుంది. యింతకుముందు యిక్కడకు మరొక పరాక్రమ శాలివొచ్చేడా ?'' అడిగేడతను.

''అవును'' జరిగింది యావత్తూ పూస గ్రుచ్చినట్లు వివరించింది పద్మగంధి. ''అలాటి పరాక్రమం చూపేదెందుకే నువ్వూ వొచ్చేవేమో అనుకున్నాను'' అంటూ ముగించింది.

అప్పటికే అతని ఊర్పులు దీర్ఘాలయ్యాయి. కళ్ళు విశాలమై నిప్పులు కురుస్తున్నాయి.

''అతడు ఎటు వెళ్ళేడు ?'' రోషంగా అడిగేడు.

''అతడు ఇటు వెళ్ళేడు. కాని యింతలో రావచ్చు.'' అంటూ దారిచూపింది పద్మగంధి.

''అతడు రావొచ్చుననే విషయం నీవెలా చెప్పగలవు ?''

''కల్లు పాకలకేసి వెళ్ళినవాడు కాంతల పొందుకోసం రావచ్చునని ఊహించాను.''

''మగ జాతిని చాల చక్కగా అర్థం చేసుకున్నావు.'' పద్మగంధి తనలో తాను ముసిముసిగా నవ్వుకుంది. ''మగవాళ్ళ బలహీనతలు ఏమిటో అవి ఎప్పుడు ఎలా పడగ విప్పుతాయో వేశ్యనయిన నాకు కాకపోతే మరెవరికి తెలుస్తుంది'' అనుకుంది మనస్సులో.

పైకి తేలికగా నవ్వింది అతనికి వినిపించేలా.

''అమ్మా ! అయితే అతడు వొస్తాడని తెలిసి కూడా నువ్వు యిలా ఒంటరిగా వెలుపలే ఎందుకుండిపోయావు ?'' అడిగేడు.

పద్మగంధి నవ్వి వూరుకుంది.

''అమ్మా ! నిన్ను చూస్తే చాల ధైర్యం కలదానివిలా ఉన్నావు. కాని ఆ వొచ్చేది తాగిన మగివాడు. అతడిది పశుప్రవృత్తి'' అన్నాడు.

''తాగిన మగవాడినే తేలికగా ఆడించవొచ్చు. అయినా పరదేశీ నువ్వుండగా నాకేమిటి భయం'' అన్నది.

''అయితే నన్ను నీవు విశ్వసించావన్న మాట ?''

''అన్నమాటేమిటి ? ఉన్నమాటే !''

''ఎలా చెప్పగలవు ?''

''నీ మాటల తీరుబట్టి గ్రహించాను.''

''ధైర్యవంతురాలివే కాదు. తెలివికలదానివి కూడ.''

''పొగడ్తలకేమి కానీ పరదేశీ ! ఆ వొచ్చేది ఎవరో చూడు. గోపాలదేవుడు కాదూ.''

''కావొచ్చు. తూలుతూ నడుస్తున్నాడు.''

''మరి పారిపోవెందుకని.''

''నిన్ను నేను అడగవలసిన ప్రశ్న నన్ను నీవు అడుగుతున్నావు.''

''బుద్ధిశాలివే! అతడిని ఎదిరించదలచావా?''

''ప్రయత్నించి చూస్తాను.''

''అయితే కనిపించకుండా ప్రక్కన దాక్కో'' అంటూ హెచ్చరించింది పద్మగంధి. అతడలాగే చీకటి నీడల్లోకి జారిపోయేడు.

''పిల్లా నువ్వు పన్నుకట్టేవా?'' వొస్తూనే విలాసంగా అడిగేడు గోపాలదేవుడు పద్మగంధి ప్రక్కనే కూర్చుంటూ.

''పన్నా ? ఎవరికి ? ఎందుకు ?''

''ఎవరికో ఎందుకు ? నాకే !''

''నా దగ్గర డబ్బు లేదు.''

''డబ్బు లేదా ! అహహ పిచ్చిదానా. అందమయిన ఆడపిల్లవు. డబ్బే యివ్వాలని ఏముంది. ఉన్నదేదో యిచ్చుకో. సర్దుకుపోతాను.''

పద్మగంధి చివ్వునలేచి అతని చెంప మీద ఒకటి ఇచ్చింది.

''ఈవేళకు ఇంతటితో సర్దుకుపో'' అన్నది.


''ఎంత ధైర్యం'' అంటూ లేచాడు గోపాలదేవుడు. అతని మాటా అడుగూ తడబడు తున్నాయి.

''నిన్ను కొట్టేందుకు ధైర్యం కూడా కావాలా ?'' ఎదిరించి అడిగింది పద్మగంధి తొణుకు బెణుకు లేకుండా.


''ఇంతవరకూ ఈ ఓరుగల్లు పాంథశాలల్లో నన్ను ఎదిరించిన వాళ్ళు లేరు. నీకు శని రోజులు దాపురించి నువ్వు నన్నిలా చేసేవు'' అన్నాడు గోపాలదేవుడు. అమాంతం ఆమెమీదకు ఉరికేడు. పద్మగంధి లాఘవంగా ప్రక్కకు తప్పుకుంది. అతడు అరుగుమీద బోర్లాపడిపోయి బాధగా మూలిగేడు.

మూతిపళ్ళు విరిగేయి కాబోలు నోటి నుండి రక్తం కారసాగింది. అతడు నోటికొచ్చినట్లు అరుస్తూ లేచాడు. అరుగుమీది నుంచి దిగి చుట్టుప్రక్కల వెదికేడు. ప్రక్కనే ఓ పెద్ద బండరాయి కనిపించింది. రెండు చేతులతో బలవంతంగా లేపి దాన్ని పద్మగంధి మీదికి విసర బోయేడు...


(ఇంకా ఉంది)



వ్యక్తిగతం



శ్రీమతి మేనకా గాంధీ తమ కొత్త రాజకీయ పార్టీ 'రాష్ట్రీయ సంజయ్ మంచ్' స్థాపనకి ప్రధాన కారణం ఈ ఏడాది మధ్యంతర ఎన్నికలు జరగగలవన్న నమ్మకమేనని అన్నారు! యుద్ధ ప్రాతిపదికన్పై, ఎన్నికలలో పోటీ చెయ్యడానికి, తమ పార్టీ రంగాన్ని సిద్ధం చేస్తోందని ఆమె అన్నారు ...



హరాల్డ్ వాషింగ్టన్ ఇటీవలే అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని అతి ముఖ్యమయిన మహా నగరం చికాగోకి మేయర్‌గా ఎన్నిక అయ్యారు. విశేషం ఏమిటంటే ఆయన తెల్లజాతివారుకాదు, నీగ్రో లేదా నల్లజాతికి చెందినవారు. చికాగోలో 40 శాతం నీగ్రోలు ఉన్నారుట. మోటారుకారుల తయారీ కేంద్రమయిన డెట్రాయిట్‌లో వీరి శాతం 60. ఇక వాషింగ్‌టన్ (రాజధాని) లో నల్లవారి శాతం 70. ఈ నగరాలలోనే కాకుండా లాస్ ఏంజెలెస్, న్యూ ఆర్లియన్స్, అట్లాంటా, ఓక్‌లాండ్, న్యూయార్క్, బర్మింగ్‌హామ్, రిచ్‌మాండ్ (అన్నీ 2 లక్షల పయిన జనాభా కల నగరాలు) లలో కూడా నల్లజాతివారే మేయర్‌లుగా ఉంటున్నారుట ...



మెహమెట్ ఆలీ అగ్కా దౌర్జన్యవాది. పోప్ జాన్ పాల్‌ని తుపాకితో కాల్చాడు. అతనిని ఈ పని చెయ్యటానికి ప్రేరేపించిన వారెవరు? బల్గేరియా దేశంలో కొందరు, అని విచారణలు తెలుపుతున్నాయిట. బల్గేరియావారి వెనక ఎవరు? రష్యా గూఢచారి సంస్థవారు, అని పారిస్‌లో బల్గేరియా రాయబారి కార్యాలయంలో పనిచేస్తూ ఉండిన ఇమోర్డాన్ మాంతరోవ్ అనే అతను అంటున్నాడుట. ఈ వివరాలని న్యూయార్క్ టయిమ్స్, టయిమ్స్ పత్రికలు ప్రచురించాయి ...

వారఫలం

3-6-1983 శుక్రవారం మొదలు 9-6-1983 గురువారం వరకు

♈ మేషం: సహజంగా మీరు శాంత స్వభావులు. ఈవారం మరీ శాంతంగా, ధైర్యంగా వ్యవహరించ వలసిన సందర్భాలుంటాయి. ఒకానొక విషయంలో మీ మాటకు విలువ పెరిగి మీకు అనుకూలత చేకూరు తుంది. మీ రాశి ఈవారం ఉపయోగ దాయకం. స్త్రీలకు: సుఖ శాంతులు, ఆనందోత్సాహము లుంటాయి.

♉ వృషభం: మిత్ర సహాయ మున్నది. కీర్తిప్రతిష్ఠలు పెంపొందుతుంది. రాజకీయంగా మేలు చేకూరుతుంది. పరాయి వారు మీ మీద ఏదో కారణంగా ధ్వజం ఎత్తనున్నారు. ధనవంతుల మూలంగా ఏదో విధంగా మేలు చేకూర గలదు. స్త్రీలకు: సినీ రంగంలో, రంగస్థలంలో సదవకాశాలు లభిస్తాయి.

♊ మిధునం: ధనాదాయ మున్నది. కళా రంగ ఖ్యాతి అతిశయింప గలవారం. నలుగురిలో పేరు ప్రతిష్ఠలు అమరుతాయి. విద్యా వ్యాసంగం నిమిత్తమై చాలమంది దూర ప్రాంతాలకు ప్రయాణించే అవకాశ మున్నది. స్త్రీలకు: వృత్తి ఉద్యోగాలలో వికాసం కనిపిస్తుంది. అప్రయత్న ధనాదాయ మున్నది.

♋ కర్కాటకం: గత కొన్ని వారాల కన్నా, ధనాదాయ విషయంలో, ముఖ్యంగా అప్పులు వసూలు కావటంలో, వ్యాపారం క్రమానుగతంగా జరిగి పోవుటకు అవకాశమున్నది. అధికారులననుసరించి అన్ని రంగాలలో పనులు కావటం శ్రేయోదాయకం. స్త్రీలకు: నగలు, విలువగల వస్త్రములు సేకరించు కొనుటకు అవకాశం గలవారం.

♌ సింహం: అన్ని విధాలా యిబ్బంది పడ్డాం మరి ఈవారం ఎలా ఉంటుందో అనుకొన్నారుగా! వ్యాపారానుకూలత, వ్యవహార దక్షత, ప్రజా రంగంలో పర్యాను కూలత, సత్కారాలు, బహుమానం గ్రహించే అవకాశాలు, యిత్యాదులు ఏర్పడ నున్నవి. స్త్రీలకు: ఉద్యోగ రీత్యా చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలు తెలిసికోగలరు.

♍ కన్య: ఆదరణకు, ఆదాయానికి, బంధు మిత్రుల ఆప్యాయతకు, ప్రజా రంగంలో మన్ననకు, మిత్ర సహాయానికి, బంధువుల ఆదరణకు అనుకూలత చేకూర్చగల వారం. స్త్రీలకు: స్థిర చరాస్తులందు పెంపు, చేసిన ప్రయత్నాలు ఫలించటం, వాళ్లు రీతులా ఆనందం లభించటం గమనించనున్నారు, ఉత్తమ ఫల దాయక వారమే.

♎ తుల: ఆలోచనారహితంగా మీరే పనులు చేయటంలేదు. అయినా త్వరగా వ్యవహారంలో ముందుకు నడపటం ఏమంత మంచిది గాదు. రాశియందు 'శని' గ్రహం స్థితుడు, ఆరోగ్యం కూడా జాగ్రత్తగా చూచుకోవాలి. స్త్రీలకు: సంఘంలో కీర్తి తెచ్చుకొనుటకు, ఉద్యోగంలో పై మెట్టు ఎక్కుటకు అనుకూలం.

♏ వృశ్చికం: మీ సాహసం, ధైర్యం, విజ్ఞానం, మీకు అన్ని రంగాలలో మేలు చేకూర్చ గలదు. ముందడుగు వేయటం ఎంతైనా శ్లాఘించ దగిన పని. పరులకు మేలు చేయుట ధ్యేయంగా గల మీరు మరొక అడుగు ముందుకు పోతారు. స్త్రీలకు: స్వకార్యాచరణమున కన్న సంఘ వ్యవహారాలందే దృష్టి నిలుపుతారు. అన్ని విధాలా లాభ దాయకమే నని గ్రహించాలి.

♐ ధనుస్సు: పట్టుదలతో ఒకానొక కార్యం వారాంతానికి సాధించ గలుగుతారు. అవకాశవాదులను దగ్గర చేర్చకండి. పోయిన వస్తువులను గూర్చిన భోగట్టా తెలుస్తుంది. వ్యాపారంలో ఎలాంటి ఒడిదుడుకులు రావు. స్త్రీలకు: వస్త్ర సేకరణకు, నూతనోద్యోగావకాశాలకు అనువైన వారం.

♑ మకరం: ఆశయం సిద్ధిస్తుంది. వ్యాపారాన్ని మెరుగు పరిచే పరిస్థితులు ఏర్పడ నున్నవి. కొందరకు సాహితీ పరంగా సదవకాశాలు లభిస్తాయి. వ్యాపారం సానుకూలమయ్యే వారంగా భావించాలి. స్త్రీలకు: నూతనోద్యోగం చాలమందికి సిద్ధించ వచ్చు. క్రొత్త బట్టలు కొనే అనుకూలత కూడ గలదని గ్రహించాలి.

♒ కుంభం: అవసరాలకు చాలినంత ధనం కూడటం, అనుకొన్న పనులు సానుకూలం కావటం, దూరదేశాలకు ప్రయాణించే అవకాశం కలగటం, శుభ కార్యానుకూలత కలగటం చెప్పదగిన అంశాలు. స్త్రీలకు: ఉద్యోగంలో పై అంతస్థులందుకొనే అవకాశం, ఆదాయం సంభవించే వారం.

♓ మీనం: మీకు చిరకాల వాంఛ నెరవేరుతుంది, మీరు నూతన వస్తువులు సేకరించుకో గలరని, మీ కుటుంబంలో శుభ కార్య ప్రాప్తి కలుగ గలదని చెప్ప వచ్చు. స్త్రీలకు: అధికారుల ఆదరణ, సాహిత్య రంగాన మేలు సంభవించే అవకాశం చాలమంది విషయంలో చెప్పదగిన అంశాలు, గ్రహించాలి.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి


GOPI
KITCHEN MACHINE
భారత దేశంలో
ఏకైక ఆహార
తయారీ సాధనం
ఇందువలన తతిమ్మా మిక్సీచర్లు
గ్రైడర్లు 19 శతమానం పరికరాల్లా
తయారయ్యాయంటే ముమ్మాటికి
నిజం
ఎన్ని సంవత్సరాలు గడచినా
శ్రమరహితమైన సేవ నివ్వగలదు
గోపీ పరిపూర్ణ వనరులుగల ఏకైక వంట యంత్రం.
ఇందుకు కారణం నేడు లభించే యంత్రములందు
9 ప్రత్యేక జాడీలను జోడింపుగల ఆహార తయారీ
విధానమందు ఇదొక్కటే ఈ తెగకు చెందినది
అందువలన మీ కాఫీ వెల్లుల్లిపాయల వాసనరాదు
మీ ఇడ్లీలు కాఫీ వాసనవచ్చుటకు సాధ్యం లేదు
మీరు పదునైన బ్లేడుల కోసం వెతికే శ్రమ
ఇందువలన తప్పుతుంది
దీని కార్యక్షమతను నేరుగా ఉచితంగా చూచి పరీక్షించ
దానికి మీ సమీపంలోగల మా డీలర్లను అడగండి
60 నిమిషాల కాలం నిర్విరామంగా పనిచేస్తుంది
450 వాట్ శక్తిగల మోటార్
తుప్పులేని, మారుటకు 1.5 లీటర్ సామర్థ్యంగల పాత్రలు
ఐ ఎస్ గుణ నియంత్రణ సంఖ్య 4250-1967కు అనుగుణంగా ధృవీకరించబడింది
9 జోడింపులు - ప్రతియొక్క తయారీకి ప్రత్యేకంగా ఒక్కొక్కటి
జీవితకాలమంతా ఉచిత సేవ ఒక సంవత్సరం గ్యారంటీ కాగా
జీవితకాలమంతయూ ఉచిత సేవ
ఆంధ్ర ప్రదేశ్ మరియు కర్నాటక రాజ్యములందు అన్ని
ప్రముఖ డీలర్లవద్ద లభించును.
గోపి:-అన్న పేరు మేలిమి రకానికి ద్యోతకం
ఇది విశ్వమంతటా వ్యాపకం
ఆంధ్ర ప్రదేశానికి ఏకైక పంపిణీదారులు:
మౌర్య సేల్స్
6-2-992/3 రహబర్హోస్ అపార్టుమెంట్ ఎదుట
ఖైరత్ బాద్ హైదరాబాద్ - 500 004

మొండివాడు

- పాలడుగు వెంకటేశ్వరరావు



ఈ రోజుల్లో ఇంజనీరింగు కాలేజీలో సీటు రావటమంటే, సొల్లు కబుర్లు చెప్పినంత సులభం గాదు. కుటుంబరావు ఇంటర్మీడియట్ ఫస్ట్ క్లాసులో పాసయాడు. గ్రూపులో తొంభయి శాతం పైగా కూడా మార్కులు తెచ్చుకున్నాడు! ఎంట్రెన్సు పరీక్ష రాసాడు. ర్యాంకూ తెచ్చుకున్నాడు. అయినా, స్టేటులో అతనికి సీటురాలేదు! సుమారు మూడు నెలలపాటు భూషయ్య పడిన ఆరాటం, ఆ విధంగా నీరుగారి పోయింది! అంత మాత్రానికే భూషయ్య, తాటాకుల మంటలాగా, చల్లబడిపోలేదు. కొడుకున్తీసుకుని బెంగుళూరు వెళ్లాడు. మద్రాసు వెళ్ళొచ్చు. మణిపాల్ వెళ్లాడు. గుల్బర్గా వెళ్లాడు. టయిమయిపోయిందనీ,ఎడిష్మన్సు క్లోజు చేసామనీ చెప్పారు వాళ్ళు. కాని అంతటితో వదిలిపెట్టేరకం గాదు భూషయ్య. ఈవళాన సరాసరి బళ్ళారి వెళ్ళాడు. అక్కడ ముప్ఫయిఅయిదు వేలు కట్టి, కొత్తగా కట్టిన ఇంజనీరింగు కాలేజీలో, కొడుకును చేర్చిగానీ, ఇంటికి రాలేదు! అటువంటి మొండిమనిషి భూషయ్య!

కుటుంబరావుది అంతా తల్లిపోలిక. ఖర్చు పెట్టటంలో అతన్ది పెద్ద చెయ్యి. మొదటి సంవత్సరం చదువు ముగించేసరికి అతని ఖర్చు పది వేలదాకా ప్రాకింది! అయినా, అవేమీ ఏ మాత్రం లెక్కపెట్టలేదు భూషయ్య. ఎంత ఖర్చయినా సరే, కొడుకు ఇంజనీరు కావటమే అతని ధ్యేయం.

అంతవరకూ ఏ తకరారూ లేదు. ఆ తరువాతే మొదలయింది గ్రంథం!

ఆ సంవత్సరం, దసరా సెలవులకి, కుటుంబరావు, కడవకల్లు కోటయ్యగారింటికి వెళ్ళి వచ్చాడు. దసరా సెలవులు ఇరవై రోజులయితే, అందులో పదిహేను రోజులు, కుటుంబరావు, అక్కడ్నే గడిపి రావటంతో, భూషయ్యలో అనుమాన బీజం మొలకెత్తి, అది పిశాచి రూపం ధరించింది.

సదరు కడవకల్లు కోటయ్య, భూషయ్య ధర్మపత్ని శేషమ్మకి, స్వయానా అన్నగారవుతాడు. పదిహేనేళ్ళ ప్రాయంతో, రెపరెపా ఎదిగివస్తూ, అందాల బొమ్మలాగా, రూపు దిద్దుకుంటున్న రాజ్యం, అతని కూతురు. ఆమెవి, చేపల్లాంటి పెద్ద పెద్ద కళ్ళు! కొనదేలిన సంపెంగపువ్వులాంటి నాసిక! ఎర్రని నోరూరించే పెదాలు! దానిమ్మ గింజల్లాంటి పలువరస! నునుపుదేలి కొరుక్కుతినాలనిపించే చంపలు! కుదుమట్టమయిన ఆకర్షణీయమయిన శరీరాకృతి!

భూషయ్య అనుమానంలో నిజం లేకపోలేదు!

కుర్రవాడు ప్రేమలో పడ్డాడు. అమ్మాయికీ ఇష్టమే!

ఈ సంగతి కోటయ్యకీ, అతని భార్యకీ ఇష్టమే. ఆ మాటనే ఆ మధ్యన కోటయ్య, శేషమ్మతో ప్రస్తావించాడు. ఆమె తక్షణం తన అంగీకారం తెలియజేసింది. కాని— తుది నిర్ణయాన్ని పార్టీ హైకమాండ్‌తోనే చర్చించి, తేల్చుకోవలసిందిగా సూచించింది. కడవకల్లు కోటయ్య గుండెల్లో రాళ్ళు పడ్డాయి. పార్టీ హైకమాండ్ భూషయ్యంటే, సామాన్యుడు గాదు.

మొదటలో భూషయ్యకీ, ఏమీ లేకపోయినా, ఆ తరువాత రకరకాల వ్యాపారాలు చేసి, తన తెలివి తేటలతో బాగా పైకి వచ్చి, ఈనాడు మంచి స్థితిపరుడయినాడు. ఏమంత ఆస్తిపాస్తులు లేని కోటయ్య అంటే, అతనికి చిన్నచూపు. అసలు ఆ చూపుకే కోటయ్య కొండలా క్రుంగిపోయి సగమయిపోతాడు. ఇంత భూషయ్య, నోరు తెరిస్తే చాలు! కోటయ్య గజగజలాడుతాడు. అది నోరుగాదు. అమెరికావాడి ఆయుధాగారం. ఏమీ లేకపోయినాసరే, గాలిని పోగుచేసి, తిట్టిన తిట్టు తిట్టకుండా, అరగంటపాటు తిట్లవర్షాన్ని కురిపించి, ఎదటివాడ్ని కుదేలు చేయగల శక్తి, భూషయ్య నోరుకున్నది! ఆ అనుభవం కోటయ్యకి గతంలో చాలాసార్లు అయింది. ఆ కారణంగా కోటయ్యకి, బావగారంటే సింహస్వప్నమే!

అందువలన, కోటయ్య ఆ విషయంలో భూషయ్యజోలికి పోకుండా, కుటుంబరావుతో ప్రస్తావించాడు, తెలివిగానే. ఎంత లేకపోయినా ప్రాక్టీసులేని లాయరనిపించాడు.

'దాన్దేముందిలే మామయ్య! మేనరికాన్ని నాన్న

మాత్రం ఎలాక్కాదంటాడూ ?'' అన్నాడు కుటుంబరావు.

'మీ నాన్న సంగతి నీకు తెలీదురా బాబూ ! ఆయన మొండివాడు. పట్టి డబ్బుమనిషి. లక్షలు లక్షలు కట్నం కావాలంటాడు. ఆ లక్షలు నేనెక్కడ తెచ్చి ఇచ్చేదీ ?'అన్నాడు కోటయ్య.

'మీ రాజ్యమే, నాకు పెద్ద కట్నం. నాకింకేమీ కట్నకానుకలు అక్కర్లేదు. నేను రాజ్యాన్ని తప్ప ప్రపంచంలో వేరెవర్నీ పెళ్ళి చేసుకోను. నామాట నమ్ము' అన్నాడు కుటుంబరావు, భరోసాగా.

'సరే. నీ మాటని నేను నమ్ముతానయ్యా ! నీ దొడ్డ మనసుని అభినందిస్తున్నాను కూడాను. కానీ, మీ పూజ్యుడయిన నాన్నను ఎల్లా ఒప్పిస్తావూ ? ఆ సంగతి చెప్పు నాకు.' అని కోటయ్య రెట్టించి అడగ్గా, 'బాగా ఆలోచించి ఏదో ఒకటి, చేద్దాంలే' అని అక్కడితో ఆ ప్రస్తావన ఆపేసాడు కుటుంబరావు.

ధీమాగా అలాగ అన్నాడేగాని, కుటుంబరావుకీ, లోపల గుబులుగానే వుంది ! ఏం చెయ్యాలా, అని రాత్రింబవళ్ళు ఆలోచించాడు. కంటిమీద సరయిన నిద్ర కరువయింది. భోజనం సహించకపోయింది. చిక్కిపోయి కర్రలాగా అయ్యాడు. చంపలు లోతుకు తోసుకునిపోయాయి.

'అయ్యో! అయ్యో! ఆ తిండేవిట్రా ? ఏమయిందీ నీకూ ? సరిగ్గా అన్నం తినవు ! ఎందుకురా నాన్నా, అల్లా అయిపోతున్నావు ?' అంటూ గోల బెట్టింది శేషమ్మ కొడుకుతో.

'నేను శుభ్రంగా, సుష్టుగా భోజనం చేయాలని, నిజంగా కోరుకుంటున్నావా ?– అమ్మా నువ్వు ?' అని అడిగాడు కుటుంబరావు, విచారంగా.

'ఏం ప్రశ్నరా అదీ ? తన బిడ్డ సంతోషంగా వుండాలనీ, తృప్తిగా కడుపునిండా అన్నం తినాలనీ, ఏ తల్లి కోరుకోదురా ?!'– లబలబలాడింది శేషమ్మ.

'అయితే ఒక పని చెయ్యి.'

'ఏం చెయ్యమంటావు ? నువ్వు ఏమడిగినా క్షణాలతో చేసేస్తాను.'

'నేను రాజ్యాన్ని పెళ్ళిచేసుకోవాలని నిశ్చయించుకున్నాను. ఈ విషయం నాన్నతో మాట్లాడి సెటిల్ చెయ్యి. కాదంటే నేను నిద్రాహారాలు మానేసి చచ్చిపోతాను, అంతే.' అన్నాడు కుటుంబరావు.

ఆ రాత్రే భూషయ్యకి అంతా సవిస్తరంగా చెప్పింది శేషమ్మ.

అది వింటూనే ప్రక్కమీద నుంచి ఎగిరి, ఆంజనేయుడి వలె, గంతేసాడు భూషయ్య. కోపంతో బుసలు గొట్టాడు. కళ్ళు ఎర్రగా అగ్నిగోళాల్లాగా అయ్యాయి.

'ఒసే! నీ అన్న వట్టి దొంగ. పిరికి పంద. కుర్రాడ్ని మాయలోపెట్టి వలలో పడవేసుకున్నాడు. అటువంటి దుర్మార్గుడ్ని నేను ఇంత వరకూ చూడలేదు.' అని నిందించాడు భూషయ్య.

'నన్ను అంటే అన్నారు గాని, మా అన్నయ్యని అంటే వూరుకునేది లేదు.' అంటూ శేషమ్మ ఎదుర్కొంది. మొహం ఎర్రగా చేసుకుంది.

దాంతో, భూషయ్య నిప్పులు తొక్కిన కోతిలాగా అయ్యాడు.

'ఇదిగో. ఇదే చెప్తున్నాను నీకు ! ఇక నుంచీ నా దగ్గర ఆ ప్రస్తావన తీసుకురాకు. వెంటనే, నీ ముద్దుల కొడుకుకు నా మాటగా చెప్పు. వాడికి తండ్రిమీద ఏ మాత్రమయినా అభిమానం అనేది వుంటే, నామాట వింటాడు; నా గౌరవం నిలువుతాడు. ఆ లఫంగి కోటయ్య ...'

'అదిగో ఆమాటే అనవద్దనేది !' తీవ్రంగా హెచ్చరించింది శేషమ్మ.

'సరే. అలాగే. ఆ కోటయ్య మాయలోపడి, వాడు నిజంగా నా కొడుకే అయితే నాకు ఎదురు తిరగడు. నా కంఠంలో ప్రాణం వుండగా, ఈ పెళ్ళి జరగదు అర్థమయిందా ?' అని ఖండితంగా చెప్పాడు భూషయ్య. ఏడ్చి, ముక్కు చీదుకుంది శేషమ్మ.

ఈ విషయాన్నంతా ప్రక్క గదిలోంచి వింటూ వున్న కుటుంబరావు ఆవేశంతో పళ్ళు పట పట కొరికాడు.

రెండో సంవత్సరమూ, మూడో సంవత్సరమూ గడిచాయి, కుటుంబరావు ఇంజనీరింగు చదువు. కుటుంబరావుకి సంబంధాలు రావటం మొదలయింది. పారుపూడి వాళ్ళు రెండు లక్షలు కట్నం ఇస్తామన్నారు. జొన్నపాడు వాళ్ళు మూడు లక్షలు ఇస్తామని కబురు చేసారు. మండపేటలో ఒకరు మూడున్నర లక్షలు ఇస్తామంటున్నారని కబురు వచ్చింది. ఎంతగానో ఆనందిస్తూ – ఆ సంగతి శేషమ్మతో సంప్రదించ బోయాడు భూషయ్య.

'నాకేం తెలియదు.'అని ఖచ్చితంగా చెప్పేసింది శేషమ్మ; ముక్కు చీదుకుంది.

ఆ వేసవి సెలవులకి వచ్చాడు కుటుంబరావు. వస్తూ వస్తూ, కూడా ఒక స్నేహితుడ్ని తీసుకు వచ్చాడు. ఖరీదయిన బట్టలు, కళ్ళకి గాగుల్సు, చేతిలో టేప్‌రికార్డరుతో స్టయిలుగా వచ్చి కూర్చున్నాడు ఆ అబ్బాయి, మహదర్జాగా.

'ఎవర్రా, ఈ అబ్బాయీ ?' అని మొహాన్నే అడిగేసాడు భూషయ్య.

'నమస్కారాలండి' అన్న, ఆ అబ్బాయి నమస్కారాన్ని స్వీకరించాడు భూషయ్య.

'ఆదినారాయణనీ, నా స్నేహితుడు. బెజవాడ. వీళ్ళ నాన్నకి ఆ వూళ్ళో రెండు రైసుమిల్లులూ, మూడు సినిమాహాల్సూ వున్నాయి. బాగా వున్న వాళ్ళు' అని చెప్పాడు కుటుంబరావు.

'ఓహో ! అలాగా !'అంటూ సకిలించి, ఆదినారాయణని సాదర పూర్వకమయిన చిరునవ్వుతో, సంభావించాడు భూషయ్య.

ఎవరో వుత్తరం రాసినట్టుగా, రాజ్యాన్ని తీసుకుని ఆ మర్నాడే దిగాడు కోటయ్య. రాజ్యం లోపలికి పోగా, తనని పురుగులాగా, చీమలాగా, దోమలాగా, చూస్తూ పళ్ళు కొరుకుతున్న భూషయ్యకెదురుగా, సోఫాలో కూర్చుని, భూషయ్యని ధైర్యంగా ఎదుర్కొన్నాడు కోటయ్య. పిచ్చధయిర్యం !

'ఏమిటయ్యా, తిన్నగా యుద్ధానికే వచ్చినట్లు వచ్చావ్ !' పరిహాసంగా అన్నాడు భూషయ్య.

'అవును బావా ! యుద్ధానికే వచ్చాను' అని, నవ్వాడు కోటయ్య.

అవతల, సోఫాలో కూర్చుని పేపరు చూస్తున్న ఆదినారాయణ, టేప్‌రికార్డర్‌లో వస్తూవున్న పాటను ఆపి ఏదో మీట నొక్కాడు. రికార్డరు నోర మూసింది.

'నాతో యుద్ధం చేయగల దమ్ములు వచ్చాయన్నమాట నీకు ?' అని కోపంగా సవాలు విసిరాడ భూషయ్య.

'అవును. అది సరేగాని, ఈ అబ్బాయి ఎవరూ? అని కోటయ్య అడిగాడు.

'నా పేరు ఆదినారాయణ. మాది బెజవాడ కుటుంబరావు నా స్నేహితుడు. అతనికి మా చెల్లెల్నిచ్చి పెళ్లి చేస్తాము' అన్నాడు ఆదినారాయణ మామూలుగా.

కోటయ్య తెల్లమొహం పెట్టి చూసాడు ! భూషయ్య మొహం సూర్యుడ్ని చూసి, విచ్చుకున్న తామర పువ్వులాగా, వికసించింది !

''వాళ్ళు కోటీశ్వరులు. చాలా కట్నం ఇస్తారు, తెలుసా ?' అన్నాడు భూషయ్య.

స్నానంచేసి అలంకరించుకుని, హాల్లోకి వచ్చింది రాజ్యం, మెరుపుతీగలా.

''నేనూ, బావా అలా వూళ్ళోకి వెళ్లివస్తాం, నాన్నా' అంది రాజ్యం, పరుగుదీస్తూ.

'ఇవతల కొంప లంటుకుపోతుంటే, నువ్వు అతన్తో ఎందుకే ?' అని గట్టిగా, మొత్తుకున్నాడు కోటయ్య. అప్పటికే వీధిలో స్కూటరెక్కికూర్చుంది రాజ్యం. స్కూటర్ కదిలిపోయింది, కుటుంబరావు సారథ్యంలో.

'ఆదినారాయణగారూ ! అది జరగటానికి వీలు లేదు. కుటుంబరావు నా మేనల్లుడు, అతనికి మా అమ్మాయి రాజ్యాన్నిచ్చి పెళ్లి చేస్తాము'' అన్నాడు కోటయ్య ఆవేదన, నిండిన గొంతుకతో, వేడికోలుగా

''ఏమిచ్చి చేస్తావోయి, బోడి ?' – కోపంగా అడిగాడు భూషయ్య. ఆదినారాయణ నవ్వుకున్నాడు.

'బంగారు బొమ్మవంటి నా కూతుర్నిచ్చి పెళ్లి చేస్తాను, ఇంకా ఏంగావాలి ?' ధైర్యాన్ని కూడదీసుకుని అన్నాడు కోటయ్య.

భూషయ్య వికటంగా నవ్వాడు.

'నేనడిగింది అదిగాదు ! నువ్వు కట్నం ఎంత ఇస్తావూ ? అది చెప్పు ముందు !'

'నయాపైసా కట్నం కూడా ఇవ్వను. కట్నం ఇవ్వటం పుచ్చుకోవటం, చట్ట ప్రకారం నేరం. మరొకసారి ఆ మాట అన్నావంటే, నువ్వు జైలుకి వెళతావు' అన్నాడు, రోషంగా కోటయ్య.

'నీ ప్లీడరు తెలివితేటలు నా దగ్గరసాగవు హనుమంతుడి ముందు కుప్పిగంతులు వెయ్యకు. నా కొడుకు లక్ష్మీ పుత్రుడు. వాడి ఇంజనీరింగ్ చదువుకే లక్షదాకా అవుతుంది. కుర్రవాడు బుద్ధిమంతుడు. అందగాడు. ఎంతలేదన్నా నాలుగు లక్షలుకి తక్కువ కట్నం రాదు. ఆ కట్నం ఇవ్వగలిగిన సంబంధాన్నే మేం చేసుకుంటాం. అంత ఇవ్వగలవా, నువ్వు ?'

కోటయ్య నీరుగారిపోయాడు 'నా వల్లగాదు' అన్నాడు, దీనంగా.

వికటంగా గలగలా నవ్వాడు భూషయ్య. 'నక్కకూ, నాగలోకానికీ, పోలికలేదు. దురాశ దుఃఖానికి హేతువు. నీ సంబంధం మా అంతస్తుకు తగదు. అందువలన, ఎలాగూ వచ్చావు, బామ్మర్ది



రుధిరోద్గారి ఉగాది సందర్భంగా హైదరాబాదులోని సాహితీ సాంస్కృతిక సంస్థ 'కళాకౌముది' వారు డా. దివాకర్ల వెంకటావధానిగారికి సన్మానం చేశారు. సంస్థ అధ్యక్షుడు, ప్రముఖ చిత్రకారుడు 'శ్రీశంకు' శ్రీ దివాకర్లవారికి దుశ్శాలువ కప్పి మొమెంటోని అందజేస్తున్న దృశ్యం

గనుక, ఈ పూట ఇక్కడే భోంచేసి, వెంటనే ఎక్కడుందో, నీ కూతుర్ని పట్టుకుని, మీ వూరు వెళ్ళిపో అది నీకే క్షేమం' అని హెచ్చరించాడు.

'నేను వెళ్ళను' నిశ్చయంగా అన్నాడు కోటయ్య

'వెళ్ళక ఏం చేస్తావయ్యా ?!' ఆశ్చర్యంగా అడిగాడు భూషయ్య.

'ప్రేమించానని చెప్పి, నా కూతుర్ని వలలో వేసుకున్నాడు నీ కొడుకు. ఇప్పుడు పెళ్ళీగిళ్ళీలేదు పొమ్మంటే ఎలా కుదురుతుంది ?'

'కుదరక ఏం చేస్తుందేం.?!'

'అలా అయితే నేను ఇక్కడ్నే వురివేసుకుని చచ్చిపోతాను. వరకట్నం లక్షలు కావాలని శాశించి, నా కూతురి బ్రతుకును బండలు చేయబూనిన నువ్వే నా చావుకి కారణమని, పోలీసులకి వుత్తరం రాసి మరీ చచ్చిపోతాను' ఏడ్పుగొంతుతో, అరిచాడు కోటయ్య.

'పో. పోయి నీ ఇష్టం వచ్చిన విధంగా, నీ ఇష్టము వచ్చిన చోటు చచ్చిపో. తక్షణం వెళ్ళి ఆ పని చెయ్యి' ఖండితంగా చెప్పాడు భూషయ్య.

'అంత తేలికగా పోతాననుకోకు. నీకు బంధుత్వం కంటే డబ్బే ముఖ్యం. ప్రేమించుకుని పెళ్ళి చేసుకుందామనుకుంటున్న ఆ పిల్లల భవిష్యత్తు కంటే, నీ కొడుక్కి రావలసిన వరకట్నమే ముఖ్యం కదూ ?'

మొండివాడు

'అవును. నాకు అదే ముఖ్యం. కట్నం వదులుకుని, నీ వంటి బికారి మనిషితో వియ్య మందటానికి నాకేం ఖర్మ ?!'

'నువ్వు నరరూప రాక్షసుడువి. నేను నిన్ను సాధించి మరీ చచ్చిపోతాను.'

'అలాగే చెయ్యి. కాని ఇక్కడ న్యూసెన్సు వద్దు. తక్షణం నా ఇంటినుంచి వెళ్ళిపో. ఆదినారాయణగారూ ! ఈ పిచ్చిమనిషి సంగతి మన కెందుకూ ? ఇక చెప్పండి. మీ చెల్లెల్ని మా వాడికి చేసుకోవటం ఖాయం. పోతే, వ్యవహారంలో నాకు మొహమాటం లేదు. చెప్పండి. కట్నం ఎంత ఇస్తారు ?' అని అడిగాడు భూషయ్య.

ఆదినారాయణ చిరునవ్వు నవ్వాడు. కోటయ్య దీనంగా చూసాడు.

కోటయ్య కర్చీఫుతో కన్నీరు తుడుచు కుంటున్నాడు. తను పూర్తిగా ఓడిపోయాడన్న ఆలోచన అతన్ని బాగా క్రుంగదీసింది.

'చెప్పండి ఆదినారాయణగారూ ! నేను వ్యవహారం దగ్గర నిక్కచ్చి మనిషిని' అని రొక్కించి అడిగాడు భూషయ్య

'మేం మా చెల్లెలికి కట్నం ఏమీ ఇవ్వం' అన్నాడు ఆదినారాయణ, తాపీగా.

'అదేమిటి ? చిత్రంగావుందే !' అని ఆశ్చర్య పోయాడు, భూషయ్య. కొన్ని క్షణాలు ఆలోచించి, 'ఓహో ! అయితే ఆస్తిలో వాటా ఇస్తారన్నమాట ! చెప్పండి. అమ్మాయికి ఏం రాసి ఇస్తారూ ?' అని అడిగాడు భూషయ్య.

'ఏమీ ఇవ్వం !' ఆదినారాయణ ఖండితంగా అన్నాడు, ప్రక్కకి జరుగుతూ. టేపురికార్డరు ప్రక్కకి ఒరిగిపోయింది. టపీమని శబ్దం వచ్చింది. దాన్ని చేతిలోకి తీసుకుని సరిచెయ్యటంలో మునిగి పోయాడు, ఆదినారాయణ

వీధిలో, బర్రుమని స్కూటరు వచ్చి ఆగింది

స్కూటరు దిగి కుటుంబరావూ, రాజ్యమూ చేతులు పట్టుకుని లోపలికి నచ్చారు నవ్వులు కురిపిస్తూ

'నాన్నా ! రాజ్యం, నేనూ గుళ్ళో. పెళ్ళి చేసుకున్నాం మీ ఆశీర్వాదం కోసం వచ్చాం.' అన్నాడు కుటుంబరావు.

భూషయ్య ఎర్రగా అయిన, కళ్ళతో క్రూరంగా చూసాడు. పళ్ళు పటపటా కొరికాడు 'మీరు ఆశీర్వదిస్తానంటే లోపలికి వస్తాం. లేదంటే ఇటునుంచి ఇటే బయటికి పోతాం. చెప్పండి నాన్నా' అన్నాడు కుటుంబరావు, నిశ్చయానికి వచ్చివేసిన వాడిలాగా.

'భూషయ్యగారూ ! ఈ దేశంలో వున్న రాజ్యం లాంటి ఆడపిల్లలందరూ నా చెల్లెళ్ళే ! మీలాంటి పెద్దలు కట్నాలు అంటూ మొండిపట్టు పట్ట కూడదు. అది న్యాయంగాదు. వాళ్ళు ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. ఆశీర్వదించటం మీ ధర్మం' అన్నాడు ఆదినారాయణ.

'వాడికీ నాకూ ఏం సంబంధం లేదు. ఇంత జరిగాక, నేను వాడి తండ్రిని కాదు. వాడు నాకు కొడుకూ కాదు.' పౌరుషంగా అన్నాడు భూషయ్య

'మీరు కాదంటే, నేను వాళ్ళని తీసుకువెళ్ళి ఆశ్రయం ఇవ్వగలను. రెక్కలు వచ్చిన పక్షులన మీరు పట్టుకుని గూట్లో కూర్చోపెట్టలేరు ! కానీ మీరు కాదంటే ఈ కోటయ్యగారు ఆత్మహత్య చేసుకుంటారు ! పోలీసులకు వుత్తరం రాస్తారు. గొడవవుతుంది ! మీరు జైలుకి వెడతారు. ఆలోచించండి.' అన్నాడు ఆదినారాయణ సాలోచనగా.

'మీరంతా కలిసి కుట్ర చేసారు. మోసం చేశారు.' అన్నాడు భూషయ్య విషాదంగా గద్గద స్వరంతో.

'అమ్మా ! నేనెందుకు చచ్చిపోతానూ ? నేను ఆత్మహత్యచేసుకోను ఆదినారాయణగారూ!' అన్నాడు కోటయ్య, నవ్వుతూ. అతనికి వెయ్యి ఏనుగుల బలం వచ్చింది.

'మీరంతా దొంగలు. ఈ క్షణమే అందరూ నా ఇల్లు విడిచిపోండి' కోపంగా అన్నాడు భూషయ్య. చూపుడువేలుతో గుమ్మంవయిపు చూపించాడు.

దండలు వేసుకుని పెళ్ళి చేసుకునొచ్చిన కొడుకునీ, కోడల్నీ లోపలికి తీసుకువెళ్ళటానికి, పసుపునీళ్ళతో వచ్చిన శేషమ్మ ఆ మాటలు విని. అతనిమీద పడింది.

'మీ మొండితనం ఇకనయినా మానుకోండి అబ్బాయీ, అమ్మాయీ వచ్చి నిలబడి చాలా సేపయింది ! చుట్టుప్రక్కల గోడలమీంచి, నలుగురూ చూస్తున్నారు.' అని హెచ్చరించింది

'పోండి. అందరూ వెళ్ళిపోండి. నాకెవరూ అక్కర్లేదు. నేనెవరికీ అక్కర్లేదు.' పిచ్చిగా అరిచాడు భూషయ్య. ఓటమి అతనిలోని ప్రతీకారాగ్నికి గాలి పోస్తున్నది.

'సర్లెండి, భూషయ్యగారూ ! అందరం పోతాం. పోతూ పోతూ, ఈ రికార్డరులో వున్న టేపుని పోలీసులకిచ్చే పోతాం ! వరకట్నం కోసం మీరు సాగించిన బేరసారాలు అన్నీ, ఇందులో రికార్డయి వున్నాయి. మేం బయటికిపోతే, మీరు జైలుకి పోదురుగాని. ఎంతగా చెప్పినా వినిపించుకోని, మీ మంకుతనానికి ఇదే తగిన ప్రాయశ్చిత్తం వేస్తాం.' అని, కోపంగా లేచాడు ఆదినారాయణ అతన్ని అందరూ అనుసరించబోయారు

శేషమ్మ మొత్తుకుంది. 'సంసారాన్ని బజారులో పడేస్తున్నారు ! మీ మొండిపట్టే మీది మీకు ఇంత జరిగినా, బుద్ధి రాలేదు ! లేవండి. లేచి, వాళ్ళని ఆపండి' అని చెప్పింది.

'అబ్బాయ్ ! ఒరేయ్' అని అరిచాడు, చలనం వచ్చిన భూషయ్య. వెనక్కితిరిగి నాలుగడుగులు వేసిన, కుటుంబరావు ఆగిపోయాడు, ఆ పిలుపుకి

'అయిందేదో అయింది గాని నువ్వు అమ్మాయీ లోపలికి రండి ఆదినారాయణగారూ ! నాకేం భయంలేదు మీరు వెళ్ళి ఆ టేపుని పోలీసు స్టేషన్లో ఇచ్చిరాండి.' అన్నాడు భూషయ్య ఆదినారాయణ నవ్వాడు 'భూషయ్యగారూ ! ఇందులో అసలు టేపే లేదండీ. నేను మీమీద కోపంతో ఆ మాట అన్నానుగాని, ఇందులో ఏమి లేదు' అంటూ, ఖాళీ టేప్‌రికార్డర్‌ని చూపించాడు అందరూ నవ్వారు. అందరితోపాటు భూషయ్య కూడా నవ్వాడు. ★

కొత్త గొంతులు

టి.యస్. కాంతారావు

ఆలోచనా శ్వేత పత్రంమీద
అనిశ్చితతని అనేక రంగుల్లో
ముద్రించుకుని
ఫ్యాను ముందు నేనే ఫ్యానునై
గాలిలో నేనే గాలినై
గింగిరాలు తిరుగుతూ గిరికీలు
కొడుతూ
నిశ్చలనంలో చలనాన్ని చూసే
కవినే అయితే —
జన స్పందనా ప్రవాహంలో
ముందు ఉరికే పాయని కాలేకపోతే
మరి నే నెవరిని ?

— దేవీప్రియ

దిగంబర కవితోద్యమం పుట్టిన కాలంలోనే పైగంబర కవులు కూడా పుట్టారు. వర్తమాన వచన కవితా రంగంలోకి పైగంబర కవిగా దేవీప్రియ ప్రవేశించడం జరిగింది. ప్రజాతంత్ర ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా కొంతకాలం, ఆంధ్రజ్యోతి దినపత్రిక హైదరాబాద్ న్యూస్ బ్యూరోలో కొంతకాలం, జ్యోతి మాసపత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా కొంతకాలం పనిచేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఇటీవలే కార్టూన్ కవిత్వం మొదలుపెట్టారు. సహజానందస్వామి, అమ్మచెట్టు అతని కవితా సంకలనాలు. తెలుగు మాతృభాష కాని దేవీప్రియ తెలుగులో మంచి వచన కవిత్వం రాయటం గొప్ప విశేషం.

'తెలుగు కవిత్వం ఎందుకు ఉంది ? ఏం చేస్తోంది ?' అని ప్రశ్నించేవాళ్ళకి అర్ధ శతాబ్దానికి పూర్వం శ్రీశ్రీ కవిత్వం సమాధానం చెప్పినా ఈ తరంలో అవే ప్రశ్నలకు చాలా సొంత గొంతులు సమాధానం ఇస్తున్నాయి. వాటిల్లో దేవీప్రియది ప్రత్యేకమైన గొంతు. కవితా చైతన్యం ఈ తరంలో ఉధృతంగా, ఉవ్వెత్తున ఎగసిపడుతున్నది. అయితే ఈ చైతన్యంలో కవిత్వం పాలెంత ? కాని పాలు ఎంత ? అని చూస్తే నిజమైన కవిత్వం పాలు తక్కువనే చెప్పాలి. ఆ అతి తక్కువ భాగంలో జ్ఞాపకం పెట్టుకొనవలసిన కవి, మరోసారి, మరోసారి చదివింపచేసే కవిత్వం రాస్తున్న కవి దేవీప్రియ. సమాజం ఉండవలసిన పద్ధతిని గురించి కవిత్వంలో సిద్ధాంత భేదాలు ఎప్పుడూ ఉంటాయి. ఈనాటి కవిత్వానికి భావం ప్రాణ లక్షణం. అంత మాత్రంలో కవితా శిల్పం అప్రధానమైపోదు. శిల్పాన్ని విస్మరించిన అక్షరం కవిత్వం కాదు; మరొకటి ఏదో అవుతుంది. దేవీప్రియ భావం దృష్టిలో విప్లవ కవి. ఈ సమాజం సాయుధమైనప్పుడే ఇప్పుడున్న దుస్థితి తొలుగుతుందని గట్టిగా నమ్ముతున్నాడని 'అమ్మ చెట్టు' చెబుతున్నది. విప్లవ రచయితల సంఘం జన్మించిన అనతి కాలంలోనే శ్రామికవర్గంలో చైతన్యం తెసుకురావటానికి [illegible] కవిత్వం మార్గం కాదని గ్రహించటం జరిగింది. జనం పాటలు వాహికగా చేసుకొని జనాల్లోకి చొచ్చుకుపోతున్నారు విప్లవ కవులు. దేవీప్రియ మరి కొంతమంది కవులు మాత్రం వచన కవిత్వాన్నే వారి మార్గంగా నిశ్చయించుకొన్నారు. ఈ కవిత్వం రాస్తున్నది అసంఖ్యాక పీడిత జనానీకాల కోసమైనా దాని ప్రభావం మాత్రం మధ్యతరగతి మనుషుల వరకే పరిమితమైపోయింది. దేని ప్రయోజనం దానిదే అవటం కవిత్వ లక్షణమే కదా !

సాయుధ పోరాట కేంద్రంగా అడవిని సెంబలైజుచేసి అతను రాసినఖండికలో సమాజం పైనా, కవిత్వంపైనా అతనికిగల దృక్పథం స్పష్టమవుతుంది. జన సౌభాగ్యం కోసం పోరాడుతూ ప్రాణాలు పోగొట్టుకుని జారవిడిచిన ఆయుధాల్ని అడవినే దాచి వుంచమని కోరుతూ ఈ దేశాన్ని ప్లాస్టిక్ తీగల విషపుష్పాల ఉద్యాన వనాలనుంచి కాపాడటానికి ఏనాటికైనా వాటి అవసరం ఉందని, మనుషులు పోయినా భావం చావదని, అది జన విముక్తి కోసం తీవ్రంగా ఉద్యమిస్తుందని నినాదప్రాయంగా కాకుండా కవితాత్మకంగా చెబుతారు దేవిప్రియ. ఈనాటి సమాజ, కవితా సిద్ధాంతాల గందరగోళంలోంచి సమసమాజ ఆవిష్కరణకోసం పోరాడుతున్న కలాలతో తానూ కలిసిపోతున్నానని చెప్పటం తన కవిత్వ ఆశయాన్ని వెల్లడించడమే. జనాలు దాటవలసిన సరిహద్దులు, చేరవలసిన స్థావరాలు, గెలవవలసిన యుద్ధాలు, స్వీకరించవలసిన గాయాలు ఎర్రబారిన దేశం తలమీద ఎగరేయవలసిన జండాలు అతని మనోనేత్రానికి కనిపించి



కవిగా అతని మార్గాన్ని నిర్దేశించాయి. ఇనుప నాడాల బూట్ల తన్నులతో మూర్ఛపోతున్న రహదారుల్నీ, అరికాళ్ళను తడుపుతూ ప్రవహిస్తున్న చల్లని కన్నీళ్ళనీ; బండబారిన పెండెల్నీ, కనురెప్ప విప్పితే కళ్ళనిండా పడుతున్న దుమ్ము దుమారాల్నీ ఊపిరితిత్తులనిండా గుండె కొలిమిని రాజేస్తున్న ఆలోచనా వాయు ప్రసారంతో చూడగలిగాడీకవి. తాను చూసిన వాటికి మనస్సులో రియాక్టు అయ్యి, మేధలో అనుభూతికి ఆకృతి కల్పించి, అక్షరాల్లో దర్శనీయం చేశాడు. దేవిప్రియ ఉపయోగించిన రూపకాలు, ప్రతీకలు సరికొత్తవి. పెట్టుబడి జూములు, కరిన్మీ క్రోటన్సు హేండ్ గ్రినేడ్ల సూర్యుళ్ళు, గుండె కొలిమి మొదలైన రూపకాల ద్వారా తాను చెప్పదల్చుకున్న భావం యొక్క అసలైన స్వరూపాన్ని మరింత ఎఫెక్టివ్‌గా పాఠకునికి అందివ్వగలగటం దేవిప్రియ గొప్పదనం.

ప్రగతిని హృదయంలో కాక కవిత్వంలో మాత్రమే కాంక్షించే కవులు కొంత మందుంటారు. వారికి కావలసింది సమాజం మారటం కాదు; స్వకీయమైన కీర్తి, అట్లాంటి వారికి కవిత్వం జీవిత సత్యం కాకుండా ఒక కుహనా హాబీ అవుతుంది. అంత్యప్రాసలతోనో, ఆదిప్రాసలతోనో సభలో చప్పట్లు కొట్టించుకుంటారని, సమాజ దారిద్ర్య స్థితిని వర్ణించటానికి మంచి ఉపమానాలకు అన్వేషిస్తారని దేవిప్రియ ఉద్దేశం. ఫోర్జరీ చెయ్యబడిన నోటు కాగితాల్నీ, అక్షరాల మెడలో మెరిసే మంగళసూత్రాల్నీ, దిక్కులేని చావు చచ్చిన శవాల నేత్రాలను పావలా డబ్బుల కోసం కవిత్వంగా మార్చి అమ్ముకొనే కవులున్నారని దేవిప్రియ చెప్పటమే కాదు; మనం కూడా నిత్యం చూస్తూనే ఉన్నాం.


కవికి నిజాయితీ అవసరమని కొత్తగా చెప్పవలసిన పనిలేదు. అనుభవాన్ని, భావాన్ని సెన్సిటివ్‌గా ఫీల్ అయినవాడు మంచి కవిత్వం రాస్తాడు. అతని కవిత్వంలో సమాజం ఫాషన్ గాదు. సిన్సియారిటీ లేకపోయినా మరొకడు మంచి కవిత్వం రాయవచ్చు. అది హిపోక్రాటిక్ కవిత్వం అవుతుంది. కవి జీవితంతో కవిత్వానికి సంబంధం పూర్వం లేకపోయినా ఈ ఇరవయ్యో శతాబ్దపు ఉత్తరార్థంలో కవి జీవితానికి పాఠకునికి కూడా సంబంధం ఉన్నది. అది ఏమేరకు అంటే చెప్పలేం.

దేవిప్రియది ఉత్త కవిత కాదు; హృదయ సముద్రాల్లో తిరుగుబాటు తుఫానుల్ని లేపే కవిత. అతనివి అక్షరాలు కావు; ఈ చీకటి సామ్రాజ్యాన్ని అంతం చేయటానికి ముందు కురికించే అగ్నిగోళాలు. అతని ఆశ భ్రాంతి కాదు; రేపు ఏర్పడబోయె వ్యవస్థ.

రాస్తున్న చరిత్ర కింక రాజులొద్దు
రానున్న చరిత్ర కింక బానిసలొద్దు
రేపటి చరిత్రకి నిర్జీవ శిలాశాసనాలొద్దు
పరలోక సుందరి ప్రక్కలో
పార్లాడే ప్రవక్తలసలేవద్దు. ★

శిష్యపర్వతం

పైడిపాటి సుబ్బరామశాస్త్రి



శాస్త్ర్రుల్లుగారు, సామాన్యమైన శక్తి కలవాడు. కాని అందరూ వారిని గురించి విశేషమయిన శక్తి గలవాడనుకుంటారు. ఆయన స్నానం, సంధ్య, జపం నియమంగా చేయడమే దానికి కారణం.

అవి పూర్తి అయిన తర్వాత వాకిట్లోకి వచ్చి కూర్చుంటాడు. లోకంలో పడతాడు. అందరితోటీ వ్యవహరిస్తాడు. కొందరకు ఆయనంటే గురి.

గేదె తప్పిపోతే ఆయనను వచ్చి ప్రశ్న అడుగుతారు. ఆయన తనకుతోచినట్లుగా చెబుతాడు. అది దొరుకుతుంది. ఆ దొరికిన వాడికి ఆయనంటే గురి. పాలో, పెరుగో పంపిస్తూ ఉంటాడు.

ఒకడు దృష్టి తగిలిందని వస్తాడు. విభూతి పెడతాడు. ఆవులింతలు తగ్గిపోతాయి. ఒకడి గేదె పాలివ్వదు. దానికి ఫలానావాడిచేత త్రాడు వేయించుకోమని ఉపాయం చెబుతాడు. అది కూడా ఒక ఉపకారమే. వాడు కృతజ్ఞుడుగా ఉంటాడు. ఆ త్రాడువేసినవాడు దిస్సమొలతో స్మశానంలోకి వెళ్ళి, శవం పాడికట్టిన త్రాడు తీసుకువచ్చి యిచ్చాడని చెబుతాడు.

పిల్లను అత్తవారింటికి పంపడానికీ, కోడలిని ఇంటికి తెచ్చుకోవడానికీ మంచిరోజులు చెప్పమని వచ్చేవారు కోకొల్లలు. ఉపనయనానికీ, వివాహానికీ ముహూర్తాలు పెట్టమని కొందరు వస్తారు. వారిని ఇతరులచేత ఆ పని పూర్తి చేయించుకోమంటారు. వారు ఇతరులచేత ముహూర్తాలను పెట్టించుకున్నా, వీరికి వాటిని చూపించనిది వెళ్లరు. అందులో ఏదయినా దోషం కన్పిస్తే, తిరిగి ఆ సిద్ధాంతిగారిచేత, దానిని పరిశీలించమని సలహా ఇస్తాడు.

పెళ్లి తాంబూలాలు పుచ్చుకోవడానికి వీరి యింటికే చాలామంది వస్తారు. ఆ వచ్చినప్పుడు, వారికి తోచిన కానుకలు వీరికి సమర్పించుకొని వెడుతూ ఉంటారు. ఒకప్పుడు వారి యిళ్లకు ఆహ్వానించడం కూడా కద్దు.

వారంతట వారిచ్చినది స్వీకరించడమేకాని, తనకు ఏదీ కావాలని కోరడు. అందుచేత, ఆ గ్రామస్థులకు ఆయనమీద గురి. ఎవరు ఏది అడిగినా కాదనలేకపోవడం ఆయన ప్రత్యేకత.

ఇవి ఇల్లా ఉండగా, ఆయనను మంత్రోపదేశం చేయమని కొందరు వస్తారు. వారిలో అన్ని కులాల వారూ ఉంటారు ఎవ్వరినీ అసంతృప్తితో పంపడం ఆయన కిష్టంలేదు. అందుచేత ఏదో ఒకటి మంత్రంగా ఇచ్చి పంపిస్తూ ఉంటాడు. వారు ఆయనయందు గురివల్ల, ఆ యిచ్చిన మంత్రాన్ని నూరుతూ ఉంటారు. సత్ఫలితాలు కనిపిస్తే, వారికి ఆయన యందు భక్తిశ్రద్ధలు అధికమవుతూ ఉంటాయి.

ఒకమాటు శాస్త్ర్రుల్లుగారి భార్య అడిగింది —

"ఏమండీ ! అడిగినవాళ్లందరకూ మంత్రాలు ఇస్తూ ఉంటారు కదా ! అన్ని మంత్రాలు మీదగ్గర ఉన్నయ్యా ? అని."

శాస్త్ర్రుల్లుగారు నవ్వాడు. ఊరుకున్నాడు.

ఆమె ఊరుకోలేదు.

"అయితే, నాకుకూడా ఏదయినా మంత్రం ఇవ్వరాదా ?" అని, అడిగింది.

"నీకు నా మంత్రంమీద గురి లేదు. అందుచేత ఇవ్వను. మంత్రం చెప్పిన తర్వాత, ఇంతేనా ? అని, అంటావు. గురువుమీద గురి ఉన్న వ్యక్తికే మంత్రం ఇవ్వాలి. మిగతావాళ్లకు ఇవ్వకూడదు."

"మంచి మంత్రం ఇస్తే గురి ఎందుకుండదు ?"

"మంత్రంలో మంచిచెడ్డలు నిర్ణయించుకునే అధికారం నీకు లేదు. గురువు చెప్పాడు కనుక అది మంచి మంత్రమే అని అనుకోవాలి. అప్పుడు మంత్రంమీదా, గురువుమీదా, గురి ఉన్నట్లు."

"మీరు చెప్పే మాటలన్నీ చోద్యంగా ఉన్నాయి."

"అల్లాగే ఉంటాయి. శిష్యుడి స్వాతంత్ర్యం అల్లా గురువును ఎన్నుకునేవరకే ! ఆపయిన అతడు స్వతంత్రుడు కాదు. స్వతంత్రంగా వ్యవహరిస్తే గురువుమీద విశ్వాసం లేనట్లు ! గురి లేకపోతే, మంత్రం పనిచేయదు."

"అట్లాగా !" అని, ఆమె మూతివిఱుచుకొని లోపలకు వెళ్లిపోయింది.

* * *

ఒక రోజున ఒకడు "మంత్రం కావాలండీ"

అని వచ్చాడు. నీకు ఇష్టదైవం ఎవరు ? అని అడిగాడు.

'ఆంజనేయస్వామి' అన్నాడు నిబ్బరంగా. విడిగా ఒకచోటికి రమ్మని శాస్త్ర్లుగారు మంత్రం ఇచ్చేశారు. రోజూ నూట ఎనిమిదిసార్లు జపించా లన్నారు. మంత్రం అక్షరాలు ఎవరికీ చెప్పకూడ దన్నారు.

ఆ తర్వాత ఇంకొకడు వచ్చాడు. వాడి యిష్టదైవం 'తోకదేవు' డన్నాడు. మంత్రం ఇచ్చేశాడు.

ఆ తర్వాత మరొకడు వచ్చాడు.

ఇష్టదైవం ఎవరంటే శివుడన్నాడు. వాడూ మంత్రాన్ని పొంది తృప్తితో వెళ్లిపోయాడు.

మరొకడి ఇష్టదైవం 'గంగానమ్మ', వాడూ మంత్రం స్వీకరించి వెళ్లిపోయాడు

రోజూ ఒకడు శాస్త్ర్లుగారికి కూరగాయలు ఉచితంగా కొన్ని ఇవ్వడం అలవాటు. వాడి వృత్తి కూరగాయలు కాయించి అమ్ముకోవడం. వాడీ తతంగం అంతాచూస్తూ కూర్చున్నాడు. నిట్టూర్పు విడచి వెళ్లిపోయాడు.

''మంత్రాలవాళ్లంతా ఉన్నట్లా వెళ్లినట్లా?'' అంటూ బయటకు వచ్చింది భార్య.

''అందరూ వెళ్లిపోయారు.చివరకు కూరగాయల వాడు కూడా వెళ్లిపోయాడు'' అన్నారు శాస్త్ర్లు గారు.

''వాడేం పాపం చేశాడు ! వాడికి కూడా ఒక మంత్రం పారవెయ్యక పోయారు ? రోజూ కమ్మగా కూరగాయలు తినిపించే వాడికి మాని, దారినపోయే వాళ్లందరకూ ఇచ్చారు పాపం !''

''పాపమో ! పుణ్యమో వాళ్లు నన్నడిగారు, వాళ్లకిచ్చాను. వీడు నన్నడగలేదు. నేనివ్వలేదు. వాళ్లు తీసుకుంటూ ఉంటే చూసి, నిట్టూరుస్తూ వెళ్లిపోయాడు !''

''అడిగిన నాకిచ్చారు కనుకనా ?''

''నీకు నామీద, నా మంతం మీద లక్ష్యం లేదు. ఇప్పుడేగా, మంత్రం పారవేయకపోయారా — అని అన్నావు. అల్లాంటి నీకెందుకు నా మంత్రం?''

''సరేకాని, భోజనాలకు లేవండి''అని లోపలకు వెళ్లిపోయింది భార్య.

శాస్త్ర్లుగారు భోజనం చేస్తున్నాడు.

''ఏమండీ ! ఈ మంత్రాలన్నీ ఏవయినా పుస్తకాలలో వ్రాసి ఉంటాయా ? మీ పుస్తకాలన్నీ వెదికాను. మంత్రాల పుస్తకం కనబడలేదు'' అన్నది భార్య.

''అంతపనీ చేశావ్వూ ? సొంతంగా మంత్రం చదువుకుందామనుకున్నావా ?''

''పుస్తకంలో ఉంటే, ఒకరు చెప్పేదేమిటి ?''

''గురువు ఇవ్వని మంత్రానికి ఫలితం లేదు.''

''ఎందుచేత ?''

''వాడు గురువు కనుక ! వాడియందు లక్ష్యమే పనిచేస్తుంది కమక !''

''కొందరు బ్రతికి ఉన్న మనుష్యులనే దేవుడుగా భావిస్తారేమిటి ?''

''అది సహజమే ! తల్లిని, తండ్రిని, గురువును దైవంగా భావిస్తారు.''

''నా ఉద్దేశం అదికాదు. వారుకాక బయటి వ్యక్తులను కూడా !''

''జగత్తునంతా దైవ స్వరూపంగా భావించేవా రుంటారు.''

''అది కాదండీ! మీకు ఎల్లా చెప్పేది?సంచారం చేస్తూ మహిమలను చూపేవారిని.''

''ఓహో!అదా!వారియందు లక్ష్యం ఉన్నదికనుక వారిని అల్లా భావిస్తారు. భజనలుకూడా చేస్తారు.''

''ఈ జీవితం చాలించిన తర్వాత ఆ మహిమా న్వితులను ధ్యానిస్తే వీరికి ఏమిలాభం ?''

''ఎవరి యిష్టం వారిది. ప్రధానమైనది వీరి మనస్సు కాని, అక్కడున్న శక్తి కాదు. ఆ మనస్సు రామకృష్ణాదులయందు లగ్నం చేసినా, వీరికి ఆ ఫలితం కలుగుతుంది. కాని, వీరికి మనస్సు ఇక్కడ నిలవక, అక్కడకు ఎగబడతారు. ఎవరిని ఏ విధంగా ప్రార్థించినా, వారిని రక్షించేది తానేనని శ్రీకృష్ణ భగవానుడు గీతలో చెప్పాడు.''

''నేను మిమ్మల్ని భగవంతుడనుకున్నా అల్లాంటి ఫలితమే కలుగుతుందా?''

''పతివ్రతల చరిత్రలన్నీ అల్లాంటివేకదా? పతి దుర్మార్గుడైన, ఆ సతి భావన ఆమెనూ ఆమె భర్తనూ రక్షిస్తుంది కదా !''

''నేను మిమ్మల్ని దేవుడనుకోవాలనుకున్నా అనుకోలేక పోతున్నానండి !''

''సంతోషం ! నువ్వు ఆ సాధన చేయలేక పోతే, భగవంతుడి మీదనే లక్ష్యం ఉంచేడం మంచిది. ఎదురుగా ఉన్నవాళ్లయందు ఏవో దోషాలు కన్పిస్తూనే ఉంటుంది.'

శాస్త్ర్లుగారు భోజనం చేసి లేచాడు.

* * *

మరురోజు కూరగాయలవాడు వచ్చాడు. కూరగాయలిచ్చికూడా వెళ్లిపోలేదు. ''ఎందుకు కూర్చున్నావురా ?'' అని, అడిగాడు శాస్త్ర్లుగారు.

''అందరికీ మంత్రాలిచ్చారు. నేను ఇన్నాళ్ల నుంచి మిమ్మల్ని నమ్ముకున్నాను కదా— నాకు కూడా ఒక మంత్రం ఇవ్వరాదండీ !''

''నువ్వు ఎప్పుడయినా అడిగావుటరా ?''

''ఇప్పుడు అడుగుతున్నాను కదండీ.''

''ఏ దేవుడిని నువ్వు కొలుస్తావు ?''

''విష్ణుమూర్తినండీ! శంఖం, చక్రం, గద, ఖడ్గం— అన్నీ ఆయనకున్నాయి ! ఎప్పుడూ పచ్చని పట్టుబట్ట కట్టుకుంటాడు. గరుటాలమంతుడి మీద రివ్వున ఎక్కివచ్చి గజేంద్రుణ్ణి రక్షించాడు !''

''సరే ! దగ్గరకు రా !''

దగ్గరకు వచ్చాడు.

''బొల్లి గద్దనెక్కు రంగయ్యా ! భోంచేసి పోవయ్యా !'' అని శాస్త్ర్లుగారు చెవిలో చెప్పాడు. మూడు మాట్లు అనిపించాడు.

''తృప్తి కలిగిందా ?'' అన్నాడు.

''బ్రహ్మాండమయిన మంత్రం ! మంచి ఉత్సాహంగా ఉందండి ! అప్పుడే నా దేహంలో కెక్కి పోయింది.'' అని, వెంటనే వెళ్లిపోయాడు. ఆ రోజు నుంచీ, రోజూ కూరగాయలు తీసుకువచ్చి అక్కడ పెట్టి ఎక్కువసేపు ఉండకుండా వెళ్లిపోయేవాడు.

మండలం రోజులు గడిచినై.

ఒక రోజున శాస్త్ర్లుగారు, వాడి వంక తేరిపార చూశాడు.


''అల్లా చూస్తారేమిటండీ ! నేను మీ శిష్య పరమాణువును'' అన్నాడు ,వాడు.


అతని శరీరంలో తేజస్సు ధగధగా ప్రకాశిస్తోంది.

''మంత్రం బాగా పునశ్చరణ చేస్తున్నావా ?'' అన్నాడు శాస్త్ర్లుగారు.

''అదే పనండీ ! బాగా పేనుతున్నాను !''

''విష్ణుమూర్తి వచ్చి భోజనం చేసి పోతున్నాడా ? గరుత్మంతుడి మీదనే వస్తున్నాడా ?''





ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి.హెచ్. పి. డి. – ఉయ్యూరు

వెనక రూపాయి ఆస్థి లేకపోయినా ఇరవై వేలు కట్నం గుంజిన మా ఆయినా నేనూ పనిచేసి సాయంత్రం వస్తాం. కాని ఆయన వాలిపోయి కాఫీ అంటారు హాయిగా. నేనా కాఫీ అందించి వంటా వార్పూ చేశాకగాని విశ్రాంతి పొందలేకపోతున్నాను. ఉదయం సరేసరి. మా సంపాదనా సమానమే. కాని విశ్రాంతి సమంకాదంటే – యీ వ్యవస్థ లోపమా? మహిళలకు ఎప్పుడు అన్యాయమే జరుగుతోంది.

★ నిజమే – వ్యవస్థ ఏమిటి? అలవాటే కద? తరతరాలుగా మన తల్లులు, మన సమాజం– యీ పురుషాధిక్యతని పాలుపోసి పెంచింది. అదీ ఒక్క తరంలో ఎలా మటుమాయమవుతుంది?... సంధి కాలంలో యిలా కొందరు సమిధలు కాక తప్పదు. తరువాతేనా 'జీవిత' భాగస్వామ్యం వస్తుందని నాకు నమ్మకంలేదు. ఇప్పటికీ – తెస్తే వండిపడేస్తాను. నేనిలా రెండు పనులూ చేస్తూ బానిసలా బ్రతకడం ఎందుకా? అని విసిగిపోతున్నారు – ఉద్యోగినులైన స్త్రీలు – ఆర్థిక అవసరానికికాని ఆడదాని ఉద్యోగంపై మగవారికెప్పుడూ చిన్నచూపే.

జె. ఆర్. ఆర్. – తుని

ఆడవారు గిన్నెలో పై అన్నం భర్తలకు వడ్డించుతారు. వాళ్లే తినవచ్చునుకదా?

★ తినొచ్చు– ఎవరేనా అలా ముందు తిన కూడదు అంటే! కాని సాధారణంగా భర్తపై పిల్లలపై యింట్లో వారిపై అభిమానం కొద్దీ ఆడది ముందు వాళ్లని గురించి ఆలోచిస్తుంది. తరువాతే 'తను' అనుకుంటుంది. అది రూలు కాదు. ఆడదాని పెద్దమనసు.

ఎం. ఎస్. ఆర్. – బైపల్లి

నేను రోజూ ఒక మొక్కకి నీరుపోసి పెంచుతున్నాను. అది పెద్దదై విరిగి నా మీదే పడితే?

★ మీ కర్మ!

ఎస్. బి. ఆర్. ఆర్. బెల్లంపల్లి

కులాంతర వివాహం చేసుకుంటే యీ సమాజం ఎందుకు ఎత్తి పొడుస్తుంది?

★ అది మీ అపోహ. ఎవరి బ్రతుకు వారు బ్రతక కల్గిన స్థితిలో వుంటే – మీ వ్యక్తిగత జీవితానికి సమాజంతో సంబంధం ఏమిటి?

పి. బి. ఆర్. – సికింద్రాబాదు

రోడ్డుమీద నడచి వెడుతూంటే ఒక అమ్మాయిని గేలిచేశాను. దగ్గరకు పిలిచి చెంపమీద ఒకటి అంటించింది. అప్పుడు 'సాగరసంగమమే ప్రణయ' మంటూ పాట అందుకున్నాను. వెంటనే ఆమె చెప్పు తీసింది. లాభం లేదని పారిపోయాను. ప్రతీకారం ఎలా తీర్చుకోను?

★ ఆమె నడిచే రోడ్డంట నడవకుండా వుండడమే – (లేకపోతే యీ కట్టుకథ నమ్మమంటారా?!)

పి. ఎస్. పి. – చిట్టివలస

ఇటీవల మా 'వుడ్‌బి'తో కలసి పక్కన కూర్చుని సినిమా చూశాను. అమ్మాయి చాలా మూడీగా ప్రవర్తించింది. ఎందుచేత?

★ ఎటుపోయి ఎటొస్తుందోనన్న భయం!... సరదాగా మాట్లాడినా మీరిలాగే 'ఇదేమిటే?' అనుకునేవారే!

జి. వి. – అదోని

మోజు, కోర్కె, మోహం, కామం ఇవన్నీ కలిస్తేనే ప్రేమ పుడుతుందని నేనంటాను. మీరే మంటారు?

★ చాలా ముఖ్యమైనది – ఒకరిపై ఒకరికి 'గౌరవం' వుండడం అన్నది మరిచిపోయారు.

ఎమ్. జి. ఆర్. – భిలాయి

మనిషి పుట్టి ఏం సాధించాలి?

★ పుట్టినది మనిషిపుట్టుక కనుక ఆ గౌరవం నిలుపుకుంటే చాలు.

ప్రేమంటే లౌ కదూ?

★ కాబోలు!

దుర్గ – అరసవిల్లి

వంచింపబడిన స్త్రీని యింకా వంచనకు గురి చేయాలనుకునే యీ సమాజం మారేదెప్పుడు?

★ స్త్రీలకు పాలనాధికారంలో ఎక్కువభాగం లభించినప్పుడు.

ఆర్. డి.హెచ్. – ఆర్.,టి.బి.డ్రామ్

కట్నం తీసుకొని పెళ్లాడే మగవాడిని, కట్నం తీసుకోకుండా పెళ్లాడే మగవాడినీ ఏమనాలి?

★ ఇద్దరి కిద్దరే! ఘనకార్యం చేస్తున్నా మనుకొంటారు?

వై.ఆర్.ఎమ్. – దేవరాపల్లి

నాకు కుల, మత, ధనిక, బీద, ఏ మూఢ నమ్మకాలు పట్టింపు లేవు. మరి మీకు?

★ నాకూ లేవు! ఒక్క స్నేహ పాత్రత వుందా అన్నదే చూస్తాను.

వెంకట్ – ఉరవకొండ

అహింసా పరమా ధర్మహ అన్న బుద్ధుడు భార్యనెల వదిలెను?

★ బుద్ధుడు కాకముందే వదిలాడని చదువుకో లేదా?!

★

"మంత్రం అంటే మాటలా అండీ! మీరు చెప్పిందాయె! అల్లాగే వస్తున్నాడండీ! చేతిలో ముద్ద తీసుకుని నోట్లో పెట్టుకు పోతున్నారండీ!"

శాస్త్రుర్లుగారు తెల్లబోయారు.

"రేపు రా! నీకు ఇంకొక సంగతి చెప్పాలి!" అన్నాడు.

"అల్లాగేనండి! గురువుగారి ఆజ్ఞ మీరుతాను టండీ!" అని, వెళ్లిపోయాడు.

శాస్త్రిగారు ఆలోచనలో పడ్డాడు. వీడి పూర్వ జన్మ సుకృతం మంచిది. క్రిందటి జన్మలలోనే వీడికి పాప క్షయమయి పోయింది. ఏదో సంచితం కారణంగా ఈ జన్మ ఎత్తాడు. వీడు శిష్యపరమాణువు కాదు– శిష్యపర్వతం. నేను అనేకులకు మంత్రాన్నిచ్చాను. వారు అల్పసిద్ధులు కలిగినవని చెప్పడమే కాని, భగవంతుడు ప్రత్యక్షమయినాడని చెప్పలేదు. నాకెప్పుడూ ప్రత్యక్షం కాలేదు – స్వప్నంలో ఏవో నిదర్శనాలు కనబడడం తప్ప! అని అనుకున్నాడు.

శిష్య పర్వతం

మరు రోజు కూరగాయలవాడు వచ్చాడు.

"నీకు ఎల్లా చెప్పాలా అని ఆలోచించాను. రేపు నేను నీతో వస్తాను. అవును కాని, వచ్చిన విష్ణుమూర్తి ఎంతసేపు ఉంటాడు?"

"ఒద్దేసేపు ఉండడండీ! నేను రోజూ మీ దగ్గరకు వచ్చి కూరగాయలిచ్చి వెంటనే వెళ్లిపోతానే, అంతసేపట్లో వెళ్లిపోతాడండీ!"

"రేపేమి చేస్తావంటే, అమాంతంగా, ఆ గరుత్మంతుడి కాలు కటెక్కిన వాటేసుకో! అవలీలగా వైకుంఠానికి వెళ్లిపోతావు. ఈ లోకంలో ఏముంది?"

"అంతేనండీ! ఆ పనే చేస్తాను" అని, వెళ్లిపోయాడు.

శాస్త్రుర్లుగారు వెళ్లి వాళ్లయింటి దగ్గర కాపు వేసుకూర్చున్నాడు. కూరగాయలవాడికి మాత్రమే ఆ మహావిష్ణువు కన్పించాడు. చేతిలో ముద్ద ఖాళీ అవడం శాస్త్రుర్లుగా– చూశాడు. వాడుపైకి లేవడం చూశాడు. వెంటనే వాడి కాలు శాస్త్రుర్లుగారు వాటేసుకుని పైకి లేచిపోతున్నాడు.

పైనుంచి శబ్దం విన్పించింది.

"శాస్త్రుర్లుగారిని వదిలేసేయ్" అని.

"మా గురువుగారు నాతోపాటు రావలసిందే!" అని, శిష్య పర్వతం అంటున్న మాటలు కూడా శాస్త్రుర్లుగారికి వినిపించినై.

కూరగాయలవాడి పెళ్లాం, "నా మొగుడు పైకి లేచిపోతున్నాడు, కూడా శాస్త్రుర్లుగారూ పైకి పోతున్నారు" అని, కేకలు వేసింది. చుట్టు ప్రక్కలవారు ప్రోగయారు.

అప్పటికేవారు మేఘమండలం దాకావెళ్లారు.

శాస్త్రుర్లుగారి భార్యకు, కూరగాయలవాడి భార్య తనకు తెలిసిందేదో చెప్పింది.

ఊళ్లోవాళ్లు ఎవరికి తోచినట్లు వాళ్లు చెప్పుకున్నారు. ఆపైన ఏమి జరిగిందో, వారు వైకుంఠానికి ఆ శరీరాలతో వెళ్లారో, ఇంకొక శరీరాలతో వెళ్లారో ఎవ్వరికీ తెలియదు. ఇది పిట్టకథ, కట్టుకథ – అనేవారూ ఉన్నారు. ★



"భాగ్యలక్ష్మి" లో రంగూన్ రాజా

రంగూన్‌రాజా (గొల్లపూడి మారుతీరావు) గదిలో చిలకతో సరసాలాడుతున్నాడు : "చిలకా ! నువ్వింత బ్రహ్మాండంగా ...వించగలవనుకోలేదు. మనం అనుకున్న ప్లాన్ ఓ–కే అయ్యింది. ఇక నువ్వు అటు ఆ ప్రేమ పిచ్చివాడి పెళ్ళాంగా, ఇటు ప్రక్క నా ప్రేయసిగా ఒకే ఇంట్లో ఉంటాం."

పొంచి వింటూన్న వాణి (సరిత) ఆవేశంతో ఆ గదిలో ప్రవేశించింది – "ఒరేయ్, రంగూన్ రాజా ! ఇదంతా నీ పన్నాగమన్నమాట .. బాస్టర్డ్ ! " అరిచింది.

తాపీగా నే అన్నాడు రంగూన్ రాజా : "బాస్టర్డ్ నికాదే–బావని."

"ఛీ !"

"ఛీ అన్నంత మాత్రాన వరసలు మారవే. ఎందుకంటే – రెండు రకాల బంధుత్వంతోనూ నీకు బావనేగా ?"

"నో ర్మ య్ ! ఇన్నాళ్ళూ విధి నన్ను వెక్కిరిస్తుందని అనుకున్నాను. కాని, కోరి ఓ దౌర్భాగ్యుడు నా జీవితాన్ని నరకం చేస్తున్నాడని నేనూహించలేదు."

"చూడు, డియర్ ! కోరింది దక్కనప్పుడు, దక్కిందాన్ని కోరుకోవడం–ఉత్తమం. చూడూ ! ఆ ముసలిదాని కూతురిగా . నానా కష్టాలూ పడ్డావ్. అది పాత కథ. మరచిపో. ఇప్పటికైనా తెలివి తెచ్చుకొని, మనసు మార్చుకొని – ఓ కోటీశ్వరుడి కోడలిగా, ఈ ప్రియుడి భార్యగా – పిచ్చివాడ్ని వదిలేయ్."

"నా బ్రతుకు నాశనం అయినా ఫరవాలేదు. కాని, నా కారణంగా మురళికి అన్యాయం జరగనివ్వను. ఇప్పుడే నీ బ్రతుకు బట్టబయలు



ముచెర్ల అరుణ 'కల్యాణవీణ'

చేస్తాను."

"తొందరపడకు, అమ్మలూ ! నువ్వు చెప్పే నిజం నిన్ను వీధిన పెడితే ఫరావాలేదు కాని, నన్ను వీధిన పెడితే – అది నాకు పెద్ద నష్టం. అలాంటిది జరిగినరోజున నేనేం చేస్తానో తెలుసా? నా పాత ప్రాసెస్ ప్రకారం సింపుల్‌గా మర్డర్ చేసేస్తాను. ఎవర్నో తెలుసా ? నీ పిచ్చి ప్రియుడైన మురళిని."

వాణి దిగ్భ్రమతో చూస్తూండి పోయింది.

వై. సునీల్ చౌదరి నిర్మించిన సత్యనారాయణ ప్రొడక్షన్స్ "భాగ్యలక్ష్మి" చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : కొమ్మినేని శేషగిరిరావు.

'సీతపుట్టెదేశం'లో మురళీమోహన్, విజయశాంతి



డాక్టర్ డి. వి. ఎన్. రాజు చిత్రానికి కె. బాపయ్య దర్శకత్వం

"మోహన్‌బాబు మా చిత్రంలో హీరో," అన్నారు డాక్టర్ డి. వి. ఎన్. రాజు. ఈయన గతంలో "సింహబలుడు, కలియుగ రాముడు" వగైరా భారీ చిత్రాల నిర్మాతగా ప్రేక్షకులకు పరిచితులే. ఇప్పుడీయన వర్మ ప్రొడక్షన్స్ పతాకంలో తయారుచేసే చిత్రానికి పరుచూరి సోదరులు సంభాషణలు రాస్తున్నారు. చక్రవర్తి సంగీతం, భాస్కరరాజా శిల్పం, ఎస్. ఎస్. శ్యాంబాబు సహకార దర్శకత్వం, సీను నృత్యాలతో కె. బాపయ్య స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు. "మద్రాసులో జూన్ – ఆగస్టు నెలల మధ్య షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు నిర్మాణ సారథ్యం వహించే డి. శ్రీరంగరాజా.



'రోషగాడు' చిరంజీవితో మాధవి

'శశిరేఖా మూవీస్' చిత్రంలో తులసి, ప్రతాప్‌పోతన్

సినిమా

"రాజ్‌కుమార్" లో వాదోపవాదాలు

కోర్టు...బోనులో ముద్దాయి దేవి(అంబిక) నిలుచొనుంది. ఆమె ముఖంలో అమాయకత్వం, దైన్యం గోచరిస్తున్నాయి. జడ్జి (రావు గోపాల రావు) ఆజ్ఞ మేరకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీదేవి (జయసుధ) వాదనకు ఉపక్రమించింది. ఆమె బోను దగ్గరికి వెళ్ళి, ముద్దాయి కళ్ళల్లోకి చూసింది. "అగ్నిసాక్షిగా పెళ్ళాడిన నీ భర్తను నువ్వే హత్య చేశావు కదూ ?"

"అవును," అంది దేవి స్థిరచిత్తంతో.

"నీ అంతట నువ్వే పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి చెప్పావు కదూ ?"

ముద్దాయి అవునన్నట్లు శిరఃకంపనం చేసింది.

"మీ ఫామిలీ డాక్టర్ దగ్గర కూడా ఈ హత్య చేశానని ఒప్పుకున్నావు కదూ ?"

"అవును."

శ్రీదేవి జడ్జివంక తిరిగింది. "యువరానర్ ! దేవి అనే పేరు గల ఈ ముద్దాయి, కట్టుకున్న భర్తనే కసాయి గుండెతో దారుణంగా హత్య చేసి, నదురు బెదురు బాధ భయం లేకుండా ఆ నిజాన్ని ఒప్పుకున్నాక—వాదనలు ప్రతివాదనలు అనవసరం. అయినా, ఆమె తరఫున వాదించటానికి లాయర్ ఎవరూలేరు. ఏమాత్రం జ్ఞానం ఉన్న లాయర్ అయినా వాదించటానికి రారు," అని విజయ గర్వంతో చెప్తున్న తరుణాన డిఫెన్సు లాయర్ రాజకుమార్ (శోభన్‌బాబు) హఠాత్తుగా ప్రవేశించాడు. గంభీర కంఠంతో "యువరానర్ ! ముద్దాయి నేరం ఒప్పుకున్నాక వాదప్రతివాదనలు





అనవసరం అనే పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గారి అజ్ఞానాన్ని ఎదుర్కోడానికి ఎంతో జ్ఞానం అక్కర్లేదు. ఈ ముద్దాయి తరఫున వాదించ డానికి నేనున్నాను," అన్నాడు.

"హఠాత్తుగా కేసులోకి అడుపెట్టి, డిఫెన్స్‌గా వాదిస్తాననే గౌరవనీయులైన లాయర్ రాజ్‌కుమార్‌గారికి ఆవేశం తప్ప ఆలోచన లేదను కుంటాను," అంది దేవి.

"ఆలోచనేకాక న్యాయాన్ని నిలపాలనే ఆశయం కూడా ఉంది కనుకనే వాదిస్తానంటు న్నానని గౌరవనీయులూ, ప్రతిభా సంపన్నులూ అయిన పి. పి. గారు గుర్తిస్తే మంచిది. 'నేను నేరం చేయలేదు' అనే మనిషి విషయంలో వాదోపవాదాలు చేసి ఏ విధంగా నిజాన్ని బయటకు లాగుతామో, 'నేను నేరం చేశాను' అనే మనిషి విషయంలో కూడా అది నిజమో అబద్ధమో తెలుసుకోవాల్సిన బాధ్యత పవిత్రమైన ఈ



'బహుదూరపు బాటసారి'లో
సుజాత, అక్కినేని నాగేశ్వరరావు

న్యాయస్థానానికుందని మనవి చేస్తున్నాను, యువరానర్! అందుకు నాకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను,'' అని రాజ్‌కుమార్ విజ్ఞప్తి చేయగానే ''పర్మిషన్ గ్రాంటెడ్,'' అన్నారు జడ్జి.

శ్రీదేవి ముఖం చిన్నబోయింది. రాజ్‌కుమార్ ముఖం ప్రకాశవంతమైంది.

షాట్‌ను ఓ—కే చేశాక ఈ చిత్ర దర్శకుడు గుత్తా రామినీడు ''తమాషా ఏమిటంటే — పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీదేవి, డిఫెన్స్ లాయర్ రాజ్‌కుమార్ భార్యాభర్తలు. అంతే కాదు; రాజ్‌కుమార్ తండ్రి ఆ జడ్జి. నేరం అంగీకరించిన వ్యక్తిని నిర్దోషిగా నిరూపించేందుకు రాజ్‌కుమార్ ప్రయత్నించడం మరో విశేషం. ఇలాంటి అనూహ్యమైన సంఘటనలెన్నో ఉన్నాయి ఈ చిత్రంలో,'' అని వివరించారు. కోగంటి భాస్కరరావు నిర్మాణ సారధ్యంలో ఆలపాటి రంగారావు నిర్మించే శ్రీనాథ్ మూవీస్ ''రాజ్‌కుమార్'' లో జానకి, నూతన్‌ప్రసాద్, వంకాయల, నిర్మల, మాస్టర్ సురేష్, జయమాలిని, అల్లు రామలింగయ్య తెరముందు; సత్యానంద్, ఇళయరాజా, ఆత్రేయ, ఆరుద్ర, వేటూరి, లక్ష్మణ్‌గోరే తెరవెనుక కృషి చేస్తున్నారు.

తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో శ్రీ కనకదుర్గ ఇంటర్నేషనల్ చిత్రం

''సెంటిమెంట్‌తోపాటు వినోదం ప్రధానాంశాలుగా ఉన్న చిత్రం,'' అన్నారు తాతినేని ప్రసాద్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే పై సంస్థ చిత్రంలో చంద్రమోహన్, రంగనాథ్, సుధాకర్, గొల్లపూడి మారుతీరావు, పూర్ణిమ, తులసి, అన్నపూర్ణ పాల్గొంటారు. మోదుకూరి జాన్సన్ సంభాషణలు, కె. వి. మహదేవన్ సంగీతం, యోగానంద్ ఛాయ, వాలి శిల్పం, నాగేశ్వరరావు కూర్పుతో తాండవకృష్ణ నిర్మాణ సారథి. జూలై 1 నుంచి 20 వరకు గూడూరులో ఒకే షెడ్యూల్లో చిత్రీకరణ ముగుస్తుందని నిర్మాతలు శేషయ్య, జి. శారదాదేవి తెలిపారు.

దూరదర్శన్‌కు రాజశ్రీ విన్నపం

''మా చిత్రాలను గాని, మా చిత్రాలలోని పాటల సన్నివేశాలను గాని దయచేసి ఆదివారాల నాడు మాత్రం ప్రసారం చేయకండి,'' అని దూరదర్శన్ వారిని రాజశ్రీ సంస్థ కోరిందట

జయమాలిని 'మగమహారాజు'లో





సినిమా

22 ఏళ్ళ క్రితం స్వరబద్ధం చేయబడిన గీతం

ప్రముఖ ఉర్దూ కవి స్వర్గీయ జాన్ నిసార్ అక్తర్ ఒక చిత్రం కోసం "మైఁ బహూత్ దూర్ దూర్ చలా జావూంగా" అనే పాట్ను రాశారు. దానికి సర్దార్ మల్లిక్ బాణీలు కూర్చారు కూడా. కారణాంతరాలవల్ల ఆ పాట ఆ చిత్రంలో ఉపయోగింపబడలేదు. 22 ఏళ్ళ తర్వాత ఆ పాట అదే బాణీతో మార్చి 17న "తేరీ నిగా హైఁ" అనే చిత్రంలో చేర్చబడింది.



'అగ్నిజ్వాల'లో నరేష్, జయంతి


దాసరి రచన, దర్శకత్వంలో "కోర్టుపక్షి"

"తెలుగు, కన్నడ భాషల్లో నిర్మించదలిచాం," అన్నారు కొసరాజు భానుప్రసాద్. ఈయన కవరత్నా మూవీస్ పతాకంలో జూన్ నుంచి నిర్మించే "కోర్టుపక్షి" చిత్రానికి దాసరి రచన, దర్శకత్వంతో పాటు ప్రధాన పాత్రను నిర్వహిస్తారు.

జి. ఆర్. ఎస్* కలిగిన క్రొత్త ప్రెస్టేజ్ ఒక్కటే అత్యంత భద్రమైన ప్రెషర్ కుక్కర్


క్రొత్త

ప్రెస్టీజ్



జి ఆర్ ఎస్ అంటే ఏమిటి?


గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ఒక విశిష్టమైన నమూనాలో రూపొందించబడింది. నీరు మరగబెట్టడం ఎంతో నిరపాయకరమో, ఈ సాధనంతో కూడిన ప్రెషర్ కుక్కర్‌తో వంటచేయడం కూడా అంత నిరపాయకరం. ప్రెషర్ కుక్కర్ మూతలో ప్రత్యేకంగా అమర్చబడిన రంధ్రంద్వారా, గేస్కెట్ అపాయకరమైన స్థితిని చేరిన ఆవిరి ఒత్తిడిని అత్యంత భద్రంగా వదలివేస్తుంది. జి ఆర్ ఎస్ అమర్చడంవల్ల 'క్రొత్త ప్రెస్టీజ్' పూర్తి భద్రతగల ఏకైక ప్రెషర్ కుక్కర్‌గా తీర్చి దిద్దబడింది.



అది ఎలా పనిచేస్తుంది?

వంట త్వరగా పూర్తవడానికి ప్రెషర్ కుక్కర్లన్నీ ఆవిరినే ఉపయోగించుకుంటాయి. కొన్ని సమయాలలో కుక్కర్ లోపల ఆవిరి ఒత్తిడి అవసరానికి మించి ఉంటుంది. సాధారణ పరిస్థితులలో ఈ ఆవిరి ఒత్తిడి కుక్కర్ మీది వెయిట్‌వాల్వ్ రంధ్రం ద్వారా బయటకు పోతుంది. అయితే, ఆహార పదార్థాలచే ఈ రంధ్రం కప్పివేయబడినప్పుడు కుక్కర్ ప్రేలిపోయే ప్రమాదం ఉంటుంది.

'క్రొత్త ప్రెస్టీజ్'లో ఎప్పుడైనా ఆవిరి ఒత్తిడి అధికమైనప్పుడు ప్రెషర్ కుక్కర్ మూతలో అమర్చబడిన జి ఆర్ ఎస్ రబ్బర్ గేస్కెట్‌ను సాగేలా చేసి అధిక ఒత్తిడిని అంతర్ముఖంగా, భద్రంగా వదలివేస్తుంది.




జి ఆర్ ఎస్ ఎందుకు అవసరం?

మీరు సేఫ్టీ ప్లగ్‌ను మార్చవలసి వచ్చినప్పుడు మీకు నకిలీది లభించవచ్చు. అవి అత్యవసర సమయాలలో సరిగా పనిచేయదు. దురదృష్టవశాత్తు, సేఫ్టీ ప్లగ్ నకిలీదో,అసలైనదో మీరు గుర్తించలేరు, ప్రమాదాన్ని ఎందుకు కొనితెచ్చుకోవాలి? **జి ఆర్ ఎస్ ఎన్నడూ విఫలంకాదు.**



100% భద్రత



మామూలుగా వంటచేసే పద్ధతిలో జి ఆర్ ఎస్ జోక్యం ఉండదు.

ఉండనే ఉండదు. అందులో మార్చడానికి ఏమీలేదు. రబ్బర్ గేస్కెట్ ఆవిరిని వదలి పెట్టగానే మీరు చేయవలసిందల్లా శుభ్రంచేసి ఒక స్పూన్ సహాయంతో యథాస్థానానికి త్రోయడం మాత్రమే. తరువాత వెయిట్‌వాల్వ్ రంధ్రాన్ని శుభ్రంచేసి కుక్కర్ వాడండి

చిన్నపిల్లలు సైతం నిర్భయంగా వాడగలిగే భద్రమైన కుక్కర్ — అదే గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ కలిగిన "క్రొత్త ప్రెస్టీజ్".

* గేస్కెట్ రిలీజ్ సిస్టమ్

TTK తయారీ.

Prestige



ప్రెస్టీజ్ . . . భారతదేశములో ప్రెషర్ కుక్కర్‌ను ప్రవేశపెట్టినవారు

maa(s) TTP 3 Tel b 82

[illegible]

వక్కలంక పద్మావతి

(గత సంచిక తరువాయి)

నెమ్మదిగా నడుస్తున్న సురేంద్ర చటుక్కున ఏదో గుర్తుకొచ్చినవాడిలా మంజులకేసి చూశాడు.

"మంజూ! గాయత్రి నీ క్లాస్‌మేట్ కాదూ!" అన్నాడు.

మంజుల అతని ప్రశ్నకు సమాధానం చెప్ప లేదు. రెండు నిముషాలు మౌనంగా ఉండి ఆ తర్వాత అంది.

"బియ్యేలో క్లాస్‌మేట్స్‌మే!" అని కొద్ది క్షణాలు ఆగి మళ్ళీ అంది.

"గాయత్రి వాళ్ళు బ్రాహ్మిన్స్ సురేన్! వాళ్ళ నాన్న పరమేశంగారు స్కూల్ టీచరు. ఆయన పరమ నిష్టాగరిష్ఠుడు. దైవభక్తి ఎక్కువ. మహా కోపిష్టి. ఆయనకి ముగ్గురు పిల్లలు. గాయత్రికి పదేళ్ళ వయసులో తల్లి చనిపోయింది. అంత చిన్నవయసులోనే గాయత్రికి యింటి బాధ్యతమీద పడింది. తనకొచ్చే జీతంలోనే గాయత్రిని చదివించారు. కానీ తన తర్వాత తమ్ముడికి, చెల్లెలికి. ఫీజులు కట్టటం కష్టమై గాయత్రి చదువుకి గుడ్‌బై చెప్పేసింది.

సురేన్! గాయత్రిని నువ్వు చూశావుకదా! మగాళ్ళ మతులు పోగొట్టే అందం ఆమెది. ఆడవాళ్ళే ముఖం తిప్పుకోలేరు కాలేజీలో చదువుతుండగా ఎంతమందో మగవాళ్ళు ఆమె కావాలని కోరుకుంటూ కలలు కనేవాళ్ళు. కాలేజీకి యింటికి ఆమె పేరు మీద ఉత్తరాలు వచ్చేవి. గాయత్రి వాటినిచూసి చిన్నగా నవ్వి చదవకుండా చించిపారేసేది. కొన్ని తానే తీసుకుని చదివి వినిపించి పొట్ట పగిలేట్టు నవ్వుకునే వాళ్ళం.

ఒకసారి అలాటి లెటరేదో పరమేశంగారి చేతిలో పడింది. అంతే! గాయత్రిని కాలేజీ మానిపించేశారు. అదికూడా ఒక కారణం. గాయత్రి అందగత్తే కాదు. అందుకుతగ్గ సౌశీల్య వంతురాలుకూడా! కూతురంటే ప్రేమ, విశ్వాసం ఉన్నా తన కూతురు అందాన్ని అందరూ ఆ విధంగా చూడటం ఆయనకి యిష్టం లేక పోయింది. గాయత్రికూడా ఇంటి ఆర్థిక పరిస్థితిని గుర్తించి చదువు మానేసింది.

మేమిద్దరం ప్రాణంగా ఉండేవాళ్ళం. గాయత్రి చదువు మానివేయటంతో నేను ఒంటరిగా ఫీలయ్యాను. డాడీని తీసుకుని పరమేశం గారిని ఒప్పించటానికి వాళ్ళింటికి వెళ్ళాను. మడి ఆచారాల్ని ఈ శతాబ్దంలోకూడా నిష్టగా పాటించే ఆయన అన్యకులస్థులంటే చిన్నచూపు చూసే ఛాందసుడు. కాని కొన్నేళ్ళక్రితం... ఇప్పుడు గాయత్రివాళ్ళున్న యింటి విషయంలో బంధువులెవరో మోసంచేస్తే డాడీనే ఆయన తరఫున వాదించి గెలిపించారు. అందుకే డాడీ అంటే మాత్రం ఆయనకెంతో గౌరవం. అందుకే డాడీ చెప్తే వింటారనుకున్నాను. గాయత్రి తన కూతురిలాంటిదని, ఆమెను తాను చదివిస్తానని అన్నారు. డాడీ సలహాని మొండిగా త్రోసిపుచ్చారాయన.

అలా గాయత్రి చదువు మధ్యలోనే ఆగిపోయింది. ఆ సమస్య అలా తెగిపోయిందంటే ఇప్పుడు మరొకటి. అది ఆమె పెళ్ళి విషయం. ఒక విధంగా చెప్పాలంటే ఆమె అందానికి తగిన వాడు దొరకటమనేది ఇంపాజిబుల్. కానీ ఆమె తనకు అందగాడు కావాలనికూడా కోరుకోవటం లేదు. ఆమె భావాలన్నీ వింతగా ఉంటాయి సురేన్! సంపదకన్నా, అందానికన్నా మంచి మనసుకే ప్రాధాన్యతనిస్తుంది. తన అందాన్ని కాకుండా తన వ్యక్తిత్వానికి గౌరవాన్నివ్వమంటుంది. ఈ రోజుల్లో భార్యనెట్లా చూసుకో వాలో తెలియనివాడికికూడా పెద్ద కట్నాలు కావాలి. వాళ్ళ స్థితినిబట్టి గాయత్రికి ఎలాంటి వాడు వస్తాడోనని నాకు భయంగా ఉంటుంది. గాయత్రిలాంటి అందగత్తె మహారాణిలా బ్రతకాలి. మరి ఎలాటివాడు ఆమెను ఏలుకుంటాడో! ఆమె జీవితం ఎలా జరుగనున్నదో!"

మంజుల చెబుతున్నదంతా కుతూహలంగా, ఆశ్చర్యంగా వింటున్నాడు సురేంద్ర. ఆమె తండ్రిని గురించి వింటుంటే అతనికి ఏదో నిస్పృహలాంటిది కదిలిందెందుకో!

రెండు నిముషాలు ఆలోచనలో పడ్డాడు.

"మంజూ! గాయత్రి తన తండ్రి ఛాందస భావాల్ని వ్యతిరేకించలేదా? లేక తనూ తండ్రి ఐడియాస్‌నే పుణికి పుచ్చుకుందా!"

"ఆహా అదేం కాదు. గాయత్రి అంటే ఆయనకెంత ప్రేమో, తండ్రి అంటే ఆమెకీ అంత భయమూ, భక్తీ. ఆయన చాదస్తం ఆమెకు నచ్చకపోయినా వాటిని కాదనలేదు. కానీ... షి టూ బిలీవ్స్ ఇన్ గాడ్! ఆయనలోని గుణం ఆదొక్కటే ఆమెకొచ్చింది."

ఆమె చెప్తుండగానే గాయత్రి యిల్లు వచ్చేసింది. తలుపు ముందు నిలబడి నెమ్మదిగా మూసివున్న తలుపులమీద శబ్దం చేసింది.

కొంగుతో ముఖం తుడుచుకుంటూ తలుపు తీసిన గాయత్రి ఎదురుగా నిల్చున్న మంజుల్ని చూసి నవ్వి, వెనక నిలబడివున్న సురేంద్రను ఆశ్చర్యపోయి చూసింది.

"ఏమిటే అలా నిలబడిపోయావు. మమ్మల్ని లోపలికి రానీయవా?" నవ్వుతూ అడిగింది మంజుల.

ఉలిక్కిపడిన గాయత్రి, "సారి, రండి లోపలికి" అంటూ ఆహ్వానించింది.

మంజుల వెనకే లోపలికి అడుగుపెట్టాడు అతను కూడా!

సురేంద్రకి కుర్చీ చూపించి కూర్చోమంది. మంజుల కూడా ప్రక్కన కుర్చీలో కూర్చుంటూ, "నాన్నగారు లేరా?" అంది.

"లోపల పూజ చేసుకుంటున్నారు. కిరణ్, బేబీ బైటకు వెళ్ళారు ఆడుకోవటానికి. కూర్చోండి, కాఫీ తీసుకొస్తాను" అంటూ లోపలికి వెళ్ళింది గాయత్రి.

సురేంద్ర ఇల్లంతా ఒక్కసారి పరిశీలించాడు. యిల్లు చిన్నదైనా అందంగా, శుభ్రంగా ఉంది. సామానంతా పొందికగా సర్దినట్లుంది.

"ఏమిటి సురేన్! అంత పరిశీలనగా చూస్తున్నావు, యింటినా! లోపలికంటే, వెనక చాలా ఖాళీస్థలముంది. అక్కడ ఎన్నో రకాల పూలమొక్కలు. చాలా అందంగా హాయిగా వుంటుంది. చూద్దామా!" అంది.

తలూపాడు. అతను.

గాయత్రి కాఫీ తెచ్చేసరికి వాళ్ళిద్దరు అక్కడ లేరు. పెరట్లోకేసి వెళ్ళింది.

అక్కడ చెట్లకు విరబూసిన రకరకాల

జరిగిన కథ — 1 : సురేంద్ర ఉద్యోగ నిమిత్తమై తన తండ్రికి మిత్రుడైన విశ్వనాథంగారింటికి వస్తాడు. మంజుల విశ్వనాథంగారి కుమార్తె. విశ్వనాథంగారి కుటుంబంతో కచేరికి వెళ్ళగా అక్కడ గాయత్రి పరిచయం అవుతుంది. మంజులతో గాయత్రి ఇంటికి బయల్దేరుతాడు సురేంద్ర.



గులాబీలు చూపిస్తూ, "గాయత్రికి గులాబీలంటే చాలా యిష్టం సురేంద్రా ! అందుకే పెరట్లో గులాబీతోట వేసుకుంది" అంది.

వాళ్ళకు కాస్త దూరంలో ఉన్న సన్నజాజి చెట్టుకి విరబూసిన మొగ్గల్ని చూడగానే మంజుల ప్రాణం లేచి వచ్చింది. ఇప్పుడే వస్తానంటూ అటుగా పరుగుతీసింది.


ఆ పువ్వుల్ని చూస్తుంటే సురేంద్రకి ప్రతి పువ్వులోను గాయత్రి రూపమే కనిపిస్తోంది. ఎంతసేపు చూసినా తనివితీరటం లేదు. అక్కడి నుంచి కదలబుద్ధి కావటం లేదు. ఆ చెట్ల మధ్య పచ్చగడ్డి మీద చతికిలబడ్డాడు.

గాయత్రి అతన్ని చూస్తూ, "అరే, అదేమిటి ఇక్కడ కూర్చుండిపోయారు. లోపలికి రండి. లేకపోతే ఛైర్స్ తెమ్మంటారా ?" అంది నొచ్చుకుంటూ.

తలెత్తి ఒక్కసారి గాయత్రిని చూశాడు.

ఆ చెట్ల మధ్య ఆమె వనదేవతలా కనిపించింది. ఆమె కట్టుకున్న ముదురు నీలం రంగు చీర ఆమె శరీరఛాయకు అంతులేని సౌందర్యాన్ని తెచ్చిపెడుతోంది. నీలం చీరలో ఆమె అందం ఆకాశం నీలంతో పోటీ పడుతోంది. ఆ తోటలో వస్తున్న గాలికి ముంగురులు రేగి ముఖాన్ని గోముగా తాకుతున్నాయి. పశ్చిమానికి పారిపోతున్న సూర్యుని నీరెండపడి ఆమె శరీరం తళతళ మెరుస్తూంది.

సులభముగా ఇంగ్లీషు మాట్లాడుటకు



బాలాజీస్ ఈసీ వే టు స్పీక్ ఇంగ్లీష్

బడిలో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు, ఇంగ్లీషు చదివికూడా వ్యాకరణ సంశయము గలవారికి, వ్యాకరణ లోపములు లేకుండా సరళముగా ఇంగ్లీషు మాట్లాడుటకు, వ్రాయుటకు, నేర్పించుటకు ఉపకరించే పుస్తకం!

ఉద్యోగులు, వ్యాపారస్థులు, ఇంగ్లీషులో ఎక్కువ పరిజ్ఞానము లేనివారికి, తెలుగుద్వారానే వ్యాకరణబద్ధంగా ఇంగ్లీషు నేర్చుకొనుటకు ఇది ఒక మంచి సాధనము!

ఈ పుస్తకం చదవడం ప్రారంభించగానే మీతోబాటుగా ఒక ఉపాధ్యాయుడు తోడున్నట్లే భావించగలరు!

మీ ఊరిలోని అన్ని బుక్‌షాపుల లోను లభిస్తుంది. వెల. రూ. 19-50

వివరములకు :
బాలాజీ పబ్లికేషన్స్
103, పైక్రాఫ్ట్సురోడ్, మద్రాసు-600 014.

BALAJI PUBLICATIONS
103, PYCROFTS ROAD
MADRAS-600 014

devi adv, mr 13

ఇది మేఘ సందేశమూ...

ఇంత అందం ఈమెకు ఏ దేవుడు ప్రసాదించాడు ? మహారాజులు రాజ్యం చేసిన కాలంలో యువరాణిగా జన్మించాల్సిన ఈమె పొరపాటున ఈ కాలంలో ఇలా ఇక్కడ పుట్టిందేమో! ఆమెను చేసుకోబోయేవాడు ఆమెను, ఆమె అందాన్ని అద్భుతంగా, ఒక వరంగా భావించి కాపాడుకోవాలే కానీ, ఆమెను ఉన్నతంగా, ఆమె అందాన్ని భక్తిగా చూడని మూర్ఖుడు, సామాన్యుడు ఆమెకు భర్త కాకూడదు.

ఆమె ఎదురుగా నిల్చుని ఉండగానే అతని ఆలోచనలు ఆ విధంగా సాగిపోతున్నాయి.

మైమరపుగా తననే చూస్తున్న సురేంద్రను చూసి రెప్పవేయకుండా అతన్ని చూస్తూ బొమ్మలా నిలబడిపోయింది గాయత్రి.

"ఇతన్ని చూస్తుంటే తన మనసుకేదో వింత అనుభూతి కలుగుతూంది. చూడగానే ఆకర్షించే అతని రూపం, సంస్కారం మూర్తీభవించిన అతని ప్రవర్తన...అతన్ని చూస్తుంటే తనలో ఏవో క్రొత్త ఆలోచనలు చిగురిస్తున్నాయి. ఎందుకిలా జరుగుతోంది ? ఇలాటి ఆలోచనలు తనకు తగునా ? అతనికి తనకి కలయిక అనేది సంభవమేనా ? ఆ తర్వాత ఆమె ఆలోచించలేకపోయింది. వాస్తవ జగత్తులోకి వచ్చిపడింది.

తనను చూసినప్పుడు ఆమె కళ్ళల్లో కాంతి మెరవటం చూసి తన్మయుడయ్యాడు సురేంద్ర.

"ఏమిటలా చూస్తున్నారు ? కాఫీ తీసుకోండి" అంది కప్పు అతని చేతికందిస్తూ.

"నీ కళ్ళల్లో నా ప్రతిబింబాన్ని చూసుకుంటున్నాను. నా కోరికలన్నీ నీ ముందు పరచి, నన్ను కరుణించమని వేడుకుంటున్నాను. నా ఆలోచనల్ని అణగారిపోనీయ వద్దంటున్నాను గాయత్రీ" ఆమెతో ఆ మాటలు చెప్పాలని అతని మనసు తొందర పడింది. కానీ ఒక్క మాటా పెదవి దాటి పైకిరాలేదు.

మౌనంగా ఉన్న అతిన్ని చూసి, "ఏమ్మల్నే కాఫీ తీసుకోండి" అంది గాయత్రి కాస్త గట్టిగా!

మొదటిసారిగా 'గాయత్రీ' అని పిల్చాడు మార్దవంగా !

ఆ పిలుపు ఆమెను తన్మయత్వంలో ముంచింది. మళ్ళీ మళ్ళీ ఆ పిలుపే వినాలనిపించింది.

"ఓహ్ ఏమిటలా కొండపల్లి బొమ్మల్లా అందంగా ఎక్కడివాళ్ళక్కడ ఉండిపోయారు ?" దోసిట నిండా పూలు పట్టుకుని వచ్చింది మంజుల.

గాయత్రి తేరుకుని, "నీ కోసమే చూస్తున్నాను మంజూ ! కాఫీ తీసుకోండి యిద్దరూ !" అంది.

"కూర్చో గాయత్రి, ఇక్కడే హాయిగా ఉంది. కాసేపు కబుర్లు చెప్పుకుందాం" కింద చతికిలబడుతూ అంది.

కాఫీ వాళ్ళ చేతికిచ్చి తమా మంజుల ప్రక్కన కూర్చుంది.

"ఆ కాస్త జుట్టులో పువ్వులెలా పెట్టుకుంటావు మంజూ, చాలా పువ్వులు కోసినట్లున్నావు" అన్నాడు వెక్కిరింపుగా నవ్వుతూ.

"ఏయ్, నా జుట్టును వెక్కిరిస్తున్నావా సురేన్ ! చూస్తుండు ఈ పువ్వులన్నీ నా తల్లోనే ఎలా పెట్టుకుంటానో! నువ్వే ఎంత బావున్నాయో అంటావు" చిరుకోపంగా అంది

"గాయత్రీ ! మీ నాన్నగారి పూజ ఇంకా కాలేదా ? అబ్బ, ఇంకెంతసేపే ! నువ్వుకూడా ఆయనతోపాటు కూర్చుంటావేమోకదా ! మేం వచ్చి నిన్ను డిస్టర్బ్ చేసినట్టున్నాము. మీ దేవునికి కోపంవచ్చి మా యిద్దర్నీ శపిస్తాడేమో' భయం నటిస్తూ అంది మంజుల.

"మంజూ ! నీకెన్నిసార్లు చెప్పాను అలా జోక్ చేయద్దని. దేవుడున్నాడో, లేడో నేనుకానీ నువ్వుకానీ ఎవ్వరూ చూడలేదు. ఎప్పుడూ ప్రతిదానికి సైంటిఫిక్‌గా ఆలోచించమంటావు. నువ్వు కడుతున్న ఆ పువ్వులు ఏ సైంటిస్టునయినా తయారుచేయమను. ప్రతి విషయంలో ఆసక్తి ఉండాలి. అది అభివృద్ధికి చిహ్నం."

గాయత్రి మాటలు సురేంద్ర మౌనంగా వింటున్నాడు. "దేవుడంటే ఆసక్తి చూపటం వల్ల వచ్చే లాభం ఏమిటి గాయత్రీ !" అన్నాడు మామూలుగా.

"మానవుడు ఒక విధమైన ఔన్నత్యాన్ని అందుకోవాలని చేసే ప్రయత్నమిది. ఏదైనా లాభం చేకూరుతుందని, మూర్ఖంతోనో, భయంతోనో దేవునిమీద భక్తి ఏర్పరచుకోకూడదు. నిజంగా భగవంతుణ్ణినమ్మే భక్తుడు తన రక్తంతో తాను నమ్మిన దేవతకి అభిషేకం చేయటానికి కూడా వెనుతీయడు.

అది మూర్ఖత్వమే అయినా, అతనికా విశ్వాసంలో... తన ఆత్మకు తృప్తి, తన బ్రతుక్కి పరమార్థం లభించాయనుకుంటాడు. ఆ విధంగా అతనికి కలిగిన ఆ తృప్తి మరోదానివల్ల కూడా పొందే అవకాశం వుందని మనం చెప్పినా అతను నమ్మడు !"

"అలాటి భక్తుణ్ణి ఒక్కరిని చూపిస్తారా మీరు ?"

"చూపించలేకపోవచ్చు ! ఈతరం మనుష్యుల్లో మనోతర్కం హెచ్చాయి, ఉన్నతాలు అనే విషయాలమీద భక్తి తగ్గి, అతి నాగరికత, అంతులేని అభివృద్ధి; వీటితోపాటుగా అర్థంలేని జీవితగమనాలూ, అమితమైన కుటిలత్వాలు హెచ్చవుతున్నాయి. దానివల్ల పువ్వులో అందం, తేనెలో మాధుర్యం, దేవుడిమీద భక్తి అన్నీ అబద్ధాలయిపోయాయి !"

"అఫ్‌కోర్స్ ! మీరు చెప్పిన దాంట్లోనూ నిజం వుండొచ్చు ! కానీ నిజమైన ఆస్తికత్వం, ప్రజల్లో ప్రబలివున్నా, మీరు చెప్పినవన్నీ

నిమిషాలకు అతని కారు రివ్వున దూసుకుపోగానే మంజుల ఉత్సాహంగా ఇవతలికి వచ్చింది.

"ఎవరు మంజులా అతను ?" ఆనందం తొణికిసలాడుతున్న ఆమె మొహంలోకి చూస్తూ అడిగాడు.

ఆ మొహంలో సిగ్గు దొంతరలు ముంచు కొచ్చాయి.

"సారీ సురేన్ ! చాలా రోజుల్నుంచి చెప్పా లనుకుంటూనే ఎందుకో చెప్పలేక పోయాను. ఏమనుకోకు. అతను 'వినోద్' అని మా ఫామిలీ ఫ్రెండు, నాన్నగారి కొలీగ్ ప్రభాకరరావుగారి అబ్బాయి. ఎం. డి. పూర్తిచేశాడు. యూనివర్శిటీ ఫస్టు కూడా ! మెరిట్‌మీద మలేసియా వెళ్ళ బోతున్నాడు రీసెర్చికోసం. మేం ప్రేమించు కున్నాం, వివాహం చేసుకోవాలనుకుంటున్నాం."

చివరిమాట చెపుతూ సిగ్గుతో తలవంచు కుంది.

మంజుల్ని నవ్వుతూ చూశాడు. ఆమెచేతిని పట్టుకుని అభినందిస్తూ గట్టిగా షేక్ హాండ్ ఇచ్చాడు.

"కంగ్రాట్యులేషన్స్ మంజూ ! నీ సెలెక్షన్ చాలా నచ్చింది నాకు, అయామ్ వెరీ గ్లాడ్" అన్నాడు.

"నీకు పరిచయం చేద్దామనుకున్నాను కాని నాలుగు నెల్లనుండి అతను మద్రాసులో వుంటూ వాళ్ళ ఫ్రెండ్‌కి ప్రాక్టీస్‌లో సహకరిస్తూ ఇంప్రూవ్ అవుతున్నాడు. ఈరోజే వచ్చాడట. మనింటికే రాబోతుంటే మనమే కనిపించాం. సినిమాకి రమ్మని చెప్పాను. ఏదో పని చూసుకుని పది నిమిషాల్లో హాలుకి వస్తానన్నాడు. అక్కడ నీకు పరిచయం చేస్తాను" — అంటూ ఆమె చెప్తుండగానే హాలుదగ్గర కొచ్చేశారు ఇద్దరూ.

సురేంద్ర వెళ్ళి మూడు టికెట్లు తీసు కొచ్చాడు. ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ నిలబడ్డారు.

"మంజూ ! మరి అంకుల్‌కి యీ విషయం తెలుసా ?"

"ఉహూ ! డాడీకి తెలీదు. వినోద్ మీద ఇష్టం, అయిష్టం లాటి అభిప్రాయాలు లేవు. పైగా డాడీ దృష్టి ఇప్పుడు బైట అబ్బాయిల మీదికి పోవటం లేదు."

"మరి !"

"అందమైన బుద్ధిమంతుడు అయిన సురేంద్ర ఎదురుగా కనిపిస్తుంటే బైట సంబంధాలకోసం వెతికే ఖర్మ ఎవరికి మాత్రం పడుతుంది" అంది హాస్యంగా.

ఉలిక్కిపడ్డాడు సురేంద్ర. "ఏమిటి మంజూ. నీ మాటలు నాకు అర్థం కావటం లేదు" అన్నాడు కంగారుగా.

"అవును సురేన్, డాడీకి నువ్వంటే చాలా అభిమానం. ఆ అభిమానం ఇప్పుడు నిన్ను మా ఇంటి అల్లుడిని చేసుకునేవరకూ తిరిగింది. మమ్మీ, డాడీ యీ విషయం మాట్లాడు కుంటుంటే విన్నాను. అప్పుడే నీతో చెప్పాలను కున్నాను గానీ... సమయం సందర్భం లేకుండా; ఎలా చెప్పటం అనిపించింది. నీ సజెషన్ ఏమిటి సురేన్ ?" ఆసక్తిగా అడిగింది.

వెంటనే అతనికేం సమాధానం చెప్పాలో అర్థం కాలేదు. కాసేపటికి తేరుకుని అన్నాడు.

"నా సజెషన్ ఏం వుంటుంది మంజూ ! అంకుల్‌కి నేనంటే ఎంత అభిమానమో ... ఆయన మాటంటే నాకూ అంత గౌరవం. అంకుల్ నన్ను అడిగితే, ఆయన మాట త్రోసి పుచ్చి, ఆ అభిమానం ఎలా పోగొట్టుకోగలను ? నేను కాదంటే ఆయన బాధపడతారు. అది నాకు ఇష్టం లేదు."

మంజుల నివ్వెరపోయి చూసింది. సురేంద్ర నిజంగానే అలా అంటున్నాడా — లేక ఏడిపిస్తు న్నాడా ! అదే నిజం అయితే డాడీ తన మాట వినిపించుకుంటారా !! ఆ ఊహతో ఆమె మనసు దుఃఖంతో వణికింది. పాలిపోయిన మొహంతో అతన్ని చూసింది.





డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఎమ్. కె. – విశాఖపట్నం

నేను 11 వ ఏట నుండి చదువుకి, చూపుకి (+) 13.5 మరియు (+) 12.5 కళ్ళద్దాలు వాడుతున్నాను. యిప్పుడు నా వయస్సు 33 సంవత్సరములు. నేను సాంసారిక జీవితానికి పనికివస్తానా ? మా చుట్టాలాయనికి 40 ఏళ్ళ ప్రాయంలోనే పూర్తి గుడ్డి అయిపోయినది. నాకు 15, 20 రోజుల కొకమారు తలనెప్పి, జ్వరము వస్తూంటుంది. ఒక్క నిద్ర, స్నానం సమయంలో తప్ప మిగతా సమయాలలో కళ్ళద్దాలు ఖచ్చితంగా వుంటాయి.

★ మీరు వ్రాసినట్లుగా మీకు ఇవ్వబడిన కళ్ల అద్దాల పవరు + (ప్లస్) అవునా కాదా అనేది నా అనుమానం. మామూలుగా చిన్న వయస్సు వారికి – (మైనస్) పవర్ ఉండటం సహజం.

కళ్ళ పవర్‌కీ సాంసారిక జీవితానికీ సంబంధం ఏమీలేదు. పవర్ ఇంత అధికంగా ఉన్నప్పుడు వెంట వెంటనే నిపుణుల వద్ద పరీక్ష చేయించు కోవలసి ఉంటుంది. దీనివల్ల జ్వరంవచ్చే అవకాశం ఉండదు. ఇంత పవర్ అధికంగా ఉండటానికి కెరటో కోనస్ అనే కళ్లరోగం కారణం అయి ఉండవచ్చును. దీనికిగాను నిపుణుల చేత పరీక్ష చేయించుకోవాలి.

కె. జె. పి. పి. – విజయవాడ

నా దంతములు (క్రింది వరుస) గారపట్టి అసహ్యంగా కన్పించుచున్నవి. ఎన్ని రకాల టూత్ పేస్టులు వాడినా ఫలితం లేదు.

★ కొందరికి లాలాజలంలో కాల్షియం అధికంగా ఉన్నా, యాసిడ్ ప్రమాణం అధికంగా ఉన్నా ఇలా గారపట్టే అవకాశం ఉంటుంది. మొదటినుంచీ దంతధావనకి తగిన శ్రద్ధ తీసుకొంటే ఇలా అయ్యే అవకాశం ఉండదు. టూత్ పేస్టులు మార్చినందువల్ల ఫలితం ఉండదు. దంత వైద్యులవద్ద క్లీన్ చేయించు కోవటం మాత్రమే మీరు చేయవలసిన పని.

జి. వి. ఆర్. ఎస్. – తెనాలి

నా వయస్సు 20 సం॥లు. నేను డిగ్రీ పూర్తి చేశాను. నాకు యింతవరకు మీసాలు రాలేదు. నాకంటే తక్కువ వయస్సు ఉన్న వారికి మీసాలు వస్తున్నాయి.

★ కొందరికి సహజంగానే ఆలస్యంగా సెకండరీ సెక్స్ లక్షణాలు రావటం జరుగుతుంది. ఈ మార్పులన్నీ సెక్స్ గ్రంధుల పనితనాన్నిబట్టి ఉంటాయి. కొందరికి మాత్రం పిట్యూటరీ గ్రంధి నుంచి తయారయ్యే హార్మోనుల లోపం వల్ల ఆలస్యం అవటం జరుగుతుంది. కొన్నాళ్ళు చూసిన తర్వాత వైద్యులవద్ద పరీక్షచేయించుకొని వారి సలహా ప్రకారం మందులు వాడండి. అనాలోచితంగా హార్మోనులు వాడటం వల్ల అవాంతరాలేర్పడే అవకాశం ఉంది.

ఎస్. వి. – కడప

నా వయస్సు 22 సం॥లు. అంగముమీద ఉండే చర్మం ముందుకి వెనక్కి జరగకుండా ఉన్నది. ఈ విషయంగా డాక్టరుతో సంప్రదిస్తే సున్తీ చేయించుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. ఆపరేషన్ అంటే నాకు భయమవుతూ ఉంది. ఆపరేషన్ చేసేందుకు ఎంతసేపు పడుతుంది ? ఎన్ని రోజులకి మానుతుంది?

★ దీనికి సర్కమ్ సిషన్ అనే ఆపరేషన్ చేయవలసి ఉంటుంది. ఈ ఆపరేషన్‌కి 15 నిముషములు పడుతుంది. ఒక వారం పది రోజులలో పుండు పూర్తిగా మానిపోతుంది. ★

ఇది మేఘ సందేశమూ...

"డాడీతో నిజంగానే అలా అంటావా సురేన్ ?"

"ఏం చేయను మంజూ; ధైర్యం వుంటే, నేను వినోద్‌ని ప్రేమించాను, అతన్నే చేసు కుంటాను" అని చెప్పెయ్ ! అప్పుడు చేసేది లేక అంకుల్ పెళ్ళి ప్రయత్నంలో మునిగిపోతారు," అన్నాడు నవ్వుతూ !

"వెంటనే డాడీ ఒప్పుకోరేమో సురేన్ ! యీ విషయంలో నువ్వే కాస్త సహాయం చేయాలి ! నీ మాటయితే ఆయన తప్పకుండా వింటారు," దీనంగా అర్థించింది.

సురేంద్ర నవ్వు ఆపుకుంటూ అన్నాడు "ప్లీజ్ మంజూ ! నన్ను అపార్థం చేసుకోకు. అంకుల్ మాటకు ఎదురు చెప్పలేను."

మంజులకి కోపం వచ్చేసింది. "సరే ! నేనూ చెప్తాను. ఆశ్రమంలో రెండు గంటలసేపు రెప్ప వాల్చకుండా గాయత్రిని చూసిన ఖ్యాతి సురేంద్ర గారికే దక్కింది. అలాటి చలపచిత్తుణ్ణి, వ్యక్తిత్వం లేని వాణ్ణి ఎలా చేసుకోమంటారని అడుగుతాను." రోషంతో ఆమె ముక్కుపుటాలు అదిరాయి. మొహం ఎర్రగా కందిపోయింది.

ఇంతలో వినోద్ ఎదురుగా కనిపించాడు నవ్వుతూ !! సురేంద్ర కూడా నవ్వుతూ అతన్ని చూశాడు. మంజుల తేరుకుని వాళ్ళిదర్నీ ఒకరి కొకర్ని పరిచయం చేసింది.

ఇద్దరూ షేక్‌హాండ్ ఇచ్చుకున్నారు స్నేహ పూర్వకంగా !

"సారీ మంజూ ! నువ్వు చిన్నపిల్లలా ఇలా అల్లరి చేస్తుంటే నాకు మరీ మరీ చూడాలని పిస్తుంది. అందుకే అలా జోక్ చేశాను. తర్వాత మాట్లాడుకుందాంగానీ... పిక్చర్ బిగిన్ చేశారను కుంటాను. పదండి వెళ్దాం" అంటూ బాల్కనీ వైపు దారితీశాడు.

"వెరీగుడ్ ! థాంక్యూ !" అంటూ అభిమానంగా అంటూ వినోద్ చేయి పుచ్చుకుని అతన్ని అనుసరించింది. వినోద్ ఏమీ అర్థం కాకపోయినా నవ్వుకుని వూరుకున్నాడు.

పిక్చర్ బిగిన్ అయిందగ్గర్నుంచి వినోద్, మంజుల దగ్గరగా జరిగి గుసగుసలు మాట్లాడు కోవటం, నవ్వుకోవటం గమనించాడు సురేంద్ర. అసలు వాళ్ళు సినిమా చూడాలని వస్తేకదా అనుకుని మెల్లగా తనలో తనే నవ్వుకుని సినిమా చూడటంలో నిమగ్నమయాడు.

"మంజూ ! సురేంద్ర నాకు విలన్ కాదు కదా ?" అన్నాడు మెల్లగా వినోద్. "ఛఛ ! ఏంకాదు, మా ఇంటి అల్లుడు మాత్రమే", అంది సురేంద్రని క్రీగంట చూస్తూ.

"వ్వాట్ ! మనకు పుట్టబోయే బేబీకి హజ్బెండ్‌ని చూసేశావన్న మాట. హమ్మయ్య. నాకు శ్రమ తప్పింది. అయితే ఇక నీదే ఆలస్యం మరి పాపని ఎప్పుడు ఇస్తావో..." కొంటెగా అన్నాడు వినోద్.

"ఛీ... పో... " అంది సిగ్గుగా.

మంజుల చేతిని మెల్లగా నొక్కి "నీకిలాంటి బెస్ట్ ఫ్రెండ్ వున్నాడని నాకెప్పుడూ చెప్పలేదే మంజూ" అన్నాడు ఆమె అప్పటివరకూ చెప్పిన విషయాలు విని. **(ఇంకా వుంది)**

ఆప్కోవారి వేసవి ప్రత్యేక ప్రదర్శన మరియు అమ్మకం

ఈ వేసవికి ఆప్కోవారి చేనేత ప్రదర్శన మరియు అమ్మకంలో కొనుగోలు చేసి 20% మరియు అంతకు పైగా తగ్గింపు పొందండి. ఈ సదుపాయం ఆప్కో వారి అన్ని షోరూముల్లో, జిల్లా కేంద్రాల్లో 16 మే నుండి 18 జూన్ వరకు వినియోగించుకోండి.

16 మే నుండి
18 జూన్ '83 వరకు
20% మరియు
అంతకుపైగా
తగ్గింపు

ఆప్కో
చేనేతలు

చేనేతలను ప్రోత్సహించండి

ఆప్కో
చేనేతలు కొనండి

kiron/apco/83

స్పెషల్ కౌంటర్



-సుస్మితా రమణమూర్తి

సాయంత్రం అయిదు గంటలు కావస్తున్నా సూర్యుడింకా మండిపోతూనే వున్నాడు.

బస్టాప్లో ఖాళీ లేకుండా కూర్చబడ్డ బంగాళా దుంపల్లా ఆగివున్న బస్సులోని జనం క్రిక్కిరిసిపోయి వున్నారు.

బస్సు కదిలితే వూపిరి పీల్చుకోడానికి కాస్త గాలైనా వస్తుందన్న ఆసతో ఎదురుచూసి...ఎదురు చూసిన ప్రయాణీకుల ఓపిక నశించిపోయింది.

తలోరకంగా వాళ్ళలో వాళ్ళే స్వగతంలా నిట్టూర్పులు విడుస్తున్నారు.

''ఈ తద్దినం కోరి కోరి మనం తెచ్చుకుందే! ఇప్పుడు వాపోతే ఏంలాభం !? ...''

''చేతులు కాలింతర్వాత ఆకులు పట్టుకున్నట్లుంది మన పరిస్థితి ! గవర్నమెంటు బస్సులొస్తే యాక్సిడెంట్లు తగ్గుతాయనుకుని సంబరపడ్డాంగాని ఇలా మనల్ని చంపుకుతింటారని కల్లోకూడా అనుకున్నామా !! ...''

''వేళకి రావు. వేళకి పోవు, వస్తే అన్ని బస్సులూ ఒకేసారి జట్టు కట్టుకుని మరీ వస్తాయ్ !...''

''దూరవు కొండలు నునుపన్న సామెత పట్టేనే పుట్టిందా !? ... ఈ లంపటం తల కెత్తుకోడం కోసం—ఎంతమంది విద్యార్థులు చదువులు తగలడ్డాయని ! ఎన్ని ఘోరాలు జరిగాయని ! !''

''అలాగనుకుంటే ఎలా ? ... మనం ఆశించినట్లు బస్సులొచ్చాయ్ ! యాక్సిడెంట్లూ తగ్గాయి కదా ? ఇక అవక తవకలనేవి ప్రతి దాంట్లోనూ వుంటాయ్ ! వాటిని కట్ చేసే విధానాల గురించి ఆలోచించాలి గాని — మరీ ఇలా జావకారిపోతే ఏం లాభం చెప్పండి ? ...''

''... ... ...''

''... ... ...''

అలా వాపోతున్నవారు కొందరైతే— మరి కొందరు ''రయిట్ ! రయిట్ !!'' అంటూ అదే పనిగా ఫుట్ బోర్డు మీద అతికష్టంతో ఫీట్స్‌చేస్తున్న వాళ్ళు దభీ దభీమని బస్సుమీద బాదేస్తున్నారు. టిఫిన్— కాఫీ సేవించి, సిగరెట్‌దమ్ములోని మజాను ఆస్వాదిస్తూ వచ్చిన కండక్టరు—డ్రయివర్ ప్రయాణీకుల బాధను అర్థంచేసుకున్న వాళ్ళలా వెంటనే తమ విధినిర్వహణలో మునిగిపోయారు. బస్సు ముందుకి కదలడంతో 'హమ్మయ్య !' అనుకుని సంతృప్తిపడి అంతవరకూ పడ్డ బాధను ఇట్టే మరచి పోయారంతా.

ఓ అరగంట గడచింతర్వాత బస్సు సూపర్ బజారుదగ్గర ఆగ్గా— అందరితోబాటు చక్రవర్తి, తన భార్యామణి సుందరికూడా దిగారు.

''ఆటోలో పోదాంవనుకుంటే వినిపించుకున్నారుకాదు, ఇప్పుడు చూడండి— మన మొహాలెలా వున్నాయో ?... ఈ చెమటకంపుతో— జిడ్డు ముఖాలతో మనం రిసిప్షన్‌కి ఎలా వెళ్ళడంవండీ ? పార్టీ లేదు, గీర్టీ లేరు, పదండి మళ్ళీ ఈ బస్సులోనే మనింటికి పోదాం.'' భర్త తనమాట కాదంటూ బస్సులో తీసుకొచ్చినందుకు రోడ్డుమీదే చక్రవర్తిని దుమ్మెత్తిపోయ సాగిందామె.

''కాసేపు గాల్లో తిరిగితే చెమటదే పోతుంది. నీ హేండ్‌బేగ్‌లోని సెంట్ బాటిల్‌కి కాస్త పని కల్పించావంటే నా న వంటిని అంటిపెట్టుకున్న సుగంధం— ఆ సెంట్ పరిమళంలో ఇట్టే కలసిపోతుంది. మరేం వర్లేదు పద ! వాళ్ళ పెళ్ళికీ వెళ్ళలేకపోయాం. కనీసం రిసిప్షన్‌కైనా వెళ్ళకపోతే ఏం బావుంటుంది చెప్పు ?''

''అలా అంటే ఎలాగండీ ? కాస్త ముఖం కడుక్కుని— పౌడరు పూసుకుంటేగాని ముఖం తేట పడదు. మీ కంతగా వెళ్ళాలనివుంటే మీరు వెళ్ళి రండి. నే మాత్రం రాను.''

''నీవు లేకుండా నేవెళ్తే ఏం బావుంటుంది!.. సరే ! ముందా ఫోటోస్టుడియోకి పద.'' అంటూ ఎదురుగావున్న ఫోటోస్టుడియో చూపించాడు తను.

''ముఖం కడుక్కోడానికి పదో — పదిహేనో తగలేసి ఫోటో తీయించుకోవాలా !? ... శుభ్రంగా ఆటోలోవస్తే ఈ గొడవుండేది కాదుగదా ?'' అంటూ అయిష్టంగా భర్తను అనుసరించింది సుందరి.

వీళ్ళిద్దరినీ చూసిన ప్రొప్రయిటరు, ''ఏ సైజ ఫోటో తీయాలండీ ?'' అంటూ ఫోటో ఆల్బమ్ వారి ముందుంచాడు.

ఆల్బమ్ పేజీలు తిరగవేస్తూ, ''ముందు నీవు ముఖం కడుక్కుని కాస్త తేటపడు.'' అన్నాడు చక్రవర్తి — భార్యనుద్దేశించి.

పది నిముషాల్లో మైసూరు సేండల్ సబ్బు పెట్టి ముఖం కడుక్కోవడం — తల దువ్వుకోడం— ఫేన్ గాలిని ఆస్వాదించడం — పౌడరు రాసుకోడం వగైరా — వగైరాలైంతర్వాత — ''మీరుకూడా కాస్త ముఖం కడుక్కుని రండి'' అంది సుందరి చక్రవర్తితో.

''నా ముఖానికేం ? — బంగారంలా వుంది. నీ పని పూర్తయిందికదా ?... ఆఁ ! గురువుగారూ! ఈ సైజైతే బావుంటుంది కదూ ?'' ప్రొప్రయిటర్‌కి ఆల్బమ్‌లోని ఓ పెద్దసైజ ఫోటోచూపిస్తూ అడిగాడు చక్రవర్తి.

''ఓఁ, బ్రహ్మాండంగా వుంటుందండీ! నేనూ ఇదే 'సజెస్ట్' చేద్దామనుకుంటున్నాను. ఈలోగా మీరే నిర్ణయం తీసుకున్నారు.'' చిరునవ్వు లొలక పోస్తూ అతి వినయంగా ప్రొప్రయిటర్ సమాధాన మిచ్చాడు.

''కక్కుర్తిపడి మరీ పోస్టుకార్డు సైజ తీయించుకుంటే బావుండదు కదండీ ? అందుకే నాకీ సైజ బాగా నచ్చింది. ఈ ఫోటో చాలా బాగా వచ్చిందండీ !! మా ఫోటో ఇంతకంటే బాగా

తీయాలండి!" ఆ ఫొటో వేపు తన్మయత్వంగా చూస్తూ అన్నాడు చక్రవర్తి.

"ఓయస్! అలాగే తీస్తానండి!" ప్రొప్రైటర్.

"గురువుగారూ! కలర్ ఫొటోలు తీస్తున్నారా మీరు ?"

"లేదండి! వాటికి ఖర్చెక్కువండి! ఎవరో కొంతమంది మీలాంటివాళ్ళు తప్ప తీయించుకోరండీ! అందుకే కలర్ జోలికి పోదలచుకోలేదు," ప్రొప్రయిటర్.

"ఓ. కె! ఇంతకీ ఈ సైజు ఫొటోకి ఎంత తీసుకుంటున్నారు మీరు ?"

"పాతికరూపాయలండి!"

"ఆహాఁ! ... అడ్వాన్సెంతివ్వాలంటారు ? ఓ అయిదిస్తే సరిపోద్దా ? ... లేక పూర్తిగా డబ్బంతా ఇప్పుడే ఇచ్చేయాలా ?"

"ముందుగా డబ్బంతా ఇచ్చేస్తే మరీ మంచిదనుకోండి. అడ్వాన్సు అయితే మాత్రం ఓ పదిహేనైనా ఇవ్వాలండీ!"

"మీరన్నట్లు వుంటే అంతా ఒక్కసారి ఇచ్చేయడం మీకు మాకూ మంచిదే అనుకోండి. ప్రస్తుతం జేబులో ఆ మాత్రం డబ్బులేక్కాదు. డబ్బున్నా ఇంటికి వెళ్ళేదాకా ఏవో అనుకోని ఖర్చులంటూ వుంటాయి కదండీ ?" అంటూ కొన్ని క్షణాలు ఆగి ప్రొప్రయిటర్ ముఖంలోకి నవ్వుతూ చూడసాగాడు చక్రవర్తి.

చక్రవర్తి ఆంతర్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలో తెలియక తికమక పడుతూ మౌనం వహించాడు ప్రొప్రయిటర్.

"అలా మవునం వహించారేఁవండీ!? ... ఇంతకీ ఓ అయిదురూపాయలు మాత్రం అడ్వాన్సిస్తే మీరిప్పుడు మాకు ఫొటో తీస్తారా, తీయరా చెప్పండి." సూటిగా తన అభిప్రాయాన్ని తెలిపాడు చక్రవర్తి.

ఆముదం తాగిన ముఖంలా అయ్యింది — ప్రొప్రయిటర్ది.

"సారీ, సర్!" అనేసి సీట్లోంచి లేచిపోయాడు ప్రొప్రయిటర్ — 'మా భలేబేరం వొచ్చింది!' స్వగతంలా అనుకుంటూ—విసుక్కుంటూ.

"ఓ.కె.ఇంకా ఇక్కడెందుకే మనం. పద. నాకు తెల్సినవాడి స్టుడియో ఇక్కడికి దగ్గర్లోనే వుంది. అక్కడ తీయించుకుందాం!" అంటూ చక్రవర్తి కుర్చీలోంచి లేచి బయటకు దారి తీసేసరికి — "అదేఁవిటండీ!? ఇలా తీసుకొచ్చేస్తున్నారు!?" అంటూ బోల్డంత ఆశ్చర్యపోతూ భర్తను అనుసరించిందామె.

"వాడు సగం కంటే ఎక్కువ అడ్వాన్సు ఇవ్వందే ఫొటో తీయడనీ — నీ ముఖం తేటపడందే నాతో రిసెప్షన్‌కి రావనీ నాకు ముందే తెల్సుకాబట్టే ఈ ఫొటో— తతంగం!..." అంటూ భార్యామణి నోరు నొక్కేశాడు చక్రవర్తి. ★


అన్నిరకముల ఊరగాయలకు

అగ్‌మార్క్‌కాబడిన

A.S బ్రాండ్ పప్పునూనె

మాన్షన్ బ్రాండ్ నువ్వులనూనె

లనే వాడండి



70 సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచినవి.

అన్నివంటలకు శ్రేష్ఠమైనవి.

అంబటి సుబ్బన్న & కో., సామర్లకోట.

బ్రాంచీలు : (1) డా. పుల్ఫుక్కీ స్ట్రీటు తెనాలి. Phone : 3150.

(2) 1–3–166 రాజా మొదలియార్ స్ట్రీటు, కలాసిగూడా సికింద్రాబాద్ Phone : 76160.

బళ్ళారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల, కర్నూలు, బరంపురం, కలకత్తా, జెంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మా ఏజంట్లు కలరు.

Babu - ARTS

అతడు అడవిని జయించాడు

డా. కేశవరెడ్డి

(గత సంచిక తరువాయి)

8

అతడు త్వరత్వరగా నడుస్తున్నాడు. ''హూచ్ హూచ్'' అని నలుదిక్కులా తిరిగి అరుస్తున్నాడు. పొదలను, గుహలను గాలిస్తూ సాగుతున్నాడు.

సైరంధ్రిని కీచకుని బారినుండి తప్పించడానికై వెళ్ళుతున్న భీమసేనునివలె అతడు వేగిరిపడుతున్నాడు.

''వేగిరపడి సాధించగల పనికాదిది. ఇది నెత్తి బరువుకాదు దించుకోవడానికి. ఇలాంటి క్లిష్ట పరిస్థిల నెన్నిటినో వెగ్గుకొచ్చాను. 'సుగాలోల్ల అడవి'లో తుఫానులో, జడివానలో అమావాస్యరాత్రిలో తప్పిపోయిన ఎనుబోతును తిరిగి పట్టుకొచ్చాను. ఈ పూటగూడా తూర్పున పటమెగిరేలోగా సుక్కపంది జాడను కనుగొంటాను. అందుకు ఒకింత అదృష్టం కలసిరావాలి. దేవుడు దయతలచాలి'' అనుకున్నాడు ముసలివాడు.

చంద్రుడు నడి ఆకాశాన నిలిచి చల్లని వెన్నెలను కురిపిస్తున్నాడు. ముసలివాడు తలెత్తి ఆకాశంలోకి చూశాడు. ఒక పిట్ట తన సన్నటి రెక్కలను ఆడించుకుంటూ చంద్రబింబాని కడ్డంగా దూసుకుపోయింది. చంద్రగోళంనుండి వెన్నెల పరువంవలె, శోకంవలె, జ్ఞానంవలె ఉబుకుతున్నది. చంద్రుడు తన దయానుకరణలతో అడవినంతటినీ ముంచెత్తుతున్నాడు.

బయలు ప్రవేశంలో నిల్చునిఉన్న ముసలివాడు స్వచ్ఛమైన వెన్నెలలో ప్రకాశిస్తున్న అడవిని కలయజూశాడు. ''అడవి మౌనంగా స్వామికి జోహారులర్పిస్తున్నది. నా సుక్కపందిని గురించి స్వామికి తెలుసు. నువ్వు నీ అరచేతిలోని గీతలను చూసుకున్నంత సులువుగా స్వామి ఈ అడవిని చూడగలడు. సుక్కపందిని అతడు ప్రత్యక్షంగా చూస్తుంటాడు.'' అనుకున్నాడు ముసలివాడు.

ఒక నల్లటి మబ్బు గాలిపాటుకు మెల్లగ చంద్రునివైపు సాగి వస్తున్నది. బాగ దగ్గరికి వచ్చాక ఆ మబ్బు రెండుగ చీలి అటొక చీలిక ఇటొక చీలికగా వెళ్ళిపోయింది. చంద్రుడు తన పాటుకు తాను అవిరామంగా వెన్నెలను, చల్లదనాన్ని ఉత్పత్తిచేసి భూమిమీదకు రాలుస్తున్నాడు.

'స్వామి తలచుకుంటే నాకు సుక్కపంది ఉనికిని తెలియజేయగలడు. కాని నేను మూర్ఖుడను. అపండితుడను. నా వంటి వారితో స్వామి మంతనాలు జరపడు. సూదులు గుచ్చబడిన అరచేతులమీద తలకిందులుగా నిలబడి తమ చుట్టూ పుట్టలు పెరిగిపోయేట్టుగా తపస్సు చేసేవాళ్ళకు స్వామి దర్శనమిస్తాడు.వరాలిస్తాడు.'

అమృత ప్రాయమైన వెన్నెలలో తడుస్తూ అతడు నిలుచున్నాడు. చంద్రుడు నడి ఆకాశం మీద ఉండడం మూలాన అతని నీడ పొట్టిగా ఇసుకమీద పడుతున్నది. ఆ ఇసుకమీద పలురకాల జంతువుల అడుగులు కనిపిస్తున్నాయి. వాటిని చూస్తూ అతడు నాలుగడుగులు వేశాడు. అతడు అకస్మాత్తుగ ఆగి జాగ్రత్తగా మోకాళ్ళమీద కూర్చుని ఇసుకమీద గుర్తులను పరిశీలించసాగాడు. 'ఇవి పంది గిట్టలా? జింక పిల్ల గిట్టలా?' అని అతడు ఆలోచించసాగాడు. వెలుగు తక్కువగా ఇస్తున్న లాంతరు వత్తిని ఎగదోయడానికి ప్రయత్నిస్తున్నట్టు అతడొకసారి తల ఎత్తి చంద్రునివైపు చూశాడు. పైకి లేవకుండా మోకాళ్ళమీదనే రెండు బారల దూరం సాగి మళ్ళీ పరికించసాగాడు. సూదికి దారాన్నెక్కిస్తున్నవాని ముఖంలోను, సగం బయటకొచ్చిన పెయ్యదూడను గర్భం నుండి లాగుతున్న జంతువైద్యుని ముఖంలోనూ ఉండే ఏకాగ్రత అతని ముఖంలో కనిపిస్తున్నది. ఏకాగ్రతతో అతడు కళ్ళు చిట్లించుకుని, ఊపిరి బిగబట్టుకుని పరిశీలిస్తున్నాడు. ఆతురతతో అతడు మోకాళ్ళమీద అడుగుల ననుసరించి సాగుతున్నాడు. కొంతసేపటికి అతని మోకాళ్ళు మండసాగాయి. అతడు లేచి నిలుచున్నాడు. నిఠారుగా లేచి నడుస్తుంటే అడుగుజాడలు తప్పిపోవచ్చుననే భయంచేతను, అతని కంటిచూపు మరీ అంత ప్రస్ఫుటమైనది కాకపోవటం చేతను అతడు భూమికి వీలైనంత దగ్గరగా వంగి నడవసాగాడు.

మెలికలు తిరుగుతూ పారిపోతున్న పాము పిల్లను వెంబడిస్తూ అదనుచూసి పొడిచి చంపడానికై ప్రయత్నిస్తున్న అడవి కోడివలె అతడు నడుస్తున్నాను.

అలా వంగి నడుస్తుండడంవల్ల నడుం నొప్పి పెడుతున్నది. అతడు ఈటెను ఊత కర్రవలె ఉపయోగించుకుంటూ శరీర భారాన్ని చాలా వరకు దానిపైన మోపుతూ మూడుకాళ్ళపైన నడుస్తున్నాడు.

''ఈ అడుగులు తప్పకుండా సుక్కపంది వేనని నా నమ్మకం'' అనుకున్నాడు ముసలివాడు 'నేను భ్రమిస్తున్నానేమో! అయిష్టమైన సంభవం భ్రాంతిగాను, ప్రీతిపాత్రమైన భ్రాంతి సంభవంగాను మానవునికి తోచడం కద్దు' అని మళ్ళీ అనుకున్నాడతడు.

అడుగుజాడలు దట్టంగా ఉండే ఒక గెచ్చ పొదలోకి ప్రవేసిస్తున్నాయి. ముసలివాడు తన మొలలోని కత్తిని తీసి అడ్డుగా ఉండే కొమ్మలను తీగలను నరుకుతూ సాగుతున్నాడు. చంద్రుడు కారుమేఘాలను చీల్చుకుని వచ్చినట్లు ముసలివాడు పొదలో నుండి బయట పడ్డాడు.

''భ్రమలకు, భ్రాంతులకు ఇక్కడెవరూ లోను కాలేదు. ఇవి నిజంగా సుక్కపంది అడుగులే, సందేహమేమీలేదు. జింక అయివుంటే అది గెచ్చపొదలోకి దూరి ఉండేది కాదు. పొదను గెంతి ఉండేది. లేదా చుట్టూ తిరిగిపోయి ఉండేది'' అనుకున్నాడతడు అడుగు జాడలను వెంబడిస్తూ.

అతడు నడుం వంచుకుని ఒక వాగు వెంబడి నడవసాగాడు. క్రమంగా ఆ వాగు అతన్నొక కుంటలోకి తీసుకెళ్ళింది.

9

కుంటలో సగానికి మాత్రం నీళ్ళున్నాయి. అది మానవ నిర్మితమైనదిగాక ప్రకృతిసిద్ధమైనట్టిది. కుంట చుట్టూ రెల్లుగడ్డి విస్తారంగా పెరిగి ఉంది. రెల్లుపూత వెన్నెలలో తెల్లగ మెరుస్తున్నది. అడుగుజాడలు మోకాలెత్తు ఉన్న రెల్లుగడ్డిని కడచి నీటివద్దకు పోతున్నాయి.

జరిగిన కథ — 2: ముసలివాడు ఆజానుబాహుడు. అతని ఆస్తి పందులు. అతని మనుమడు మేతకై పందుల్ని తోలుకొని పోయి తిరిగి రానందుకు ఆందోళన చెందాడు. వెతుక్కుంటూ బయలుదేరిన అతనికి పిల్లవాడు, పందులు రావడం కనుపించింది. కాని వాటిలో ఈనడానికి సిద్ధంగా ఉన్న ముక్కపంది కనుపించలేదు. దాన్ని వెతుక్కుంటూ అడవి వైపు నడవసాగాడు. గత కాలంలో జరిగిన కొన్ని అనుభవాలను మననం చేసుకుంటూ ముక్కపందికై అడవంతా గాలించసాగాడు. కుందేలు మాంసంతో కడుపు నింపుకుని ఆ రాత్రంతా వెతకను నిశ్చయించుకున్నాడు ముసలివాడు.

"సుక్కపంది నీళ్ళు తాగేటందుకు ఇక్కడ కొచ్చి ఉంటుంది. పాపం దానికి ఎంత దప్పిక అయిందో" అనుకున్నాడు ముసలివాడు.

సుక్కపంది నీటిలోకి దిగిన గుర్తులు కనిపిస్తున్నాయిగాని తిరిగివచ్చిన జాడలు కనిపించడంలేదు. కుంటలోని నీటిమట్టంపైన చంద్రబింబం, చంద్రుని చుట్టూ ఉన్న మేఘాలు కనిపిస్తున్నాయి. అక్కడక్కడ నీటి మట్టంమీద రెల్లుపూత తేలుతున్నది. ఆరాటంతో వెదుకుతున్న ముసలివానికి నీటిమట్టంమీద ఒక కొబ్బరిచిప్ప తేలియాడుతుండడం కనిపించింది. మరుక్షణమే అతడు కత్తిని, ఈటెను కింద పడవేసి గుబిల్లున నీటిలోకి దుమికి కొబ్బరిచిప్ప వైపు ఈదసాగాడు.

అతడా కొబ్బరిచిప్పను స్వహస్తాలతో పంది మెడచుట్టూ కట్టి ఉండినాడు. వెలలు విండి కమలపండువుగా కనిపిస్తున్న సుక్కపందిని పొరుగువాళ్ళు ముక్కుపైన వేలు వేసుకుని పొగుడుతుండగా దిష్టి తగలకుండా ఉండేందుకు అతడా కొబ్బరి చిప్పను కట్టాడు.

కుంట చిన్నది కావడం మూలాన ముసలివాని పాటుకు అది దబక లెత్తుతున్నది. అలలు ఒక దానినొకటి తరుముకుంటూ నలువైపులకు విస్తరిస్తున్నవి.

ముసలివాడు కొబ్బరి చిప్పను దొరక బుచ్చు కుని వెనకకు ఈది గట్టును చేరాడు. 'సుక్క పందికి ఏదో ముప్పు వాటిల్లింది. ఈ చిన్న కుంటలో మొసళ్ళుండడం అసంభవం. గజదొంగ లెవరైనా దానిని చంపి తిని ఎముకలను, కొబ్బరి చిప్పను నీటిలో పడవేసి పోయారేమో' అని అతడు ఆలోచించసాగాడు. ఆలోచించే కొద్దీ అతని గుండె కరకర మండసాగింది.

అతని ఈటె, కత్తి నీటి అంచు వద్ద నత్తగుల్లల మధ్య అసహాయంగాపడి ఉన్నాయి. అతడు కాళ్ళీడ్చుకుంటూ వచ్చి నిస్పృహతో తన ఆయుధాల వద్ద కూర్చున్నాడు. అతడలా నిస్పృహలో తలమునకలైయుండగా దాపున ఉన్న తాటి చెట్టులోని ఒక ఆకు టిక్కుటిక్కుమని చప్పుడు చేయడం ప్రారంభించింది. అతడు తలెత్తి చూశాడు. ఆడ గోరువంకను పిలుస్తున్న మగ గోరువంక తోకలాక' తాటాకు టిక్కు టిక్కుమని ఆడుతూ ఉంది. 'గాలి కూడా వీచడం లేదు. మరి ఈ తాటాకు ఎందుకు కొట్టు కుంటూ ఉంది? నా ఆలోచనల అర్థం లేని ఆలోచనల పోకడలను సరిదిద్దుకొమ్మని హెచ్చరి స్తూంది కాబోలు.' అనుకున్నాడు ముసలివాడు.

అతడలా తాటాకు వైపు చూస్తూండగా అతని చేతిలోని కొబ్బరి చిప్ప జారి కింద పడింది. చిప్పకు కట్టి ఉన్న దారాన్ని మొట్టమొదటిసారిగా గమనించాడు ముసలివాడు. అతడు కళ్ళు పెద్దవి చేసుకుని దారాన్ని పరిశీలించాడు. "ఇది మాలు దారం. నేను సుక్కపంది మెడకు కట్టింది వెంట్రుకదారం." అనుకుంటూ అతడు దానిని నీళ్ళలోకి గిరాటు పెట్టాడు. "మరి నీళ్ళలోకి దిగిన సుక్కపంది ఏమైనట్టు?" అని అతడు ప్రశ్నించుకున్నాడు.

"నా తెలివి మండినట్టే ఉంది. కొబ్బరిచిప్ప కనబడగానే గుండె నీళ్ళయిపోయి నా అన్వేషణ ఆపేశాను." అనుకుంటూ అతడు కుంట చుట్టూ పంది అడుగులకోసం వెదకడం ప్రారం భించాడు. నత్తగుల్లలను పరపరమని తొక్కు కుంటూ అతడు నీటి అంచువెంబడి నడవ సాగాడు.

కొంతసేపు నడవగానే చంద్రుని వెన్నె లంతా తనమీద మెరిసినట్టు అతని ముఖం వెలిగింది. అతనికి సుక్కపంది అడుగులు కనిపిం చాయి. అది నీటినుండ బయటకువచ్చి ఈశాన్య దిశగా సాగిపోయింది. కాని అడుగులు కనబడు తున్నాయిగాని, దాని వొంటినుండి జారిన నీటి తేమ కనబడలేదు. "తేమ ఆరిపోయింది. అంటే అది కుంటను వదిలిపెట్టి చాలసేపయిందన్న మాట." అనుకున్నాడు ముసలివాడు. ఆ గుర్తుల మీద వానపాములుగాని, ఇతర కీటకాలుగాని ప్రాకిన గుర్తులు లేవు. "అది ఈ కుంటను వదిలిపెట్టి మరీ అంత ఎక్కువసేపు కాలేదు." అనుకున్నాడతడు మళ్ళీ.

అతడు గబగబ వెనక్కువచ్చి కత్తిని బొడ్లో దోపుకుని, ఈటెను చేతబట్టుకుని అడుగు జాడల వెంబడి నడవసాగాడు. కొంతదూరం పోయాక అతనికొక పచ్చికబయలు అడ్డువచ్చింది. అక్కడనుండి నలువైపులా చాల దూరంవరకు



పచ్చికబయలే కనిపిస్తున్నది. ఏదిక్కుగా పోవాలో పాలుపోక ముసలివాడు అలాగే నిలుచున్నాడు.

గాలి ఇప్పుడిప్పుడే మేలుకొన్నట్లు విసవిస వీచడం ప్రారంభించింది. దాపున ఉన్న బాగి మానుకొమ్మలు ఒకదానిమీదొకటి రాచుకుని కీచుకీచుమంటున్నవి. ఎండుటాకులు కిందకు రాలి పచ్చికమీద పరుగిడుతున్నాయి.

10

కొంతసేపటికి అతనికి మార్గాంతరం తోచింది. అతడు బాగిమాను కిందకు నడిచి కత్తిని, ఈటెను కిందబెట్టాడు. కుందేలు మాంసం ఉన్న మూటను వాలాదు కొమ్మకు తగిలించాడు. గోచె బిగించి కట్టుకుని చెట్టెక్కడం ప్రారంభించాడు. వయసు హరించి వేసిన దేహపటిష్టతను స్వచ్ఛమైన క్రియాశీలతతో సంపాదించుకుని అతడు మానుమీద ఎగ్రబాకుతున్నాడు. ఉచ్ఛ్వాస విశ్వాసాలను ఒకప్పుడు వదులుతూ ఒకప్పుడు బిగబట్టుతూ, శరీరంలోని కొన్ని కండరాలను బిగించుతూ, మరికొన్ని కండరాలను సడలిస్తూ అతిలాఘవంగా సాగుతున్నాడు.

కొనకొమ్మ చేరేసరికి అతడు మిక్కిలిగా వగర్చుతున్నాడు. శరీరమంతా పల్చగా చెమట పట్టింది. అతడు కొమ్మమీద నిల్చుని కళ్ళతో అడవిని గాలించసాగాడు. వెన్నెలలో అడవి మనోహరంగా ఉన్నది. అతడిందాక నడిచి వచ్చిన వాగులోని ఇసుక తెల్లగా కనిపిస్తున్నది. కుంట చుట్టూ ఉన్న రెల్లుపూవు దగదగ మెరుస్తున్నది. గాలి ప్రారంభం కావటం మూలాన కుంటలోని నీటిమట్టం అలలమయమై ఉన్నది. చంటిపాపలు తమ రొమ్ములను పీకుతుండగా మాగన్నుగ పడుకుని ఉన్న తల్లులవలె అడవిలోని మహా వృక్షాలు కోతులు, పిట్టలు, ఎలుగుబంట్లు మొదలైన అడవి ప్రాణులను తమ కొమ్మల పైన, తొర్రలలోపల ఉంచుకుని నిద్రిస్తున్నాయి. మోదుగచెట్లు ఆకులన్నింటిని రాల్చివేసుకుని ఎర్రటి పూలు వొళ్ళంతా తొడుక్కుని యుద్ధ భూమిలో క్షతగాత్రులవలె అక్కడక్కడ నిల్చుని ఉన్నాయి. కొన్ని క్రోసుల దూరాన ఒక కొండ తగలబడుతున్నది. మంటలు అడుగువద్ద నుండి బయలుదేరి శిఖరం వైపు సాగుతున్నది.

ముసలివాడు బాగి కొమ్మమీద నిలబడి అడవిని పరిశీలిస్తున్నాడు. గద్ద ఉదయాన్నే లేచి ఊరి మధ్య ఉండే చింతచెట్టుమీద కూర్చుని కుక్కి తట్టల క్రిందనుండి బయటకొచ్చే కోడి పిల్లలకోసము, పెరళ్ళ నుండి గెంతుతూ వచ్చే కప్పలకోసము వెదుకుతున్నట్లు అతడు అడవిని పరిశీలిస్తున్నాడు.

క్రమక్రమంగా గాలి ఉరవడి హెచ్చుతున్నది. అది పలురకాలైన ధ్వనులను తనతోబాటు మోసుకొస్తున్నది. చెవియొగ్గి వింటున్న ముసలి

వానికి చిరపరిచితమైన ఒక ధ్వని వినిపించింది. అది తోటి గువ్వ తాలూకు ధ్వని. 'ఈశాన్యపు దిక్కున ఎక్కడో తోటి గువ్వ అరుస్తున్నది' అనుకున్నాడు ముసలివాడు.

తోటి గువ్వ జిజ్ఞాసువు. అడవిలో ఏమూల ఏవింత జరిగినా దాని దృష్టిపథంలో పడితీర వలసిందే. అది వింత జరుగుతున్నచోట చేరి విసుగు విరామం లేకుండా అల్లరిచేస్తుంది. తాను చూసిన వింత అడివంతటికీ తెలిసేవరకు విశ్రమించదు. అడవిలో దాక్కుని ఉండే దొంగలను పట్టియిస్తుంది. తప్పిపోయిన పెంపుడు జంతువుల ఆచూకీని తెలియజేస్తుంది. ఒక్కొక్కసారి అది హద్దులుమీరిన కుతూహలాన్ని ప్రదర్శిస్తూ ఉంటుంది. కుందేళ్ళకోసం, నక్కలకోసము వేసిన బోనులను చూసి తన సహజ కుతూహలంతో బోనుచుట్టూ తిరుగుతూ చివరకు తానే ఆ బోనులో చిక్కుకుని ప్రాణాలు పోగొట్టుకోవడంకద్దు.

ముసలివాడు సావధానంగా వింటూ ఈశాన్యపు దిక్కునుండి వీస్తున్న గాలిలో తేలి వచ్చే ధ్వనితరంగాలను పరిశోధిస్తున్నాడు. 'అది

తాజా వార్తలకు

ఆంధ్రపత్రిక దినపత్రిక

చదవండి.

తోటి గువ్వే. సుక్కపంది ఈశాన్యపు దిక్కున ఎక్కడో సలుగులను ఈనేసింది. అది చూసి తోటి గువ్వ గల్లంతు ప్రారంభించింది' అనుకున్నాడతడు.

అతడు ఈశాన్యపు దిక్కుగా తేరిపారజూశాడు. మరపరాళ్లతో నిండిన లోయ సుదీర్ఘంగా, విశాలంగా కనిపిస్తున్నది. లోయ అడుగున ఒక సెలయేరు సన్నగా ప్రవహిస్తున్నది. లోయకు అవతలివైపున వెదురు పొదలు భారియెత్తున పెరిగిఉన్నాయి. లోయకు ఇవతలి గట్టున ఘనమైన తీంట్ర పొదలున్నాయి. అక్కడక్కడ సుంక్రేసు చెట్లు నిల్చునిఉన్నాయి.

క్రమక్రమంగా ముసలివానికి తోటి గువ్వ అరపు మరింత స్పష్టంగా వినిపించసాగింది. 'తోటి గువ్వ తీంట్ర పొదమీదనో, సుంక్రేసు చెట్టుమీదనో కూర్చుని ఉంటుంది. ఇక నేను చేయవలసింది చేయాలి.' అనుకుంటూ అతడు చెట్టు దిగడం ప్రారంభించాడు. అతని ప్రాణాలన్నీ లోయగట్టునఉన్న తీంట్రపొదల చెంతనే తారాడుతున్నాయి. తొడిమ వీడిన బాగికాయకన్న వేగంగా భూమిమీదకు చేరాలని ఉందతనికి. కాని తొడిమవీడి కిందపడడానికి సిద్ధంగాఉన్న కాయవలె అతడు పండిన వయసులో ఉన్నాడు.

తొడలు, జబ్బలు మంట పెడుతుండగా అతడు చెట్టువెంబడి జారి కిందకు చేరాడు. కత్తిని బొడ్లో దోపుకుని, ఈటె చివరన మూటను తగిలించి భుజాన వేసుకున్నాడు. అతడు క్షణ మాలస్యం చేయకుండా ఈశాన్య దిక్కుగా నడవడం ప్రారంభించాడు.

11

అతడు చెట్టు మీదున్నప్పుడు వినబడినంత స్పష్టంగా పిట్టకూత ఇప్పుడు వినబడడం లేదు. సావధానంగా, దీక్షగా వింటూ అతడు నడుస్తున్నాడు గాలిపాటుననుసరించి. పిట్టకూత ఒకప్పుడు స్పష్టంగా మరొకప్పుడు అస్పష్టంగా వినిపిస్తుంది. తదనుగుణంగా అతని నడక వేగము, ఉచ్ఛ్వాస నిశ్వాసాల లయ మారుతున్నది.

అతడు మరపరాళ్ళ లోయ గట్టుకు చేరాడు. సుంక్రేసు చెట్లలో పసుపుపచ్చని పూలు వెన్నెలలో అందంగా కనిపిస్తున్నాయి. తీంట్రపొదలు బలమైన తీగలతో, వెడల్పయిన ఆకులతో భయం గొలుపుతున్నాయి. ఆ చెట్ల మధ్యగా, పొదల మధ్యగా అతడు నడవసాగాడు. రాను రాను పిట్ట అరుపులు మరింత గట్టిగా వినబడుతున్నాయి. కళ్ళతో అతడు సుంక్రేసు చెట్ల కొమ్మలను కదిలిస్తున్నాడు. తీంట్ర ఆకులను తిరగేస్తున్నాడు. కళ్ళను చెవులుగా మార్చుకుని, చెవులను కళ్ళుగా మార్చుకుని అతడు వెదకుతున్నాడు.

అలా కొంతసేపు నడవగా తోటిగువ్వ అతని కంటబడింది. అతడు గబాలున నేలమీద కూర్చుని, పాకుతూ ఒక బండ మాటుకు చేరాడు. తనరాక తోటిగువ్వను బెదురు పెట్టడం అతనికి ఇష్టం లేదు. అతడు బండ వెనక నుండి తొంగి చూడసాగాడు. నల్లని తోటిగువ్వ ఒక తీంట్ర పొదమీద కూర్చుని మెడను నలువైపులా తిప్పకుంటూ, తోకను టిక్కుటిక్కుమనిపించుకుంటూ అరుస్తున్నది. పిడికెడు ప్రమాణమున్న ఆ పిట్ట అలుపూ సలుపూ లేకుండా యంత్రం వలె గొంతు చించుకుంటూ తన కంటబడిన వింతను లోకానికి చాటుతున్నది.

'పాపం. తోటి గువ్వ ఇలా ఎంతసేపటి నుంచి అరుస్తున్నదో' అనుకున్నాడు ముసలివాడు. దాని కంఠం సన్నగిల్లుతున్న సూచనలుగాని, శరీరం బడలిక చెందుతున్న సూచనలుగాని తోచడం లేదు. ఆ పిట్ట నా పిడికెడంత లేదు. దానికింత ఓపిక ఎక్కడిదో? అరచేకొద్ది దాని శరీరంలో సత్తువ పుట్టుకొస్తుంది గాబోలు' అనుకున్నాడతడు.

'ఓయ్ తోటోడా! అరచింది చాలు ఊరుకో. నేనొచ్చేశానుగదా. నీ బాధ్యత తీరిపోయింది. ఇక నువ్వు ఊరుకో' అనుకున్నాడు ముసలివాడు. కాని పిట్ట ఊరుకోలేదు. తోకను టిక్కుటిక్కుమని ఆడించుకుంటూ అరుస్తూనే ఉంది.

ముసలివాడు నవ్వుకున్నాడు. 'ఆ గువ్వ నా కోసం అరుస్తూందనుకోవడం నా వెర్రి. అది ఏ ముసలివానికిగాని, ఏ సుక్కపందికిగాని సహాయపడాలనే ఉద్దేశంతో అరవడం లేదు. అది స్వలాభం కోసం అరుచుకుంటూ ఉంది' అనుకున్నాడు ముసలివాడు.

'అయితే దానికిప్పుడు ఒనగూడే స్వలాభం ఏమిటి ?' అని అతడు ప్రశ్నించుకున్నాడు. 'నాకు తెలియదు. బహుశ దాని పుటకే అంత గాబోలు. పిడికెడు నల్లని శరీరాన్ని, రెండు చీలికలుగల జానెడు తోకను, బీరగింజంత ముక్కుపెట్టుకుని తోటిగువ్వగా పుట్టిందిగదా — ఆ పుటకను సార్థకం చేసుకువేందుకు అరుస్తూ ఉంది' అనుకున్నాడతడు.

ముసలివాడు బండ వెనకనుండి తొంగి చూస్తూనే ఉన్నాడు. తంత్రటపొదపైన ఆకుల మధ్య ఒక తీగపైన కూర్చుని తోటిగువ్వ ''గిక్కూకు గిక్కూకు'' అని అరుస్తూ ఉంది.

గాలి ఈశాన్యదిశనుండి తీంత్రటపొద మీదుగా ముసలివానివైపుకు వీస్తున్నది. తన అన్వేషణలో ఇంతసేపు కళ్ళను, చెవులను వినియోగించిన ముసలివాడు ఇప్పుడు ఘ్రాణేంద్రియాన్నిగూడా వినియోగించసాగాడు. పొదమీదుగా తనవైపు వీస్తున్న గాలులను అతడు పరీక్షించసాగాడు. కొంతసేపు గాలివాసన పట్టి 'పురిటివాసన కొడుతూఉంది. సుక్కపంది ఆ పొదలో సలుగుల నీనేసింది'' అనుకున్నాడతడు. క్షణమాలస్యం చేయకుండా తీంత్రటపొదలో సలుగులదగ్గర వాలాలని ఉందతనికి. 'సుక్కపంది ఈ పరిస్థితిలో రాక్షసివలె ప్రవర్తిస్తుంది. ఇప్పుడు గనక నేను దాని కండ్లబడితే అది నన్ను చీల్చి చెండాడుతుంది. నేనుగనక ఈ బండచాటునుండి బయటకొచ్చి ఒక్క అడుగు వేస్తే చాలు తోటి గువ్వ పొదమీదనుండి లేస్తుంది. అది ఇచ్చిన సంజ్ఞను గ్రహించి సుక్కపంది పొదలోనుండి బయటకు దూకి నా మీద పడుతుంది'' అనుకున్నాడు ముసలివాడు.

అతడు అసహనతతో ఉడికిపోతూ బండ వెనకనుండి తొంగిచూస్తున్నాడు. అక్కడికి తీంత్రటపొద పదిబారల దూరాన ఉంది.

''ఈ తోటిగువ్వ ఆ పొదనువదలి మరెక్కడికైనా పోయి విరగడైతే బాగుండును. కాని అది పోదు. దాని వొంట్లోఉండే కండరాలన్నీ కరిగి ఆవిరైపోయి అస్తిపంజరం మిగిలేదాకా అది అలా అరుస్తూనే ఉంటుంది'' అనుకున్నాడతడు.

'ఇందాక నేను తాళలేను. సలుగులను, సుక్కపందిని చూడకుండా నేను ఉండలేను' అనుకుని వేగిరపడుతూ, 'కనీసం ఈ గాలి దేవుడన్నా దిశ మారితే బాగుండును' అని కోరుకున్నాడు.

కొంతసేపటికి ముసలివానికోరిక ఫలించింది. గాలి దిశమారి నైరుతి దిక్కుగా వీచసాగింది.

అతడు తన మొలచుట్టూ ఉన్న బట్టను బిగపట్టుకుని కత్తిని, ఈటెను సర్దుకుని బండ వెనకనుండి పిల్లివలె ఇవతలకొచ్చాడు. మోచేతుల మీదను, మోకాళ్ళమీదను ప్రాకుతూ తీంత్రట పొదవైపు సాగుతున్నాడు. చప్పుడు కలగకుండా ఉండేందుకై ఉచ్ఛ్వాస నిశ్వాసాలను మెత్తగా సలుపుతున్నాడు. నేలమీదుండే ఎండుటాకులకు తన శరీరం తగలకుండా జాగ్రత్త తీసుకుంటున్నాడు. మొలచుట్టూవున్న బట్ట గాలికి రెపరెపలాడకుండా చూసుకుంటున్నాడు. ఈటె కణిక రాళ్ళకు తగలకుండా ఉండేందుకై దానిని పైకెత్తి పట్టుకున్నాడు. నీటి అడుగున చేపవలె నిశ్శబ్దంగా, గోదురుకప్పను మింగిన పాములె మెల్లగా తీంత్రట పొదవైపు సాగుతున్నాడు.

తీంత్రటపొద ఇంకా మూడు బారల దూరాన ఉన్నది. ఇంతలో గాలిదేవుడు అతన్ని చిన్న చూపు చూశాడు. అకస్మాత్తుగా గాలి దిశమారి ఈశాన్య దిక్కుగా వీచసాగింది. ముసలివాడు తన గమనాన్ని ఆపి తక్షణ కర్తవ్యాన్ని గురించి ఆలోచిస్తుండగా పొదమీదనుండి తోటి గువ్వ చివ్వున గాలిలోకి లేచి తన కంఠాన్ని రెట్టింపుగా పెంచి అరవసాగింది. మరుక్షణమే సుక్కపంది పొద బయట ప్రత్యక్షమయింది. అది భయంకరంగా అరుస్తూ ముసలివాని వద్దకు శరవేగంతో వస్తున్నది.

ముసలివానికి తానేమయిపోతున్నాడో తెలియడం లేదు. భయంతో అతని శరీరము, మనసు గడ్డకట్టుకుపోయాయి. అడవిలోని కొండలన్నీ విరిగి తన మీద పడుతున్నట్లనిపిస్తున్నది. నేలమీద చెట్లన్నీ ఆకాశంలోకి ఎగిసిపోతున్నట్లు, ఆకాశంలోని మేఘాలన్నీ కిందకు రాలుతున్నట్లు అనిపిస్తున్నది. సుక్కపంది అతన్ని పడదోసి తన కోరలతో అందిన చోటల్లా గాట్లు పెడుతున్నది. భయంతో అతని నరాలన్నీ మొద్దుబారిపోయి ఉండడంవల్ల అతనికి నొప్పి తెలియడం లేదు. పచ్చటి వెన్నెద్రగడ్డిని, ఎండిన సుంత్రకేసు ఆకులను నలగదొక్కుకుంటూ అతడు నేలమీద దొర్లుతున్నాడు. పంది తన వాడి కోరలతో అతని కాళ్ళమీద, తొడలమీద, జబ్బలమీద కండరాలను చీల్చుతున్నది. ఎముకలను తన పుష్టికరమైన ముట్టెతో పట్టుకుని కొరికి విరచడానికి ప్రయత్నిస్తున్నది. గడ్డిమీద దొర్లుతూ, పొర్లుతూ, ఎగురుతూ పెనగులాడుతున్న మానవుడిని నుగ్గునూచాడి చేయాలనే దృఢనిశ్చయంతో ఆ జంతువు విజృంభించింది.



ఈ చిత్రహింస అలా ఓరంతసేపు సాగాక దాని కోరల నుండి అతడు తల్లి గర్భం నుండి వెలికి వచ్చినంత మార్మికంగా, అద్భుతంగా తప్పించుకుని దాపున ఉన్న సుంత్రకేసు చెట్టును ఎగ్రబాకి కొమ్మమీద కూర్చున్నాడు. సుక్కపంది చెట్టు బోదెదాక అతనిని వెంబడించి వచ్చి మూరను పైకెత్తి భయంకరంగా గర్జిస్తూ బోదె చుట్టూ తిరగసాగింది. అది అలా గానుగెద్దు వలె వలయాకారంగా తిరుగుతుండగా చెట్టుకింద ఉన్న గడ్డి అణగారిపోయి బాట ఏర్పడసాగింది.

[ఇంకా వుంది]

ఘాటాక్షుని డైరీ

వ్యభిచారం పాలైన మరో అభాగిని!

ఆంధ్రప్రదేశ్ బోధ్ కు చెందిన పదకొండేళ్ళ పిల్ల జయలక్ష్మిని ఆమె పక్కింటి శాంతాబాయి అనే ఆమె మచ్చిక చేసుకుని ఓ రోజున ఆమెను సినిమాకు వెళ్దాం రమ్మని తీసుకుపోయి, ఓ వ్యక్తి కప్పజెప్తే ఆతను బస్సులో ఎక్కించి పేటకు చెందిన ఓ చిన్నపల్లిలోని ఓ యింటికి తీసుకువెళ్ళి తన కామదాహం తీర్చుకుని, ఆనక ధర్మపురిలోని ఓ వేశ్యా గృహానికి అప్పజెప్పేశాడట. ఆనక మళ్ళీ ఆమెను జగిత్యాలలోని ఓ వేశ్యా గృహానికి తరలించారట. ఆలోగా ఆమె చిక్కిపోయి, సుఖవ్యాధులతో పండిపోయేసరికామెను వదిలేశారట. తన శరీరాన్ని ఎవరిష్టానికి వారు వాడుకుని చిల్లర డబ్బులు పడేసేవారనీ, అయితే పోలీసులు తమ కామాన్ని దబాయించి తీర్చుకుని, అందరిలా, ఆ డబ్బులు కూడా యిచ్చేవారు కాదనీ ఆ పిల్ల అన్నదిట.

చేపల కూరలో చేతిగడియారాలు!

థాయిలాండ్ నుంచి కలకత్తా వచ్చి చేరిన విమానంలో దిగిన ఓ యిద్దరు సుందరాంగుల చేతుల్లోని క్యారేజీలు సోదాచేసిన కస్టమ్స్ శాఖ వారు ఆశ్చర్యపోయారట. ఆ క్యారియర్లలో చేపలకూర వుందట. చేప చేప పళంగా వుండి ఘుమఘుమలాడుతోందట. థాయిలాండ్ నుంచి చేపల కూరేమిటి తిరుమలేశా అని ఓ చేపని పట్టుకు చూస్తే దానిపొట్ట కొంచెం గట్టిగా వుందట. తడిమిచూసి ఆ చేపలలో 35 వేల రూపాయల కిమ్మత్తు చేసే విదేశీ చేతి గడియారాలున్నాయట.

మితిమీరిన దొంగ రవాణా!

విదేశీ వస్తు బహిష్కరణోద్యమం అని గాంధి మహాత్ముడు అని, పోయాడు. కానీ ప్రస్తుతం భారతదేశంలోకి స్మగ్లింగ్ సరుకు పంపని విదేశ వ్యవహర్తలే లేరు. అది చాలదన్నట్టు దేశ సరిహద్దు యితర దేశాలయిన పాకిస్తాను, బంగ్లా, బర్మాలనుంచే గాక, నేపాల్నుంచీ దొంగరవాణా కొనసాగించిపోతోందట. దొంగరవాణాలలో మాటికి పట్టుబడే ఓ పది వుంటే ఆ శాఖ ఘనతే! పోయిన ఏడు కస్టమ్స్ శాఖవారు దేశంలో 67 కోట్ల 89 లక్షల దొంగ రవాణా సరకులు పట్టారుట. అంటే అసలు ఎంత వుందో యీ రవాణా! మీ చేతి వాచీ, మీరు వాడే సెంటు ఏ దేశంది సార్!

ప్రేయసీ ప్రియుల ఆత్మహత్య!

చెంగల్పట్టుకు చెందిన పొన్నేరి సమీపంలోని కళత్తూరు అనే గ్రామానికి చెందిన 20 ఏళ్ల ఆనందన్ అనే కుర్రాడు అదేవూరుకు, అదే రోడ్డుకు చెందిన 20 ఏళ్ల కళై సెల్వి అనే ఓ అమ్మాయిని ప్రేమించి, ప్రేమింపజేసుకుని రెండు వైపుల పెద్దల చేతుల్లో "ముడియాదు" అని అనిపించుకుని, యిహ చేసేదిలేక ఆ పిల్లని తీసుకుని, పులోమని ఆ వూరొదిలి పారిపోయారట. చేతిలో వున్న డబ్బు అయిపోయేదాకా హోటళ్లలో గడిపి, ఆనక ఏంచెయ్యాలో తెలీక సొంత ఊరు తిరిగివచ్చి, ఇంటికి వెళ్లే ధైర్యం లేక, వూరు చివర వున్న కాళికామ్మవారి గుడికి వెళ్లి అక్కడ వ్యవసాయపు క్రిముల మందు యిద్దరూ తాగేసి, ఆత్మహత్య చేసుకున్నారట.

జగ్‌జీవన్ బరువు 9,800 రూపాయలు!

మదరాసులో కాంగ్రెసు—జె— ప్రెసిడెంటు 75 ఏళ్ళ జగజీవన్‌రామ్‌ను రూపాయి నాణాలతో తూస్తే, ఆయన 75 కిలోల బరువు తూగి, రూపాయ నాణాలు 9,800 సరితూగారట!

గాస్ సిలెండర్ ప్రమాదం!

ఊటి విక్టోరియా హాలు ప్రాంతానికి చెందిన బాలకృష్ణన్ అనే అతని యింట్లో గ్యాసు అయిపోయిందట. కొత్త సిలెండరును తానే తీసుకువచ్చి, పాతది తీసి, కొత్తది పెట్టి పొయ్యికి కనెక్షను యిచ్చి సిలెండరు విప్పదీశాడట. దాంతో సిలెండరు డామ్మని పగిలి తునాతునకలై, గ్యాసు హాలంతా కమ్ముకుని గప్పున వెలిగి ఆ యింట్లో ఆరుగురుని బలితీసుకుందట. అంతేగాక మరో ముగ్గురు పిల్లలు, ఇద్దరు పెద్దవాళ్ళూ కూడా ప్రమాద పరిస్థితిలో వున్నారట.

అంతం చూపిన అక్రమ సంబంధం!

హైదరాబాదుకు చెందిన ఇంద్రానగరంలో 35 ఏళ్ళ భాస్కర్ అనే అతనికి అదే ప్రాంతానికి చెందిన 25 ఏళ్ళ శారద అనే అమ్మాయికి అక్రమ సంబంధం వుండేదట. శారద తన భర్త నరసయ్యతో తెగతెంపులు చేసుకుని విడిగా వుండేదట. భాస్కర్ కూ పెళ్ళయిందట. వీరిద్దరి ప్రేమాయణం భాస్కర్ తల్లికి, భార్య 19 ఏళ్ళ బాలామణికి కూడా తెలియడం వల్ల ఆతనింట్లో రగడేనట. ఆతని తల్లి వెళ్ళి శారదను నానా దుర్భాషలూ ఆడేదిట కూడా. ఈ నిత్య నరకం భరించలేని భాస్కర్ నేరుగా తన ప్రేయసి శారద యింటికి వెళ్ళి ఆమెను పట్టుకుని, కత్తితో ఆమె పీక కోసి, ప్రేయసి లేని జీవితం తనకు వృధా అని అరిచి, తానూ ఆ కత్తితోనే పీక కోసుకున్నాడట. ఫలితం — వీరిరువురూ చనిపోయారట 19 ఏళ్ళ బాలామణికి వైధవ్యమంటగట్టి. ★



జీవన్మృతులు

ఇంగ్లీషు మూలం: బ్రామ్ స్టోకర్

స్వేచ్ఛానువాదం: కొలను వెంకట దుర్గాప్రసాద్



(గత సంచిక తరువాయి)

డాక్టర్ సెవార్డు డైరీ :

(అక్టోబర్, 1 భాగం తరువాయి) : పేషంట్లను చూసిన తర్వాత వాన్‌హెల్సింగ్ దగ్గరకు వెళ్ళి రెన్‌ఫీల్డు విషయం చెప్పాను. అతని మొహం గంభీరంగా మారింది. తనని రెన్‌ఫీల్డు దగ్గరకు తీసుకెళ్ళమని అడిగాడు, కాస్సేపు ఆలోచించి. ఇద్దరం అక్కడికి వెళ్ళాం. గది తలుపు దగ్గరకు వెళ్ళేసరికి రెన్‌ఫీల్డు పాట పాడుతూ, సంతోషంగా కనిపించాడు. పంచదార వెదజల్లబడి వుంది. ఈగలు రొదచేస్తూ ఎగురుతున్నాయి. అతన్ని మాట్లాడించటానికి ప్రయత్నించాం. కానీ అతని పాటలో, అతని సంతోషంలో మునిగిపోయాడు. ఏదో చిన్న కాగితం ముక్కను తన నోట్‌బుక్‌లో పెట్టుకున్నాడు. ఏమీ చేయలేక ఇద్దరం తిరిగి వచ్చేశాం. అతని పనులు అర్థం కావటం లేదు. ఈ రోజు రాత్రి ఏం చేస్తాడో చూడాలి.

మిచెల్, సన్స్ అండ్ కాండీ తం పెనీ ఆర్థర్‌కు రాసిన ఉత్తరం

మైలార్డ్, అక్టోబర్, 1.

మేం ఎప్పుడూ తమరు కోరిన విధంగా చెయ్యటానికి వున్నాం. తమరు మిస్టర్ జోనాథన్ ద్వారా పికడిల్లీలో వున్న నెం. 347 ఇంటి విక్రయం గురించి కొంత సమాచారం కావాలన్నారు. ఆ ఇల్లు లేటు మిస్టర్ వింటర్–సుఫీల్డు తరపున అమ్మారు. అది కొన్న వ్యక్తి ఒక విదేశీయుడు. ఆయన ప్రభువు 'డి'–విల్లి. అప్పటికప్పుడు డబ్బు నోట్లరూపంలో ఇచ్చి కొన్నారు. ఆయన గురించి అంతకంటే మా దగ్గర సమాచారం లేదు.

సదా మీ సేవలో
మిచెల్, సన్స్ అండ్ కాండీ.

డాక్టర్ సెవార్డు డైరీ :

అక్టోబర్, 2 : రెన్‌ఫీల్డు గది ముందు రాత్రి ఒక మనిషిని కాపలా వుంచాను, అతని గదిలోంచి ఎటువంటి శబ్దాలు వినవచ్చినా వాటిని 'నోట్' చేసుకుని వుంచమని. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే నాకు కబురు పెట్టమని చెప్పాను. భోజనాల తర్వాత అందరం కూర్చున్నాం, ఆ రోజు చేసిన పనులు గురించి ముచ్చటిస్తూ. మిసెస్ మినా నిద్రపోవటానికి వెళ్ళింది.

మళ్ళా నిద్రపోయేముందు, రెన్‌ఫీల్డును ఒకసారి బయటనుంచి చూసివచ్చాను. గాఢ నిద్రలో వున్నాడు.

కాపలావున్న మనిషి ఉదయం వచ్చాడు. అర్ధరాత్రి తర్వాత రెన్‌ఫీల్డు చాలా అశాంతిగా కనిపించాడట. ఏవేవో ప్రార్థనలు చేశాడట గట్టిగా. అంతేనా అని అడిగాను. అంతేఅన్నాడు. నాకు సందేహం వచ్చింది. కాపలా మనిషిని సూటిగా అడిగాను, నిజంగా కాపలా వున్నావా, లేక నిద్రపోయావా అని. నిద్రపోలేదని చెప్పాడు. చివరకు ఒక్కసారి కునుకు తీసానని ఒప్పుకున్నాడు. ఇటువంటి మనుషులతో పనులు చేయించుకోడం చాలా చెడ్డతనం అనిపించింది.

జోనాథన్ మిచెల్ కంపెనీవారి ఉత్తరంతో తిరుగుతున్నారు. ఆర్థర్, క్వీన్సీ గుర్రాల సంగతి చూస్తున్నారు. వాటిని ఎప్పుడు కావాలంటే అప్పుడు సిద్ధంగా వుంచుతున్నారు. ఎందుకంటే, ఏమాత్రం కాలం వృధా చెయ్యకూడదుగదా మరి. సూర్యోదయం మంచి సూర్యాస్తమయంలోపు పనులు ముగించుకోవాలి. ఆ విధంగా డ్రాకులాను, అతను బలహీనంగా వున్నప్పుడు పట్టుకోవాలి. వాన్‌హెల్సింగ్ బ్రిటిష్ మ్యూజియం అధికారులను కలవటానికి వెళ్ళాడు, ఏవో కొన్ని పురాతన మందుల సమాచారంకోసం.

ఒక్కోసారి వీటన్నిటిని తలుచుకుంటే, మా అందరికీ పిచ్చిపట్టుకున్నదేమో అనిపిస్తుంది.

తర్వాత : మళ్ళీ మేం కలుసుకున్నాం. రేపు మళ్ళీ మా పని ప్రారంభం కాబోతున్నది. రెన్‌ఫీల్డు మౌనంగా వుంటున్నాడు. అతని మౌనానికి ఏదైనా కారణం వుందా అనిపిస్తోంది. డ్రాకులా చర్యలకు రెన్‌ఫీల్డు ముఖకవళికల్లో మార్పు వుంటుంది. అతనిమీద జరగబోతున్న కుట్ర అతనికి తెలిసిపోయే వుంటుంది. రెన్‌ఫీల్డుతో మాట్లాడినప్పుడు ఏదైనా బయటపడుతుందేమోనని ఆశపడ్డాను. కానీ అతను మరీ మౌనంగా వుంటున్నాడు. అదిగో ఏదో అరుపు వినపడ్తోంది... అతని గదిలోనుంచే...

పనిఅతను పరుగెత్తుకుంటూ నా గదిలోకి వచ్చాడు. రెన్‌ఫీల్డు ఏదో ప్రమాదంలో చిక్కుకున్నాడని చెప్పాడు. అరుపు వినపడితే వెళ్ళి చూసాడట. అతను నేలమీద బోర్లా పడుకుని వున్నాడట. మొహం అంతా రక్తంతో నిండి పోయిందట. వెంటనే వెళ్ళి చూడాలి ...

అక్టోబర్, 3 : బాగా గుర్తున్నంతవరకు, జరిగింది జరిగినట్టుగా రాస్తాను. ప్రతి విషయం పొల్లుపోకుండా జాగ్రత్తగా ఆలోచించుకుంటూ రాస్తాను.

నేను రెన్‌ఫీల్డు గదిలోకి అడుగు పెట్టేటప్పటికి అతను తన ఎడమవేపుకు వొత్తిగిలి రక్తపుమడుగులో పడివున్నాడు. దగ్గరికి వెళ్ళి అతన్ని కదిపాను. అతనికి బాగా దెబ్బలు తగిలాయని అర్థమయింది. అతని శరీరంలో ఏ భాగమూ అతని స్వాధీనంలో లేదని తెలుస్తోంది. అతని మొహాన్ని చూస్తే, బాగా నేలకు బాదుకోవడంవల్ల గాయాలయినాయనిపించింది. ఆ మొహం గాయమవడంవల్ల బాగా రక్తం స్రవించి మడుగులా తయారయ్యింది. మా పనివాడు మోకాళ్ళమీద కూర్చుని అతని శరీరాన్ని వెల్లకిలా పడేస్తూ అన్నాడు. "అతని వెనుకభాగం విరిగిందనుకుంటా సార్! చూడండి, ఇతని కుడిచెయ్యి, కాలు, అతని మొహం మొత్తం వాతం కమ్మేసింది." అంత పెద్ద దెబ్బ ఎట్లా తగిలి వుంటుందా అని అతను ఆశ్చర్యపోతున్నాడు. కొద్దిగా భయపడ్డాడనే చెప్పాలి. అతనే మళ్ళీ అన్నాడు. "నాకు రెండు విషయాలు అర్థం కావటంలేదు. తన తలని నేలమీద కొట్టుకున్నట్టుగా అనిపించటంలేదు. బహుశా మంచం మీదనుంచి క్రింద పడటంవల్ల మెడ విరిగి వుంటుంది. మెడ విరగడం, నడుం విరగడం రెండూ ఒక్కసారే ఎలా జరిగాయో నాకు అర్థం కావటంలేదు. అతని నడుం విరిగివుంటే, తల నేలకేసి బాదుకోలేడు. పోనీ అతను పడేముందే మొహానికి గాయం అయివుంటుందా అనుకుంటే, అటువంటిదేమీ కనిపించటంలేదు."

"నువు వెళ్ళి డాక్టర్ వాన్‌హెల్సింగ్‌ని దయచేసి వెంటనే రమ్మని చెప్పు. అతను వెంటనే ఇక్కడకు రావాలి" అన్నాను అతనితో. అతను పరుగెత్తాడు. నిముషాల్లో వాన్‌హెల్సింగ్, నైట్ డ్రెస్‌లో వచ్చాడు. నేలమీద పడివున్న రెన్‌ఫీల్డును గమనించాడు. తర్వాత నన్ను చూసాడు. నా కళ్ళల్లోకి చూసి నా ఆలోచన అర్థం చేసు

జీవన్మృతులు

కున్నట్టున్నాడు. మా పనివాడికి వినపడేట్టుగా "అయ్యో! పెద్ద ప్రమాదమే జరిగింది. ఇతన్ని జాగ్రత్తగా కనిపెట్టుకుని వుండాలి. నీతోపాటు నేనూ వుంటాను. ముందు నేను బట్టలు వేసుకోవాలి. నువు వుండేట్టయితే ఇప్పుడే బట్టలు మార్చుకుని వస్తాను" అన్నాడు.

రెన్‌ఫీల్డు భారంగా వూపిరి తీస్తున్నాడు. దాన్నిబట్టి అతను ఎంత బాధకు లోనయింది అర్థమవుతోంది. వాన్‌హెల్సింగ్ బట్టలు మార్చుకుని, తన వైద్యపరికరాల సంచీతో తిరిగి వచ్చాడు. కాసేపు ఆలోచనలో పడ్డాడు. ఏదో నిశ్చయాని కొచ్చి, నాతో మెల్లగా అన్నాడు. "ఈ పనివాడ్ని పంపించేయ్! ఆపరేషన్ తర్వాత అతనికి స్పృహ రాగానే, అతని దగ్గర మనమే వుండాలి."

"ఇక చాలు నువు వెళ్ళు, వెళ్ళి నీ పని చూసుకో. ఇక్కడ డాక్టర్ వాన్‌హెల్సింగ్ ఆపరేషను చెయ్యాలి. ఈ ప్రాంతాల్లో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే నాకు తెలియజేయి" అన్నాను పనివాడితో.

అతను వెళ్ళిపోయాడు. మేం ఇద్దరం రెన్‌ఫీల్డును పరిశీలిస్తూ వుండిపోయాం. మొహం మీద అయిన గాయం పెద్దదేం కాదు. అసలు దెబ్బ అతని పుర్రెకు తగిలింది. ప్రొఫెసర్ వాన్‌హెల్సింగ్ క్షణం ఆలోచించి అన్నాడు "తలకు పెద్ద దెబ్బ తగిలింది. ముందు దాని సంగతి చూడాలి" అతను మాట్లాడుతుండగా తలుపు కొట్టిన చప్పుడయ్యింది. నేను వెళ్ళి తలుపు తీసాను. ఆర్థర్, క్విన్సీమోరిస్ పైజామాల్లో వున్నారు.

"మీ పనివాడు, డాక్టర్ వాన్‌హెల్సింగ్‌తో ఏదో ప్రమాదం జరిగిందని చెపుతుంటే విన్నాం. వెంటనే క్విన్సీని లేపి ఇద్దరం వచ్చాం. ఎవరికీ సరిగా నిద్ర పట్టడం లేదు. రేపు రాత్రి చెయ్యబోయే పనులు సక్రమంగా జరిగేట్టులేవు, చూస్తుంటే. ఒక్కసారి మనం ఎట్లా ముందుకు నడవాలో ఆలోచించాలి" అన్నాడు ఆర్థర్. ఇద్దరూ లోపలికి వచ్చారు. మళ్ళీ తలుపు వేసేసాను. రక్తపు మడుగులో వున్న రెన్‌ఫీల్డుని చూసి, క్విన్సీ అన్నాడు —

"ఓ దేవుడా! ఏమయింది ఇతనికి? పాపం, అయ్యో పాపం." క్లుప్తంగా చెప్పాను. చిన్న ఆపరేషను తర్వాత అతను స్పృహలోకి వస్తాడని చెప్పాను. అతను వెంటనే వెళ్ళి మంచంమీద ఒక మూలకు కూర్చున్నాడు. ఆర్థర్ అతని పక్కనే కూర్చున్నాడు. అందరం రెన్‌ఫీల్డును చూస్తూ కూర్చున్నాం.

"మనం కాసేపు వేచి వుండాలి. మెదడు దగ్గర ఖచ్చితంగా ఎక్కడ ఆపరేషన్ చెయ్యాలో చూడాలి." అన్నాడు వాన్‌హెల్సింగ్.

మౌనంగా నిముషాలు గడపటం భయంకరం అనిపించింది. నాకు గుండె దడ ప్రారంభమయింది. వాన్‌హెల్సింగ్ మొహం చూస్తే ఏదో ప్రమాదం జరగబోయేట్టుంది. రెన్‌ఫీల్డు ఏం మాట్లాడతాడో అని ఎదురు చూస్తున్నాను. అతని వూపిరి తీయటం సరిగ్గా లేదు. ప్రతి నిముషం అతను కళ్ళు తెరిచి చూస్తాడని, ఏదో మాట్లాడతానని ఆశగా చూస్తున్నాను. జబ్బు పడ్డవాళ్ళకి, మెల్లమెల్లగా ప్రాణం పోతుండడం చాలాసార్లు చూశాను. ఇతని విషయంలో ఏమవుతుందో అన్న ఆదుర్దా ఎక్కువ కాసాగింది. నా గుండె చప్పుడు నాకు బాగా వినవస్తోంది. రక్తం నా నరాల్లో అతి వేగంగా పరుగెడుతోంది. మౌనంగా అక్కడ గడపడం అందరికీ కష్టంగా వుంది. నేను మిగతావాళ్లను చూసాను. వాళ్ళుకూడా నాలాగే ఆందోళనగా కనిపించారు.

చివరికి రెన్‌ఫీల్డు విషయంలో ఒక నిశ్చయానికి రాగలిగేం. అతను ఏ క్షణంలోనైనా చనిపోవచ్చనిపించింది. నేను ప్రొఫెసర్ని చూశాను. అతను నన్ను చూస్తున్నాడు.

"ఇప్పుడు కాలం వృథా చెయ్యటానికి వీల్లేదు. ఇతను మాట్లాడ్డంవల్ల ఎంతో ఉపయోగం వుండొచ్చు. ఇతన్ని గమనిస్తుంటే అలా అనిపిస్తుంది. అతని ఆత్మ ఇప్పుడు బలి కాబోతోంది. అతని చెవి పైభాగాన మనం ఆపరేషన్ చెయ్యాలి." అన్నాడు వాన్‌హెల్సింగ్ గంభీరంగా.

మరుక్షణం అతను ఆపరేషన్ చెయ్యటంలో మునిగిపోయాడు. కొన్నిక్షణాల్లో అతని శ్వాసలో మళ్ళీ మార్పు వచ్చింది. తర్వాత ఒక గాఢమైన శ్వాస వచ్చినది. అది అతని గుండెను చీల్చివేస్తుందా అనిపించింది. హఠాత్తుగా అతని కళ్ళు తెరుచుకున్నాయి. నిస్సహాయంగా చూస్తున్నాయి. అట్లా కొన్ని క్షణాలు వున్నాయి. అతని మొహంలో సంతోషపురేఖ కనపడింది. పెదాలు మెల్లగా విచ్చుకున్నాయి. ఒక నిట్టూర్పు విడిచాడు. మెల్లగా కదిలి "నాకు బాగానే వుంది, డాక్టర్! నా వొంటి వెయిస్టుకోటు తీసెయ్యమని చెప్పండి. నాకొక భయంకరమైన కల వచ్చింది. దాంతో బాగా బలహీనమై కదలలేకపోయాను. నా మొహానికి ఏమయింది? బాగా దెబ్బతగిలినట్టుగా వుందే?" అన్నాడు. తల తిప్పటానికి ప్రయత్నించాడు. కానీ అట్లా చెయ్యటంవల్ల అతని చూపులో కాంతి తగ్గసాగింది. అందువల్ల కదలనీయకుండా చేసాను. అప్పుడు వాన్ హెల్సింగ్ గంభీరమైన కంఠంతో మెల్లగా అడిగాడు. "మిస్టర్ రెనఫీల్డు. మీ కలగురించి చెప్పండి!"

ఆ గొంతు గుర్తుపట్టాడు. అతని మొహం కాంతివంతమయింది. "అది డాక్టరే వాన్ హెల్సింగ్ కదూ? మీరు ఇక్కడ వుండడం ఎంత మంచి దయింది. కొద్దిగా తాగటానికి నీళ్ళు ఇవ్వండి, పెదాలు ఆరిపోయాయి. నేను కలగన్న దానిగురించి చెపుతాను" అన్నాడు. అతను మెల్లగా స్పృహకోల్పోతున్నట్టు అనిపించింది. క్విన్సీమోరిస్‌తో అన్నాను "బ్రాంది పట్రా. నా గదిలోవుంది. త్వరగా!" మోరిస్ పరుగెత్తుకెళ్ళి బ్రాందీ గ్లాసుతో తిరిగొచ్చాడు. బ్రాందీ, నీళ్ళు కలిపి ఇచ్చాను. కొద్దిగా పెదాలు తడి అయిన తర్వాత అతనిలో కాస్త చలనం ఏర్ప

జరిగిన కథ — 29: ఆ రాత్రికి లూసీ సమాధి దగ్గరకు వచ్చి చూస్తే దాంట్లో ఆమె కనిపించదు. చర్చి ఆవరణలో పొంచివున్న సెవార్డ్‌కి లూసీ కనిపిస్తుంది. వాన్‌హెల్సింగ్‌కి దొరికిన పసిపాపను పోలీసులకి అప్పగిస్తారు. కానీ ఆ పాప మెడపై గాట్లు లేకపోవడం గమనిస్తారు. ప్రొఫెసర్ వాన్‌హెల్సింగ్ ఉత్తరం ద్వారా ఆర్థర్‌ను, క్విన్సీమోరిస్‌లను రప్పిస్తాడు. వాళ్లకి కూడా సెవార్డ్‌కి చూపించిన దృశ్యాన్ని చూపిస్తాడు. ఆర్థర్‌ని గుర్తుపట్టిన లూసీ అతన్ని చేరుకోబోయేంతలో వాన్‌హెల్సింగ్ అడ్డుపడతాడు. లూసీ సమాధిలోకి వెళ్తుంది. లూసీ శరీరంలో ప్రవేశించిన రాక్షసిని హతమారుస్తాడు ఆర్థర్, వాన్‌హెల్సింగ్ చెప్పిన విధంగా. జోనాథన్ డైరీ చదివి కొన్ని విషయాలు తెలుసుకుంటాడు డాక్టర్ సెవార్డ్. జోనాథన్ 'డ్రాకులా' గురించిన వివరాలను సేకరిస్తుంటాడు. మినాహార్కర్ తనకు తానే మిస్టర్ రెన్‌ఫీల్డ్‌కు పరిచయం చేసుకుంటుంది. డాక్టర్ వాన్‌హెల్సింగ్‌కు మినా తన డైరీని ఇస్తుంది. పవిత్రమైన బుల్లెట్‌తో డ్రాకులా శవపేటికను పేల్చితే అతను నిజంగా చనిపోతాడని చెపుతాడు వాన్‌హెల్సింగ్. వాన్‌హెల్సింగ్, మోరిస్, జోనాథన్ మినాను వదిలి కార్యక్రమంలోకి దిగుతారు. డాక్టరు సెవార్డు ఆర్థర్, వాన్‌హెల్సింగ్, మోరిస్‌లకు రెన్‌ఫీల్డ్‌ను పరిచయం చేస్తాడు. వాన్‌హెల్సింగ్, మోరిస్, జోనాథన్ డ్రాకులా ఇంటి తాళం తీసారు. ఆ ఇల్లు సకల రోగాలతో ఉన్నట్లు, రక్తపు వాసనలతో పరమ రోతగా ఉంది. అక్కడ యాభయికి ఇరవై తొమ్మిది పెట్టెలు మాత్రమే ఉన్నాయి. అక్కడ ఉన్న వేనకు వేల ఎలుకలను కుక్కల సహాయంతో తోలేసారు. డ్రాకులా ఇంటిలో ఏం జరిగిందో మినా తెలుసుకోవాలనుకుంటుంది. జోనాథన్ శామ్ బ్లోగ్జామ్ ద్వారా మాయమయిన తొమ్మిది పెట్టెల ఆచూకి తెలుసుకుంటాడు. డ్రాకులానే అక్కడక్కడ పెట్టెలు సర్ది పెట్టేస్తున్నాడని తెలుసుకుంటాడు. రెన్‌ఫీల్డ్‌కు ఆత్మలంటె భయమని డ్రాకులాను అతను కలిసే ఉంటాడని, ఏదో కొత్త పథకం ఉందని అనుకుంటాడు డాక్టరు సెవార్డ్.

డింది. అతని మెదడు క్రొద్దికొద్దిగా పనిచెయ్యటం మొదలెట్టినట్టుంది.

''నన్ను నేను మోసం చేసుకోలేను. అది కలకాదు. అంతా జరిగిందే !'' అతని కళ్ళు గదిలో వెతకసాగాయి. మంచంమీద కూర్చున్న వాళ్ళిద్దరూ కనిపించారు. అతను మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు, విశ్రాంతికోసం అన్నట్టుగా. అతను మళ్ళీ కళ్ళుతెరిచి, గబగబా మాట్లాడాడు ఎంతో వోపిగ్గా.

''తొందరగా డాక్టర్, తొందరగా. నేను చచ్చిపోతున్నాను. కొన్ని నిముషాలకంటే ఎక్కువ సేపు బ్రతకను. నా పెదాలు మళ్ళీ బ్రాందీతో



తడపండి. నేను చనిపోయేముందు మీతో చెప్పాల్సింది వుంది. నా మెదడు పనిచెయ్యటం మానేయకముందే చెప్పాలి. అమ్మయ్య... ఆ రోజు రాత్రి మిమ్మల్ని నా విడుదలగురించి ప్రాధేయపడ్డాను. మీరు వున్నప్పుడు చెప్పలేకపోయాను. నా నాలిక నా స్వాధీనంలోలేదు. బుర్ర పని చేస్తున్నా, మాట్లాడలేకపోయాను. మీరు వెళ్ళిన తర్వాతకూడా అట్లాగే చాలాసేపు వుండిపోయాను. తర్వాత అనుకోకుండా నాలో ప్రశాంతత ఏర్పడింది. నా మెదడుకూడా చల్లబడింది. నా పరిస్థితి నాకు తెలిసింది. మన ఇంటివెనక కుక్కల అరుపులు విన్నాను. అతను వున్నచోట అరవలేదు.'' అన్నాడు రెన్‌ఫీల్డు.

వాన్‌హెల్సింగ్ నా చెయ్యి పుచ్చుకుని నొక్కాడు ఆ సమయంలో. రెన్‌ఫీల్డు ఆగడం చూసి ''చెప్పండి, చెప్పండి ! ఎవరు అతను ?'' అన్నాడు.

''అతను కిటికీ తలుపులోంచి వచ్చాడు. అట్లా ఇదివరకు అతన్ని చూసాను. అప్పుడు బాగానే వుండేవాడు. దయ్యంలాకాకుండా. అతని కళ్ళు క్రూరంగా కనిపించాయి. కోపంగావున్నాడు. ఎర్రటి నోటితో గట్టిగా నవ్వాడు నన్నుచూసి. పదునైన పళ్ళు కనిపించాయి, వెన్నెల వెలుగులో. కుక్కల అరుపువిని అతను ఒకసారి వెనక్కి తిరిగి చూసాడు. అతన్ని నేనేం రమ్మనలేదు. అతనే ఏవో వాగ్దానాలు చెయ్యటం మొదలెట్టాడు. అవి వట్టి వాగ్దానాలే కాదు, చేతల్లో చూపించసాగాడు'' అన్నాడు రెన్‌ఫీల్డు.

''అదెలా?'' వాన్ హెల్సింగ్ మధ్యలో అడిగాడు.

''విషయాలను సృష్టిస్తూ. ఈగల్ని నా దగ్గరికి ఎట్లా పంపేవాడో అలా. అవి చాలా పెద్దవి. బాగా బలిసినవి. పుర్రెలు, బొమికలు వాటి వెనక వున్నాయి.''

వాన్‌హెల్సింగ్ తలాడించాడు. రెన్‌ఫీల్డు ఆగకుండా చెప్పటం సాగించాడు.

అతను ఇట్లా వర్ణించాడు: 'ఎలుకలు, ఎన్నో ఎలుకలు ! వందలు, వేలు, లక్షలకొద్ది ఎలుకలు. అన్నీ బ్రతికినవే. వాటివెంట

తినటానికి కుక్కలు. పిల్లులు కూడా. ఒకటే వరుస. అంతా రక్తం. అతని మాటలు విని నాకు నవ్వువచ్చింది. వాటిని ఎట్లా సృష్టిస్తాడో చూద్దాం అనుకున్నాను. అప్పుడే కుక్కల అరుపులు విన్నాను, దూరంగా చెట్ల వెనకనుంచి. నన్ను కిటికీ దగ్గరకు రమ్మనమన్నాడు. నేను లేచి అక్కడికి వెళ్ళి బయటకు చూసాను. అతను రెండు చేతులూ పిలిచినట్టుగా సైగలు చేసాడు. ఏదో చీకటి పొర ఆవరించింది. దానిని కుడి నుండి ఎడమకు మళ్ళించాడు. అంతే వేలకొద్దీ ఎలుకలు ఎర్రటి కళ్లతో మెరుస్తూ కనపడ్డాయి. చేతులు అట్లాగే పైకెత్తివుంచాడు. అవి పరుగెత్తటం ఆగిపోయాయి. అతను ఏవో మాటలన్నాడు. బహుశా ఇట్లా అని వుంటాడు 'ఇవిగో! ఇవన్నీ నీవే. ఇంకా కావాలంటే ఇస్తాను. ఇంకా పెద్దవి ఇస్తాను. నువు నాకు లొంగిపో. నాకు సేవ చేస్తానని చెప్పు' అంతే. తర్వాత ఎర్రని మబ్బు వచ్చింది. రక్తంలాంటి ఎరుపు. అది నా కళ్లను మూసేసింది. మగతలో పడిపోయాను. "రా మాస్టర్! రా" అని అతన్ని ఆహ్వానించాను.

అతని స్వరం తగ్గిపోసాగింది. బ్రాందీతో అతని పెదాలను తడిపాను. మళ్ళీ చెప్పటం మొదలుపెట్టాడు. కానీ అతని జ్ఞాపక శక్తి తగ్గిపోతున్నట్టు అనిపించింది. ఎక్కడ ఆపాడో ఆ విషయం అతనికి గుర్తు చేద్దామనుకున్నాను. కానీ వాన్‌హెల్సింగ్ వద్దన్నాడు. "అతన్ని చెప్పనివ్వు. మధ్యలో అడ్డం వెళ్లకు. అతను మళ్ళీ గుర్తు చేసుకుని ముందుకెళ్ళలేడు" అన్నాడు. రెన్‌ఫీల్డు చెప్పటం సాగించాడు —

"రోజంతా అతని కోసం, అతని కానుకల కోసం ఎదురుచూసాను. అతను ఏవీ పంపలేదు. ఒక్క ఈగను కూడా పంపలేదు. చంద్రుడు వచ్చే సమయానికి, నాకు అతనిమీద కోపం వచ్చింది. అతను కిటికీలోంచి లోపలికొచ్చాడు. కొద్దిగా కూడా చప్పుడు చేయకుండా వచ్చాడు. నన్ను చూసి హేళనగా నవ్వాడు. నాకు పిచ్చెక్కింది. పొగమంచులో తెల్లటి మొహంతో కనిపించాడు. కళ్ళు ఎర్రగా వున్నాయి. గదిలో అటూ ఇటూ తిరగటం మొదలెట్టాడు. ఇదేదో అతని స్వంతం అయినట్టు. నన్నసలు పట్టించుకోలేదు. అతను అట్లాగే పట్టించుకోకుండా వెళ్ళిపోయాడు. నేనూ ఆపలేదు. అప్పుడే మిసెస్ మీనా లోపలికి రావటం గమనించాను."

అట్లా అనగానే, మంచంమీద కూర్చున్న ఇద్దరూ దిగ్గున లేచి రెన్‌ఫీల్డు వెనకగా నిలుచున్నారు. అలా వుంటే, అతను చెప్పింది బాగా వినపడటానికి వీలుగా వుంటుంది. ప్రొఫెసర్ మొహం గంభీరంగానే వుంది.

"మిసెస్ మీనా ఈ మధ్యాహ్నం నా గదిలోకి వచ్చినపుడు పూర్వంలా లేదు. బాగా పల్చబడిన 'టీ' లా కనిపించింది. ఆమె మాట్లాడేంత వరకు

జీవన్ మృతులు

ఆమె నా గదిలో వున్నట్టు గమనించలేదు. మనిషి బాగా పాలిపోయి వుంది. పాలిపోయిన మనుషులంటే నాకు యిష్టంలేదు. బాగా రక్తంతో నిండివున్న మనుషులంటేనే నాకిష్టం. ఆమె గురించి అప్పుడు ఎక్కువగా ఆలోచించలేదు. ఆమె వెళ్ళిన తర్వాత ఆమె గురించి ఆలోచించటం మొదలెట్టాను. తర్వాత అనిపించింది ఆ రాక్షసుడు ఆమె ప్రాణాలు తోడేస్తున్నాడని" రెన్‌ఫీల్డు అన్నాడు.

అందరిలోనూ వణుకు పుట్టింది గానీ, గంభీరంగా వుండటానికి ప్రయత్నించాం.

అతను మళ్ళీ చెప్పటం సాగించాడు. "అందువల్ల రాత్రివేళ అతనికోసం ఎదురు చూస్తూ వుండిపోయాను. పొగమంచు వచ్చేసింది. నేను ఆ పొగను పట్టుకున్నాను. పిచ్చివాళ్లకు బలం ఎక్కువని విన్నాను. నేను పిచ్చివాడి కింద లెక్కే కదా. నా బలాన్ని ఉపయోగించాను. నా బలానికి అతను కంగారు పడినట్టున్నాడు. పొగమంచు రూపంలోంచి బయటకొచ్చి నాతో పెనుగులాడాడు. నేను గట్టిగా పట్టుకున్నాను. ఈ పెనుగులాటలో నేనే గెలుస్తాననుకున్నాను. ఆమె ప్రాణాలు కాపాడాలని నా తాపత్రయం. అతని కళ్ళు చూసాను. ఆ చూపులు నా కళ్లల్లో పడ్డాయి. అంతే నా బలమంతా నీరుగారిపోయింది. అంతే, చేతుల్లోంచి జారిపోయాడు. తేరుకుని బలవంతంగా పట్టుకున్నాను. నన్ను అమాంతం పైకెత్తి క్రిందికి విసిరేసాడు. నా ముందు ఎర్రటి మేఘం ఆవరించి వుంది. మేఘాల గర్జన లాంటి శబ్దం. ఆ పొగమంచు మెల్లగా తలుపు క్రింద నుంచి వెళ్ళిపోయింది" అతని స్వరం బాగా బలహీనపడింది. ఆయాసం ఎక్కువయింది.

వాన్‌హెల్సింగ్ లేచి నిలబడ్డాడు.

"మనం ఎంత ప్రమాదంలో వున్నామో తెలుసు. అతను ఇక్కడే వున్నాడని తెలుసు, ఏం చెయ్యబోతాడో తెలుసు. ఇప్పటికైనా మించి పోయింది లేదు. మనం సన్నద్ధులయి వుండాలి తొందరగా బయలుదేరాలి. ఒక్క క్షణం కూడా వృధా చెయ్యటానికి వీల్లేదు" అన్నాడు.

తేడా

సూర్యుడు—
సప్త సముద్రాల జలాల పీల్చి
ఎండిన నేల గుండెలపై
అమృతాన్ని వర్షిస్తే,
మనిషి—
సాటి మనుషుల జవసత్వాలు పీల్చి
ఆకాశమంటే అంతస్తుల్లో,
నల్ల ధనాన్ని దాస్తున్నాడు.

- భాస్కరరాజు నాగేశ్వరరావు

మేం అంతా మా గదుల్లోకి వెళ్ళిపోయి మాకు కావలసిన సామానులు మేం తెచ్చుకున్నాం. ప్రొఫెసర్‌కూడా సిద్ధంగా వున్నాడు. వసారాలోకి వెళ్ళిన తర్వాత వాన్‌హెల్సింగ్ అన్నాడు—

"మనం తలబడబోయేవాడు ఒక రాక్షసుడు. చాలా జాగ్రత్తగా మసలుకోవాలి. మేడమ్‌మినాకు ఎటువంటి బాధా కలగకూడదు." అతని గొంతు జీరపోయింది. బహుశా విపరీతమైన ఆవేదనవల్ల లేక కోపంవల్ల అలా అయివుంటుంది.

మినా గది దాటుతూ వెళ్లాం. ఆర్థర్, క్విన్సీ వెనుక ఆగారు. క్విన్సీ అన్నాడు "ఆమెను నిద్ర లేపుదామా?"

"తప్పకుండా లేపాలి! తలుపు గడవేసి వుంటే, బద్దలుకొట్టయినా వెళ్ళాల్సిందే" వాన్‌హెల్సింగ్ చాలా గంభీరంగా అన్నాడు.

"తలుపు బద్దలుకొట్టి లోపలికివెళితే ఆమె భయపడుతుందేమో, ఎంతయినా స్త్రీ కదా!"

"మీరు చెప్పింది నిజమే! కానీ ఇప్పుడున్నది ప్రాణాలసమస్య, ఈ పరిస్థితిలో కొన్నిపట్టింపులు వదిలేయాలి. మిత్రమా జాన్! నేను తలుపు తోస్తాను. తెరుచుకోకపోయినట్టయితే నీ భుజాలతో దీన్ని నెట్టాలి. మీ ఇద్దరు కూడా" అన్నాడు వాన్‌హెల్సింగ్.


వాన్ హెల్సింగ్ తలుపుతోసాడు. అది తెరుచుకోలేదు. మేం తలుపును భుజబలంతో ఢీకొన్నాం. అంతే, పెద్ద చప్పుడయింది, తలుపు విరిగిపోయింది. మేం గదిలోపల దూరంగాపడ్డాం, ప్రొఫెసర్ కూడా బోర్లా నేలమీద పడ్డాడు. మోకాళ్లమీద మెల్లగా లేచాడు.

నేను చూసిన దృశ్యం భయం గొల్పేట్టుగా వుంది. గుండె ఆగిపోయినట్టయింది. రోమాలు నిక్కబొడుచుకున్నాయి.

చంద్రుని వెన్నెల గదిలోపడుతోంది. ఆ వెలుగులో అన్నీ చూడగలుగుతున్నాము. మంచం ప్రక్కన కిటికీ తలుపు దగ్గర జోనాథన్ పడి వున్నాడు. అతని మొహం ఎర్రగా వుంది. బాగా రొప్పుతున్నాడు. మినా మంచంలో అంచున మోకాళ్లమీద కూచుని వుంది. తెల్లటి దుస్తులు వేసుకునివుంది. ఆమె ప్రక్కన ఒక ఆకారం నిలబడివుంది, పొడుగ్గా, సన్నగా, నల్లటి దుస్తుల్లో. మేం అందరం ఒక్కసారి ఆ ఆకారాన్ని గుర్తించాం. అతను డ్రాకులా! అతని నుదుటిమీద గాటు గుర్తు వుంది. తన ఎడం చేత్తో మినా రెండు చేతులను వెనక్కి విరిచి పట్టుకున్నాడు. కుడిచేత్తో ఆమెమెడను గట్టిగా పట్టుకుని తన ఎదమీద వంచాడు. ఆమె తెల్లటి దుస్తులు రక్తంతో ముద్దయ్యాయి. డ్రాకులా ఛాతీ కనపడుతోంది. అక్కడ చిన్న గాటు వుండి రక్తం స్రవిస్తోంది. ఆ రక్తాన్ని ఆమె చేత తాగించే ప్రయత్నం చేస్తున్నాడు.

[ఇంకా వుంది]


స్టాండర్డ్ హైలో కూలర్(5 లీటర్లు)	డీలక్స్ హైలో కూలర్(7 లీటర్లు)	సూపర్ హైలో కూలర్(5 లీటర్లు)	క్యాంపర్ కూలర్(8 లీటర్లు)



వేసవికాలంలో చల్లటి పానీయాల కోసం ఈగిల్ కూలర్ శ్రేణి



ఈగిల్ థర్మో వేర్ కూలర్ల విస్తృత శ్రేణి. వేసవికాలంలో దాహం-తీర్చే చల్లటి పానీయాలు పొందడానికి ఇదొక మంచి మార్గం. ఈగిల్ థర్మో వేర్ కూలర్ వుంటే ఒక పోర్టబుల్ ఫ్రిడ్జ్ వున్నట్లే మరి!



EAGLE

CASE-136-244 TEL



సంతానము, గర్భాశయ వ్యాధులు, మొలలు, చర్మ వ్యాధులకు అనుభవచికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.

సరోజ నర్సింగ్ హోమ్,

డాక్టర్ యస్. సరోజిని,

H.O. కొత్తపేట చౌకు, విజయవాడ–1.

బ్రాంచి : శీలంవారివీధి, జిన్నాటవర్, గుంటూరు.

ప్రతినెల 2 వ తేది తిరుపతి శ్రీమాన్ వసతిలో 15 వ తేదీ రాజమండ్రి సుఖ నివాస్ లాడ్జిలో డాక్టరుగారిని సంప్రదించండి.

సినీతారలు

మీకు నచ్చే నలుగురి తారల సెక్సీ ఫోటో సెట్ 10 రూ.

మీరు మెచ్చే ఒక నటి, నటుడి ఫోటో సెట్ 5 రూ.

నటీనటుల అడ్రసులగైడ్ 2 రూ.

కావలసినవారు M.O. చేయండి.

వై. కె. మూర్తి

బాసంగివారివీధి విజయవాడ. 2.

అవీ... ఇవీ... అన్నీ...

కళాసాగర్ ఆధ్వర్యంలో రెండు నాటికలు

మద్రాసులోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ, కళాసాగర్ ఇటీవల రెండు హాస్య నాటికలను ప్రదర్శించింది. డా. రాజారావు ఆర్ట్ మెమోరియల్ అకాడెమీ (విజయవాడ) వారు ప్రదర్శించిన "టెలిఫోను" నాటికలో శ్రీయుతులు కె. వి. కృష్ణారావు, బి. బాబూరావు, బి. భాస్కర్, ఎం. శంకర్, విజయదుర్గ పాల్గొన్నారు. శ్రీ బాబు హాస్యరచన, శ్రీ బి. బాబురావు దర్శకత్వం వహించారు.

శ్రీ కె. వి. బలరామమూర్తి రచన 'ఇల్లలికిన ఈగ' నాటికను విజయవాడ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌వారు ప్రదర్శించారు. శ్రీయుతులు ఎ. లింగ రాజ శర్మ, ఆర్. రామచంద్రరావు, ఎం. రామకృష్ణ, కోట శంకరరావు, చిన్నకోట విజయరావ్, సి. పాండురంగారావు, వై. రాజకుమారి నటించారు.

ముఖ్య అతిథి, ప్రముఖ నిర్మాత, దర్శకుడు శ్రీ యు. విశ్వేశ్వరరావు రెండు బృందాలలోనివారికి కళాసాగర్ మొమెంటోలను బహూకరించారు.

ప్రారంభంలో కళాసాగర్ అధ్యక్షులు శ్రీ డి. ఎస్. లింగం స్వాగతం పలికారు.

వేమన జయంత్యుత్సవాలు

ఇటీవల తెనాలి తాలూకా మోదుకూరులో వేమన జయంత్యుత్సవాలు జరిగాయి. మొదటి రోజు సభకు డా॥ మరుపూరు కోదండరామిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ జె. బాపురెడ్డి సభ ప్రారంభము చేయగా శ్రీ మువ్వా వీరారెడ్డి స్వాగతం పలికారు. గణపవరం డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డా॥ ఎన్. ఎస్. సుబానీ వేమన కాలం, నివసించిన ప్రదేశం గురించి చారిత్రకమైన వివరాలను వెల్లడించారు.

వారం రోజులపాటు ప్రముఖుల ఉపన్యాసాలతో ఉత్సవాలు విజయవంతంగా జరిగాయి.

శ్రీ తిమ్మా వెంకటరెడ్డి చివరి రోజున వందన సమర్పణ చేశారు.

ముఖం చూస్తే చెప్పవచ్చు

రచన : శ్రీ అంబడిపూడి. మొహాన్నిబట్టి ఆ మనిషి అంతరంగాన్ని తెలుసుకోడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుంది. ఎదుటి మనిషి అంతరంగం తెలుసుకుంటే అతని కనుగుణంగా మనం ప్రవర్తించి కార్యాన్ని సాధించవచ్చు. వెల : 10 రూపాయలు. 112 పేజీలు. ప్రతులకు : జలజ ప్రచురణలు, విజయవాడ–3. ★

Join at Once

BEST RESULT VERY LOW FEE !!
EFFICIENT POSTAL COACHING !!!

POPULAR & EFFICIENT EDUCATIONAL INSTITUTE IN THE WORLD !

Recognised and Affiliated with I.A.E., I.B.A.M & COM. UNIVERSITY

1. M.B.A., M.B.M., A.M.I.B.M., D.B.A., D.B.M., L.L.B. & B.G.L. (All degree Holders are eligible)
2. MYSORE/ANDHRA B.A., B.Com. & ANDHRA MATRIC (No Previous School or College study is required)
3. OSMANIA B.A., B.Com., (One sitting) (P.U.C./INTER Passed are allowed)
4. S.V. M.A., M.Com 5. COM. UNIVERSITY: INTER, D.Com, B.Com, B.Com (Hons) & M.Com. (No previous School/College study is required)
6. A.M.I.E. (Civil/Mech/Electrical) & A.M.I. Mech. E Equalent to B.E. (S.S.L.C., S.S.C., H.S.C., P.U.C. INTER PRE-DEGREE, ENGG. DIPLOMA HOLDER, B.Sc. Passed/Failed are eligible) 7. BANK OFFICER/CLERKS
8. ACCOUNTANCY 9. ALLOPATHY 10. SERVICE COMMISSION 11.. HIGHER SECONDARY.

For full particulars please send Rs. 3/- by M.O.

SRI MURUGAN TUTORIALS

GUARANTEE CERTIFICATE WILL BE ISSUED

(Estd. :21-3-1952 Govt. Regd. No.: 3072) H.O: RISHIVANDIYAM, 606 205-TAMILNADU

REGIONAL OFFICE : 41, ARCOT ROAD, KODAMBAKKAM MADRAS-600 024. PHONE: 426460

దొంగనోట్లు



నేను వెర్రిబాగులవాణ్ణి, అమాయకుణ్ణి ఐనప్పటికీ, తెలివైనవాళ్ళూ, లోకంపోకడ తెలిసినవాళ్ళూ మిత్రులుగా వుండటం నా అదృష్టం. అసలే భయస్తుణ్ణి, మొహమాటస్తుణ్ణి, మాటపడటమే గాని మళ్లీ అనటం చాతకానివాణ్ణి.

మొన్న జీతం వచ్చిందా, అన్నీ వందరూపాయల నోట్లే యిచ్చారు ఆఫీసువాళ్లు. నా తెలివితక్కువ కాకపోతే, ఏదో బ్యాంకుకెళ్లి చిల్లర తీసుకోవచ్చా, లేదు, వస్తూవస్తూ ఓ పెద్ద మార్వాడీ కొట్టు కనిపిస్తే దిగి రెండు వందరూపాయల నోట్లిచ్చి, 'చిల్లర యిస్తారా ?' అంటూ అపాలజెటిక్‌గా అడిగాను. కాషియర్ నావైపు కొరకొరా చూసి, గభాలున పెట్టెమూత తెరిచి ఒకరూపాయి నోట్ల కట్టలు రెండు నా ముందర పడేశాడు. అడగ్గానే మన్నించిన మార్వాడీకి కృతజ్ఞతలు చెప్పుకుని, రెండు నోట్ల కట్టలూ జేబులో పెట్టుకుని బయల్దేరాను.

జీతాల్రోజుగదా — ఇంట్లో పిల్లలు ఆశగా చూస్తుంటారని నోట్లకట్టను తెంపి, రెండు ఆపిల్స్ బేరమాడేను. ఆపిల్‌పళ్లు దర్జాగా సంచీలో వేసుకుని, రెండు రూపాయనోట్లు తీశాను. ఆపిల్ బండివాడు ఆ నోట్లు తీసుకుని యాంత్రికంగా జేబులో పెట్టుకోబోతూ ఓసారి చూసి, అనుమానం వచ్చి, మరోసారి చూసి పక్కవాడికి చూపించాడు. నేనప్పటికే కీడెంచాను. కాళ్లలో వణుకుతో మాట తడబడింది.

'ఏమిటేమిటి ?' అన్నాను.

వాడు 'జాలీనోట్' అన్నాడు.

హిందీ వ్యతిరేకినైన నేను 'ఇది మంచినోటేనే' అని తెలుగులో అని వాడు నావైపు కోపంగా చూడటంవల్ల 'సరే, యిటిచ్చేయ్, నీ పళ్ళు తీసుకో' అంటూ ఆ నోట్లు లాక్కుని జేబులో పెట్టుకుని, పళ్లు బండీమీద పడేసి గబగబా నడిచాను. గబగబా నడిచానంటే కారణం లేకపోలేదు. వెనకే పోలీసు కానిస్టేబుల్‌కూడా వచ్చాడు మరి. ఆపిల్ పళ్లవాడు హెచ్చిన కంఠస్వరంతో ఏదో అంటున్నాడుగాని దుష్టులకు దూరంగా వుండటం మంచిదిగనక అవి చెవినిపెట్టక గబగబా బస్సెక్కి యిల్లు చేరుకున్నాను.

తెల్లారితే పంపకం మొదలు.

పాలకార్డు.

ఇంటద్దె.

పనిమనిషి జీతం.

కిరాణా పద్దు.

అందరూ పడుకున్న తర్వాత టేబుల్ మీద నోట్లన్నీ పరచి చూశాను. భయంతో గుండె బేజారైంది. ఒకటి కాదు. రెండు కాదు. తీస్తూపోతే ఎన్నో!

ఆ తర్వాత మరో కట్ట విప్పాను. అయ్యో, చెబితే నమ్మరు, మొత్తం ఎనభైకి పైగా నోట్లు. అవి నాకు తెలిసినవి, పరీక్షిస్తే మరెన్ని బైట పడతాయో. ఇంట్లో మా ఆవిడకి చెప్పాలంటే సిగ్గు. నా తెలివికి కేకలేస్తుందని భయం.

పొద్దున్నే లేచి నా ఆప్తమిత్రుడు, శ్రేయోభిలాషి అయినటువంటి రామ్మూర్తి యింటికెళ్లాను.

కాఫీ యిచ్చి, కుశల ప్రశ్నలు వేశాడు రామ్మూర్తి.

జరిగింది చెప్పాను. మచ్చుకు కొన్ని నోట్లు చూపించాను.

రామ్మూర్తి పరీక్షించి,

''చూడు, సుబ్బయ్యా, నువ్వు మళ్లీ ఆ మార్వాడీ దగ్గిరకెళ్లటం దండగ. ఇవి తనవి కాదంటాడు అతడు. ఇక పోలీసు కంప్లెయింట్ అంటావా వాళ్ల చుట్టూ తిరిగే దమ్ములు మనకు లేవు,

''బాంకు. బాంకులో యిస్తే ?'' అన్నాను

''మరీ అంత అమాయికంగా మాట్లాడితే ఎలా సుబ్బయ్యా, ఇవేమిటి ? ఫోర్జ్‌డ్ నోట్లు. నువ్వు గనుక బ్యాంకుకు తీసికెడితే వాళ్లు నిన్ను కౌంటర్ వెనక్కుపిలిచి కూర్చోబెట్టి పోలీసులకు అప్పచెబుతారు. నీకు ఆ నోట్లు ఎలావచ్చాయో, ఎక్కణ్ణించి వచ్చాయో వాంగ్మూలం తీసుకుంటారు. ఇంతా చేస్తే నీకు మంచి నోట్లివ్వరు సరిగదా, నిన్ను కోర్టుచుట్టూ తిప్పుతారు. అందువలన, ఓ సాధుజీవీ, వీటిని నువ్వు ఎలా అమాయికంగా తీసుకున్నావో? అలాగే నీలాంటి యితర అమాయికులకు అంటగట్టాలి. అది తప్ప గత్యంతరంలేదు.''

''రామ్మూర్తి, బాగా చెప్పావు. నీ తెలివితేటలకు నా జోహార్లు. నా గురించి నీకున్న సదభిప్రాయానికి కృతజ్ఞతలు. మిత్రమా, ఆ పని కూడా నువ్వే చేసిపెట్టి పుణ్యం కట్టుకో. ఇదిగో, ఈరెండు వందల నోట్లూ తీసుకో.''

'మరి మార్చినందుకు నాకేమిస్తావు కమిషన్?' అన్నాడు రామ్మూర్తి.

''నీ యిష్టం.''

''ఇదిగో, ఇందులో ఇరవై నోట్లు తప్ప మిగతా వన్నీ ఫోర్జ్‌డ్ నోట్లే. మార్చ ప్రయత్నించటం ప్రమాదకరం, ఎప్పుడెక్కడ పట్టుబడతామో తెలియదు. అసలివన్నీ చెత్తకాగితం ముక్కలకిందే జమ. నువ్వు నా మిత్రుడివి గనుక 50 – 50 పంచుకుందాం ఓకే ?''

''నీయిష్టం. బీదవాణ్ణి—ఏమీ తోచటంలేదు.''

''పోనీ, మరికాస్త కన్సెషన్ యిస్తాను—మంచి నోట్లు నువ్వు తీసేసుకో. మిగతా వాటిలో నే ఫిఫ్టీ ఫిఫ్టీ.''

''అంతా నీ దయ.''

రామూర్తి వాటిలోంచి మంచినోట్లు పదహారు నాకిచ్చాడు.

మిగతా 184 నోట్లు తీసుకుని నాకు వంద రూపాయల నోటు (మంచిదే) ఇచ్చాడు.

''ఓకే, అకౌంట్ క్లోజ్‌డ్; ఇంక నేను తిరిగ్గా మార్చుకుంటాను'' అన్నాడు.

నేను ముకుళిత హస్తాలతో, సజల నయనాలతో, కృతజ్ఞతావచనాలతో శలవు తీసుకుని వచ్చేశాను.

*   *   *

ఆ సాయంత్రం ఆఫీసు దగ్గిర బస్సు కోసం నిలుచుంటే ఎంతకూ బస్సు రాదు. వచ్చినా, అసలే భారీ శరీరం, తోపుడులో ఎక్కలేను. రామ్మూర్తితో ఆ విషయం మాట్లాడదామనుకున్నాను.

దొంగనోట్లు

కాని, 'అతడేం చేసుకుంటే నాకేం—నా డబ్బులు నాకిచ్చేశాడు.' అనుకుని తృప్తి పడ్డాను.

దూరంగా నిల్చున్న రామ్మూర్తి నా దగ్గిరగా వచ్చి, 'రిక్షాలో వెడదామా ?'' అన్నాడు.

''పద'' అన్నాను.

''ఎవడూ మూడు రూపాయలకు తక్కువ రాడు.''

''రిక్షా కంటే ఆటోయే చవక'' అన్నాను.

''వద్దు, రిక్షాలో లేకపోతే బస్సులో'' అన్నాడు రామ్మూర్తి.

కాసేపటికి, ఉంబోడీ ముసలాడొకడు రిక్షా తొక్కుతూ వచ్చాడు.

రెండు రూపాయలకు బేరమాడేం.

ఇంటి సందుమొగలో రిక్షా ఆపేసి, నా వాటా రూపాయ నేను రామ్మూర్తికిచ్చాను. రామ్మూర్తి రెండురూపాయలు రిక్షావాడికిచ్చాడు.

పదిగజాలు నడిచామో లేదో—

'హమ్మయ్య. అకౌంటు స్టార్టయింది.'' అన్నాడు రామ్మూర్తి తృప్తిగా నిట్టూర్చి.

''ఏమిటి ? ''

''ఇంకా 182 వున్నాయి.''

''అవును మరి, ఇంకెవరి దగ్గిర మనం మార్చగలం చెప్పు ? హోటళ్లా ? లేదు. వాళ్లు బాంకు కాషియర్లకన్నా కూడా జాగ్రత్తగా చూస్తారు. పెద్దషాపులూ, సినిమాలూ పనికిరావు. బళ్ల వాళ్లు కూడా అందరూ లాభంలేదు. అనుమానం వస్తే గల్లా పట్టుకుంటారు. మరింకెవ్వరున్నారు మనం మోసం చెయ్యగలిగిన వాళ్లు—వీళ్లు తప్ప.''

''అవునవును—'' అన్నాను అతని లౌక్యానికి, జీనియస్సుకు ఆశ్చర్యపోతూ.

ఆ తర్వాత—

పక్కవీధిలో ఓ ముసలవ్వ — చిన్న కొట్టు పెట్టుకుని కూర్చుంది. సీసాల్లో బిళ్లలూ, శనగలూ, పొగాకుకాడలూ, సిగరెట్లూ, అగ్గిపెట్టెలూ—

అక్కడ రామ్మూర్తి ఓ సిగరెట్టు పాకెట్టూ, అగ్గిపెట్టె కొన్నాడు.

''జాగ్రత్త, ఒకసారి మార్చిన చోటకి మళ్లీ వెళ్లకూడదు. ఎంత ముసల్దైనా గుర్తుపట్టితే కష్టం— మనం వుండే వీధిలోనూ, తెలిసిన వాళ్ల దగ్గిరా మార్చకూడదు.''

మరోసారి, ఓ పల్లెటూరి రైతు రేగిపళ్లు, తేగలూ, జామకాయలూతెచ్చాడు గంపలో. రామ్మూర్తి పిల్లలకోసం, ఓ రెండు రూపాయలవి కొన్నాడు.

మరో వారం తర్వాత చెప్పాడు.

''ఫరవాలేదులే, నెమ్మదిగా మారుతున్నాయి. ఇంకా ఆలోచించు, మనం మోసం చెయ్యగలిగిన వాళ్లెవరో —''


''ఇలాంటివాళ్లే ఎవరో వుంటారు. అలగా జనంలోకల్లా అలగాజనం. అమాయకుల్లోకల్లా అమాయకులు. మూర్ఖుల్లోకల్లా మూర్ఖులు. కళ్లు కనిపించనివాళ్లు, నోట్లను అరుదుగాచూసే వాళ్లు, నడవలేనివాళ్లు, మరెవరికీ కంప్లెయిన్ చెయ్యలేనివాళ్లు, మనమీదా, మన మంచి దుస్తుల మీదా నమ్మకంతో...మనవంటి మర్యాదస్తులం — మోసం చేస్తామా అనే గుడ్డి నమ్మకంతో మన మిచ్చిన నోట్లను తీసుకునేవాళ్లు — వీళ్లనుతప్ప మరెవర్ని మోసం చెయ్యగలమంటావు ?''

గండం గట్టెక్కినందుకు మనసులోనే సంబర పడిపోతూ ''ఔనౌను అంతే'' అన్నాను. ★


రు. 45,000 విలువ చేసే బహుమతులు గెలవండి



మొదటి బహుమతి — 165 లీటర్ల రిఫ్రిజిరేటరు




రెండవ బహుమతి — కేసెట్ స్టీరియో 12 వా. లేదా రు. 2,500 నగదు.



మూడవ బహుమతి — క్వార్ట్జ్ విశాల క్లాక్ లేదా రు. 750 నగదు.

100 కన్సొలేషన్ బహుమతులు — రు. 280 తగ్గింపు ధరకి మిక్సర్-కమ్-గ్రైండర్ లేదా రు. 180 తగ్గింపు ధరకి ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్



విశాల్ క్వార్ట్జ్ గోడ గడియారం

త్వరలో ప్రధానమైన స్టోర్స్‌లో లభిస్తుంది 8 మోడల్స్‌లో
ఈ క్రింది మూడు లైనులలో మేము 17 నుంచి 25 వరకు ఉన్న అంకెలను, ఏ ప్రక్క కూడినా మొత్తం 63 వచ్చే విధంగా ఉపయోగించాము


ఇరవై	ఇరవై అయిదు	పద్ధెనిమిది
పంథొమ్మిది	ఇరవై ఒకటి	ఇరవై మూడు
ఇరవై నాలుగు	పదిహేడు	ఇరవై రెండు

మీరు చేయవలసిందల్లా !
18 నుంచి 26 వరకు ఉన్న అంకెలను, మొత్తం మూడు లైనులలోను ఎటునుంచి కూడినా 66 వచ్చే విధంగా, మూడు లైనులలోను ఉపయోగించండి. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.

ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంట్రీ మాత్రమే స్వీకరిస్తారు. ప్రతి విజేతకు పోస్టు ద్వారా తెలియజేస్తారు. యాజమాన్యం వారి నిర్ణయం తుది నిర్ణయం. దానికే కట్టుబడి ఉండాలి. మీ పేరు, చిరునామా ఇంగ్లీషులో లేదా హిందీలో మాత్రం వ్రాయండి.
ఎంట్రీలు 15 రోజులలోగా అందాలి.
ఈ కొత్త ఉత్పత్తిని ప్రజాదరణ పొందేటట్టు చేయడానికి ఈ పథకాన్ని ఉద్దేశించారు.

VISHAL SALES CORP.
8750 SHIDIPURA, KAROL BAGH, NEW DELHI-110005

VS-393



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

మన పవిత్ర క్షేత్రాలు

దైవభక్తి ఉన్న ప్రతి గృహంలోనూ ఒక ప్రత్యేక స్థలంలో ఇష్ట దేవతల విగ్రహాలను పెట్టి పూజ చేస్తూ ఉంటారు. గ్రామాల్లో గుడులు కట్టి విగ్రహప్రతిష్ఠ చేసి పూజలు కొనసాగిస్తూ ఉంటారు. కొన్ని పెద్ద పెద్ద గ్రామాల్లోనూ, నగరాల్లోనూ దేవాలయాలు నిర్మించి, వాటిపక్క కోనేరులను కూడా ఏర్పాటు చేస్తారు. అయితే యివన్నీ క్షేత్రాలక్రిందికి లెక్కలోనికి రావు. స్థల మహాత్మ్యం ప్రచారంలోఉండి, జనసామాన్యం వల్ల మొక్కుబడులు పొందుతూఉన్న కొన్ని దివ్య స్థలాలు పవిత్ర క్షేత్రాలుగా పరిగణింపబడుతూ ఉన్నవి. మానవులను పవిత్రులను చేసే ఆ క్షేత్రాలు సాధారణంగా నదీతీరాన, సముద్ర తీరాన, లేక సరస్తీరాన ఉంటాయి. ఆయా క్షేత్రాలలోని దేవతలను సేవించడానికి వెళ్లే ప్రజలు, ఆయా నదులలోనూ, సముద్రాలలోనూ, తటాకాలలోను మొదట స్నానం చేసి, శారీరకంగా పరిశుద్ధులయి, పరిశుభ్రమైన వస్త్రాలు ధరించి, తర్వాత వేరే చింతలు లేని నిర్మల మనస్సుతో భగవద్దర్శనం చేసుకుని ఆరాధించాలని మన పెద్దల సంకల్పం. స్నానాదులు చెయ్యక దేవాలయాలకు వెళ్లడం సరియైన పద్ధతి కాదు.

మనం ఎన్ని శ్రమలకు ఓర్చి అయినా గుడులకుపోయి దేవదర్శనం చేసుకోవలసి ఉంటుంది. నిజమైనభక్తుడు ఆ శ్రమలను లెక్కచెయ్యడు. తిరుపతి, సింహాచలం, శ్రీశైలం, మంగళగిరి, చోళ సింహపురం, పళని మున్నగు ప్రసిద్ధ క్షేత్రాలలో దేవాలయాలు పర్వతాలపై నిర్మించబడుటలోని పరమార్థం భక్తులను పరీక్షించుటయే అని గ్రహించాలి. ఎంత శ్రమపడిఅయినా భక్తులు ఆ దేవాలయాలకు వెళ్లుతూ ఉండేవారు. కాని యిప్పుడు సౌకర్యాలు ఎక్కువ అయి ఆ క్షేత్రాలు ఎక్కువ మందిని ఆకర్షిస్తూ, శ్రమ అనేది లేకుండా చేస్తున్నవి. దీనివల్ల సులభంగా ప్రజలు అక్కడి దేవాలయాలకుపోయి సంతృప్తి పడుతున్నారు. సౌకర్యాలమూలంగా ఆ దేవాలయ ప్రతిష్ఠాపకుల ఆశయం కుంటుపడినది. అయినా కాలినడకను తిరుమలకు వెళ్లే భక్తులు లేకపోలేదు. మన పవిత్ర క్షేత్రాలు ఎట్టి శ్రమనైనా సహించగల భక్తుల పరీక్షార్థం సామాన్యుల కందుబాటులో లేని విధంగా నిర్మింపబడినట్లు గ్రహించాలి. ★

రు. 4,000 విలువచేసే బహుమతులు గెలవండి

ఏవన్ మిక్సర్-గ్రైండర్ క్విజ్ పోటీ

1వ బహుమతి టి.వి. లేదా రూ 2,500/- నగదు.

2వ బహుమతి టేప్ రికార్డర్ లేదా రూ. 1000/- నగదు.

3వ బహుమతి 100 ఏవన్ బహు ఉపయోగకారి కిచెన్ మెషీన్ కు 260/-కి తగ్గింపు రేటుపైన లేదా 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ కు 180/-

ఇది అమ్మకాల ప్రోత్సాహక పథకం భారత దేశమంతటా మా ఏవన్ మిక్సర్‌ని ప్రజాదరణ పొందేట్టు చేయడమే దీని ధ్యేయం.

ఈ క్రింది మూడు లైనులలో మేము పదకొండునుంచి 19 వరకు అంకెలను, ఎటునుంచి కూడినా మొత్తం నలభైఅయిదు వచ్చే విధంగా ఉపయోగించాము.

పన్నెండు	పదిహేడు	పదహారు
పందొమ్మిది	పదిహేను	పదకొండు
పధ్నాలుగు	పదమూడు	పద్దెనిమిది

మీరు చేయవలసినది :-

అదే విధంగా మీరు పన్నెండు నుంచి ఇరవై వరకు అంకెలను మూడు లైనులలో, ఎటు వైపు నుంచి కూడినా నలభై ఎనిమిది వచ్చే విధంగా ఉపయోగించవచ్చును. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి



నిబంధనలు, షరతులు : ఒక కుటుంబం నుంచి కేవలం ఒక ఎంట్రీ మాత్రమే అనుమతిస్తాము తెల్ల కాగితం మీద లేదా పోస్ట్ కార్డు మీద కూడా వ్రాసి ఎంట్రీ పంపించవచ్చును సరియైన సొల్యూషన్లకు బహుమతి యిస్తారు ఫలితాలు నిర్ణయమైన వెంటనే విజేతలకు తెలియబరుస్తాము యాజమాన్యం వారి నిర్ణయం తుది నిర్ణయం మీ ఎంట్రీని 15 రోజుల్లోగా పంపించండి

మీ చిరునామా ఇంగ్లీషులో లేదా హిందీలో మాత్రమే వ్రాయండి




NATIONAL TRADING COMPANY

8996, Shidipura Karol Bagh New Delhi - 5.



డా॥ వి. ఎ. కె. రావ్, B.A.

వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్




వివాహము వాయిదా వేయనవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి.

ఫోన్ : 3700 & 4010.



సృష్టి ఆర్ట్స్ అపూర్వ రూపకల్పన

బర్త్‌డే కేకులు, కెండిల్స్, పూలు పళ్ళు పొదిగిన

బర్త్‌డే కార్డులు

మొగ్గలు తొడిగిన మమతలు

తెలుగు కార్డులలో లాలిపాటలు

అవసరమైనప్పుడు మీకు తెలిసిన షాపులలో విచారించండి. లేవంటే-తెప్పించమనండి. ఈ కార్డులను పోస్టులో తెప్పించుకోవడం మీకు లాభసాటి కాదు.

SA/GC 84-6

మీకు బేబి/బాబు కావాలా



ఆపరేషన్. ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష సంధ్యాదోష నివారణా నిపుణులు. * ఉచిత వివరములకు :

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయం వీధి, తెనాలి-2. | 2వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3.

శ్రీ ఎల్. వి. ప్రసాద్‌కు దాదాఫాల్కే అవార్డు :

దేశంలో చలనచిత్రరంగం అభివృద్ధికి అపూర్వ సేవచేసేవారికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే దాదాఫాల్కే అవార్డు ఈసారి శ్రీ ఎల్. వి. ప్రసాద్‌కు లభించింది. ఈ అవార్డు 1970లో ఏర్పాటుచేశారు. తొలి అవార్డు శ్రీమతి దేవికా రాణికి ఇచ్చారు. పిదప పృధ్వీరాజ్‌కపూర్, పంకజ్ మల్లిక్, సొహ్రాబ్ మోడీ, బి. ఎన్. రెడ్డి వంటి ప్రముఖులకు ఈ అవార్డు వచ్చింది. తెలుగు వారికి రావడం ఇది రెండవసారి. ఈ అవార్డు కింద ఒక స్వర్ణ కమలం, 40 వేల రూపాయల నగదు, ఒక శాలువ బహూకరిస్తారు. శ్రీ ఎల్. వి. ప్రసాద్ పూర్తిపేరు అక్కినేని లక్ష్మీ వర ప్రసాద్. శ్రీ ప్రసాద్ అర్ధ శతాబ్ది క్రితం చలనచిత్ర రంగంలో ప్రవేశించారు. మొదటి హిందీ టాకీ ఆలం ఆరాలోను ,మొదటి తెలుగు టాకీ భక్తప్రహ్లాదలోను, మొదటి తమిళ టాకీ సావిత్రిలోను ఆయన నటించారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో పెక్కు చిత్రాలకు దర్శకుడుగాను, నిర్మాతగాను వున్నారు. తెలుగులో ఆయన తీసిన మనదేశం, మనోహర, సంసారం, తమిళంలో ఇదయ కమలం, భాగ్యవతి, కన్నడంలో, మనెసోసె హిందీలో ఛోటీ బహెన్, ససురాల్, ఖిలోనా గొప్ప పేరు సంపాదించాయి. హిందీలో ఏక్ దూజేకేలియే సూపర్ హిట్ అయింది. చలనచిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవకు పరిగణనగా రాష్ట్రప్రభుత్వం ఆయనకు రఘుపతి వెంకయ్య అవార్డును, తమిళనాడు ప్రభుత్వం రాజా శాండో అవార్డును బహూకరించింది. సితార కళాతపస్వి అవార్డుతో సత్కరించింది. శ్రీ ప్రసాద్ ప్రస్తుతం దక్షిణ భారత ఫిలించేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా, కేంద్ర సెన్సార్‌బోర్డు సభ్యులుగా వున్నారు. ఉత్తమ నటుడుగా శ్రీ కమలహాసన్, ఉత్తమ నటిగా షబ్నాఆజ్మీ ఎన్నికయ్యారు. తమిళ చిత్రం మూన్రాంపిరై (తెలుగులో వసంత కోకిలగా డబ్ అయిన చిత్రం) లో భగ్నప్రేమికుడైన ఉపాధ్యాయుడుగా నటించినందుకు కమల్‌కు ఈ గుర్తింపు కలిగింది.

వేదశాస్త్ర పండితులకు సన్మానం !

కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి పీఠాధిరోహణ పంచాధిక సప్తతి పూర్త్యుత్సవం ఏప్రిల్ 23, 24 తేదీలలో కేవ్స్ హైస్కూలు ఆవరణలో జరిగినప్పుడు 75 మంది వేదపండితులను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నూటపదారు రూపాయలతోను, పంచలచాపుతోను సన్మానించారు. 23వ తేదీన గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం అధ్యక్షపీఠంనుంచి ప్రసంగిస్తూ, సనాతనధర్మం జీవితానికి సంబంధించిన మూల మూల్యాలను

హైదరాబాద్ నోట్‌బుక్

ప్రవచిస్తున్నదని, అలాగే అన్నిమతాలూ నైతిక సూత్రాచరణను అనుసరించాలని చెబుతున్నాయని, కంచికామకోటి పీఠాధిపతి వంటి ఋషులు తమ తపస్సంపదతోను, వివేకంతోను, విశిష్ట జీవితంతోను మతాలు ప్రవచించిన ధర్మాలకు మరింత గౌరవాన్ని కలిగిస్తారని అన్నారు. తమ బాల్యంలో 13వ ఏట కామకోటి పీఠాన్ని అధిష్ఠించిన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి జీవితమంతా నైతిక సూత్రాలకు అనుగుణంగా గడుపుతూ నేటికీ ఇతరులకు ప్రేరణ కలిగిస్తున్నారని గవర్నర్ అన్నారు. ప్రజలు సక్రమంగా ఆలోచిస్తూ, మత ప్రసక్తి లేకుండా మానవత్వాన్ని పరిరక్షించాలని గవర్నర్ అభ్యర్థించారు. డాక్టర్ టి. ఎం. పి. మహాదేవన్ రచించిన 'కాంచీయోగి' అనే ఆంగ్ల గ్రంథాన్ని ఆవిష్కరించిన ఆర్థిక శాఖామంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు తమ ప్రసంగంలో తమ వివేకపూర్ణ ఆధ్యాత్మిక విస్తృత జీవితం గల కాంచి ఆచార్యుల వంటి మహనీయులు దేశాన్ని ధర్మపథంపై నడిపిస్తుంటారని అన్నారు. న్యాయమూర్తి శ్రీ పి. కోదండరామయ్య ప్రసంగిస్తూ, కాంచీ ఆచార్యులు రూపుదాల్చిన హిందూ సంస్కృతి అని, వివిధ మతాలవారి ఆదరాభిమానాలు చూరగొన్న మహనీయులని అన్నారు. ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, బీహార్ మాజీ గవర్నర్ మీర్అక్బర్అలీఖాన్ కాంచీ ఆచార్యుల జీవితం యువకులకు ప్రేరకం కావాలని, కాంచీ ఆచార్యులేకాక అన్ని మతాల ఆచార్యులూ అందరికీ న్యాయం కలగాలని, కుల మతాల ప్రసక్తి లేక పరస్పరం ప్రేమించాలని, నిజాయితీగా బతకాలని చెప్పిన వారేనని, యువకులు ఆ ఉపదేశాలను ఆచరించడం అవసరమని అన్నారు. రాష్ట్రవాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ జె. కృష్ణమూర్తి, శ్రీ వి. శేషాద్రి మున్నగువారు ప్రసంగించారు. ఉత్సవ సంఘాధ్యక్షుడు శ్రీ పి. వేంకటేశ్వర్లు ప్రారంభంలో గవర్నరుకు, తదితరులకు స్వాగతం చెప్పారు. శ్రీ ఆర్. ఎస్. రంగదాస్ ధన్యవాదాలతో మొదటి నాటి కార్యక్రమం ముగిసింది. రెండవనాటి కార్యక్రమం వేదపారాయణంతో ప్రారంభమైంది.ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో, వేదపఠనంతో స్వాగతం ఇవ్వబడింది. రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ గొల్లపూడి వెంకటరామ శాస్త్రి స్వాగతం చెబుతూ కాంచీ ఆచార్యులను ఆంధ్రప్రదేశ్‌కు పిలుచుకొని వచ్చినందుకు ముఖ్యమంత్రిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి వేద శాస్త్ర పండితులను సన్మానించడానికి ముందు ప్రసంగిస్తూ కంచి స్వామి తమ పీఠాధిరోహణ పంచ సప్తత్యుత్సవ సమయంలో మన రాష్ట్రంలో వుండడం మన అదృష్టమని, తనను ఎన్నుకున్న రాష్ట్ర ప్రజల ఆశలను పూరించవలసిందని స్వామి తనకు ఉపదేశించారని, ఆ వుపదేశంమేరకే తాను ప్రజలకు సేవ చేయడానికి కంకణం కట్టుకున్నానని అన్నారు. కాంచీ ఆచార్యులు తమను సలహా అడిగినవారందరికీ మానవునిలోనే మాధవుని చూడమని చెప్పారని, మానవసేవే మాధవసేవ అని ఆయన అభిమతమని, మానవులు ప్రధానమైన జీవిత మూల్యాలు విస్మరించి క్రమశిక్షణలేక కొట్టుమిట్టాడుతున్న ఈ కల్లోల సమయంలో కాంచీ ఆచార్యుల ఉపదేశామృతం అవసరం గనుక, ఆయన ఇంకా పెక్కేళ్ళు జీవించి మార్గదర్శకులు కావాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఎన్. రామన్, ఇన్‌కంటాక్స్ కమిషనర్ శ్రీ టి. సి. రామానుజం, సంస్కృత అకాడెమీ డైరెక్టర్ డాక్టర్ పి. శ్రీరామచంద్రుడు ఆండవన్ ఆశ్రమం అధ్యక్షుడు, మాజీమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య, ప్రముఖ విద్వాంసులు శ్రీ రేమెళ్ల సూర్యప్రకాశశాస్త్రి కాంచీ ఆచార్యులు మహనీయ జీవిత విశేషాలు తెలిపారు. డాక్టర్ దివాకర్ల వేంకటావధాని, డాక్టర్ కె. ఆర్. సుబ్రహ్మణ్యం, డాక్టర్ మానిక్కనార్ ఆంధ్ర సంస్కృత, తమిళ పద్య కుసుమాలు సమర్పించారు. ముఖ్యమంత్రి తమ ప్రసంగం చివర 'స్వస్తి ప్రజాభ్యః' అనడానికి మారు 'స్వస్తి ప్రజాభ్యాం' అన్నారు. ప్రజాభ్యాం అనేది ద్వివచనం. సంస్కృతంవంటి ఒకటి రెండు భాషలలో ఇలాటి విచిత్రమైన భాషా విశేషాలున్నాయి. ప్రజాభ్యాం అనే పదం తప్పు కాకపోయినా, వివక్షితార్థాన్ని తెలుపదు గనుక స్వస్తి ప్రజాభ్యః—అని సవరించుకొని పలుకాలని కోరుతున్నాను.

శ్రీ ఎల్. వి. ప్రసాద్





హైదరాబాద్ నోట్ బుక్

మహిళా వేదిక :

మహిళల హక్కుల కోసం పోరాడుతూ, బాధపడుతున్న మహిళలను ఆదుకోడానికి మహిళా సంక్షేమశాఖ మాజీమంత్రి శ్రీమతి మాసూమా బేగం అధ్యక్షతన ఏప్రిల్ 29 న మహిళా వేదిక లేక వుమెన్స్ ఫోరం ఏర్పాటు చేయడానికి నిర్ణయం జరిగింది. అన్ని రంగాల ప్రముఖ మహిళలు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలు ప్రకటించారు. ఈ వేదికకు ఏ రాజకీయాలతోనూ ప్రమేయం లేదు. మహిళలకు ఆస్తి హక్కు, పురుషులతో సమాన ప్రతిపత్తి, వివాహ చట్టాలు, విద్యా ఉద్యోగ రంగాలలో అవకాశాలు, ఉద్యోగాలలో స్త్రీలకు కొంతశాతం కేటాయింపు మున్నగు విషయాలపై చర్చలు జరిగాయి. మహిళల సమస్యల పరిష్కారం నిమిత్తం స్వయం ప్రతిపత్తి గల కమిషన్‌ను నియమించాలని కోరడానికి కేంద్ర ప్రభుత్వం వద్దకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని తీర్మానించారు. రాష్ట్రస్థాయిలోను అలాటి కమిషన్‌లను నియమించి మహిళల స్థాయిని పెంచడానికి ప్రయత్నించాలని ఈ తీర్మానం కోరింది. శ్రీమతి మాసూమాబేగం మహిళా వేదికకు గౌరవ అధ్యక్షురాలుగాను, మాజీ మేయర్ శ్రీమతి కుముదినీదేవి అధ్యక్షురాలుగాను ఎన్నికయారు. తక్కిన కార్యనిర్వాహకులు వీరు :— సమాచారశాఖ మాజీ డైరెక్టర్ శ్రీమతి రాజ్యంసిన్హా ఉపాధ్యక్షురాలు. శ్రీమతి స్నేహలతా భూపాల్ కార్యదర్శిని. ప్రభుత్వ బీమాశాఖ మాజీ డైరెక్టర్ శ్రీమతి మృణాళినీ చటోపాధ్యాయ సంయుక్త కార్యదర్శిని.

ఉపశ్రుతి :

ఏంపార్, రవీంద్రభారతి సింహద్వారానికి ఇరువైపులా పెట్టిన వీరగల్లులను తీసివేశారే, కారణం ఏమై వుంటుంది ?— అనడిగారు నన్నొక మిత్రుడు. ఆయనను అడుగుతారేమిటి ? నన్నడగండి చెబుతా. వెరీసింపుల్. వీరగల్లులు ఆత్మార్పణం చేసిన వీరుల స్మారకంగానో, తాము నమ్మిన సిద్ధాంతానికి అంకితమైన వారి స్మారకంగానో వేయడం సంప్రదాయం. కళకోసం అంకితం కావాలని ప్రోత్సహించడానికి వీరగల్లులు మొదట స్థాపించారు. ఆత్మార్పణంగాని, అంకితంగాని చేసేవారు ఇప్పటివారిలో కనిపించకపోయి వుంటారు. కనుక తీసివేసి వుంటారు—అన్నాడొక యువకుడు—అతడు చరిత్ర పట్టభద్రుడుట.

— తిరుమల రామచంద్ర ★

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3
Editor : S Radhakrishna.



మీపాపాయి సంక్షేమమే మాముఖ్యఆశయం

ప్రపంచవ్యాప్తంగా డాక్టర్లంతా తల్లి పాలను పసిపాపలకు కావలసిన పోషక పదార్థాలతో పాటు, రోగ నిరోధక శక్తిని పరిపూర్ణంగా యిచ్చే పౌష్టిక ఆహారంగా అంగీకరించారు.

తల్లి పాలు సమృద్ధిగా లేనప్పుడు పాపాయికి 'విజయ స్ప్రే' వంటి 'శిశు ఆహారం' ఇవ్వడం మంచిది. సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియావారి ఫార్ములాను అనుసరించి విజయస్ప్రేను స్వచ్ఛమైన పాలు, విటమిన్లువంటి పోషక పదార్థాలతో కలిపి రూపొందించారు. లోపల చక్కగా సీలు వేసి, ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూషన్ మరియు కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రీసెర్చి ఆఫ్ ఇండియావారి అనుమతి పొంది మీ వద్దకు వస్తోంది. మీ పాపాయికి కావలసిన అన్ని పోషక పదార్థాలతో శాస్త్రీయంగా అత్యంత శ్రద్ధతో ఉత్పత్తి చేయబడుచున్న అమూల్య ఆహారం.

విజయస్ప్రే

తల్లిపాలు పసిపిల్లలకు అత్యుత్తమమైనవి.

శిశు సంక్షేమం కోరి విడుదల చేసినవారు ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్

విజయ స్ప్రే తయారు చేయువారు

FDS APDDCFL 38 83 Tel


TRIKAYA.PE.2.82.TEL
Thums Up
ఆనందప్రదమైన రోజులు తిరిగి వచ్చేయ...
థమ్స అప్
నలుగురూ కలిసి
ఆనందించే
సమయము ఇదే !
కోలాయొక్క ఉల్లాసము
తాజాదనమునకు
నేస్తము